సంపుటము – III.
నెం. 6.

28 ఆగష్టు, 1996
బుధవారము,
(శక సం. 1918,
భాద్రపదము – 7).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభాకార్యక్రమము: వాయిదా తీర్మానముల గురించి	.. 509
2.	ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు	.. 512
3.	జీరోఅవర్	.. 529
4.	సభాకార్యక్రమము:	543
	1. శ్రీ వడ్డి వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చుట గురించి	.. 543
	2. హైదరాబాద్ జిల్లా కలెక్టరుకు హైకోర్టు సింగిల్ బెంచి 2 మాసాలు శిక్ష విధించుట గురించి.	.. 548
5.	ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయములు:	.. 555
	1. రాష్ట్రంలో గ్రామ సేవకుల జీతాల పెంపుదలను గూర్చి.	.. 555
	2. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని గూర్చి.	.. 560
6.	సభాసమక్షములో ఉంచిన పత్రములు	.. 565

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

1997.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి శ్రీ ఎం. రాజయ్య శ్రీమతి వై. సీతాదేవి శ్రీ జి. అప్పల సూర్యనారాయణ శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ శ్రీ ఎమ్.హెచ్ కేశవరావు శ్రీ కె. తుల్జానందసింగ్ శ్రీ అహమద్ అతావుల్లా శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ శ్రీ ఎస్. సువర్ణరాజు శ్రీ ఖాజా మొయినుద్దీన్ శ్రీ ఆర్. భాస్కరన్ శ్రీ ఎ్నకూర్ రెహమన్ అన్సారి శ్రీ ఆర్. అంజయ్య శ్రీ సయ్యద్ అహమద్ శ్రీ ఎస్.వి. రామిరెడ్డి శ్రీమతి వి. జయకుమారి శ్రీమతి ఇందిరాగాంధి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ సి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము : ఆరవ రోజు)

బుధవారము, 28 ఆగష్టు, 1996

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి

(ప్రతిపక్ష సభ్యులందరూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

(తేవ్ర అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):- సర్, ఒక నిజాయితీ కలిగిన కలెక్టర్‌ను శిక్షిస్తూ ఉంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది? You must come to my rescue. నిజాయితీ కలిగిన కలెక్టర్‌ను శిక్షిస్తే ఈ ప్రభుత్వంలో ఎవరూ పనిచేయరు· గవర్నమెంటు ఏమి చేస్తోంది? We have given an adjournment motion.

(తిరిగి అంతరాయం)

Mr. Speaker:- I will come to your adjournment motion.

(Interruptions)

I have received two adjournment motions. With regard to cyclone storm in bay of Bengal several persons have died and the farmers have suffered due to damage to crops. The adjournment motion was given by Sri Ch. Vittal Reddy, Sri Ch. Rajeswararao and others. It has been disallowed and

converted as 304. Second adjournment motion given by Sri Ch. Rajeswara Rao, Sri K. Ramakrishna, Sri Gafoor, Sri Raghavareddy with regard to revention of land grabbing by Sri Subrahmanyam, I.A.S. has been disallowed.

(తిరిగి తీవ్ర అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇదేమి ఆఫీసు సర్, ఒక సీజాయితి కలిగిన ఆఫీసర్‌ను ఉంచరు. ఇంక గవర్నమెంటుకు ఎవరూ పనీ చెయ్యరు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ప్లీజ్ కోరుట్ల.....

Mr. Speaker:- You can raise it in zero hour. Sri Ch. Vidyasagar Rao also has given an adjournment motion. You can mention in the zero hour. After questions I will allow.

శ్రీ ఎం. కోదండ రెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, మా క్వశ్చన్ చాలా ఇంపార్టెంట్...

(అంతరాయం)

Mr. Speaker:- That is why I have converted it into 304. It will be posted to tomorrow. Today I advise the Government to make a statement. Tomorrow we will take it up. Still there is 48 hours. Let the Government give a statement. Tomorrow we will discuss.

(Interruptions)

You can raise it in zero hour. I will permit but not now. I will not permit now. After question hour you can mention it.

శ్రీ బి. దేవేందర్ గౌడ్:- స్పీకర్ సర్, ఈ అంశంపై ప్రభుత్వ పరంగా నేను స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేస్తున్నాను. We will make a statement

(అంతరాయం)

మేము ఏమి చర్యలు తీసుకోబోతున్నామో ఆ స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పడం జరుగుతుంది. ఆ స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేస్తున్నాము.

Mr. Speaker:- I will hear you after the Question Hour.

శ్రీ గాదె వెంకట రెడ్డి (పర్చూర్):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో తీవ్రమైన అతివృష్టి వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. మేము అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. 48 గంటలలో తుఫాను ప్రమాదం ఉంది, తీవ్రమైన నష్టం జరగబోతోందని తెలుస్తోంది. ఈ రోజు డిస్కషన్ పెట్టి, స్టేట్‌మెంట్ ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఈవాళ వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, రేపు 304 క్రింద డిస్కషన్ చేస్తే దానివల్ల ప్రయోజనం ఉండదు. ముందు ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తెలుసుకోండి.

Mr. Speaker:- I will cosider your request.

శ్రీ పి. నాగేశ్వర రావు:- అధ్యక్షా, మేము కూడా ఒక అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. ఆన్‌గోయింగ్ స్కామ్‌కు ఆన్‌గోయింగ్ స్టేట్‌మెంట్‌లాగ ఉండకూడదు. ఇమ్మీడియట్ రిలీఫ్ కావాలి. మా ఆందోళనను తెలియజేయడం కోసం మాకు అవకాశం ఇవ్వాలి. మా అభిప్రాయాలు చెప్పిన తరువాత వారు స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. లేనట్లయితే otherwise our purpose of giving the adjournment motion will be defeated by the Government.

Mr. Speaker:- I will consider. Let us save the time.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి (నక్కెకల్):- అధ్యక్షా, రాష్ట్రంలో చాలా మంది ప్రాణాలు పోయాయి, ఆస్తులు పోయాయి. చెరువులు తెగాయి. పంటలు నష్టమయ్యాయి. ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నపుడు, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఈవాళ ఇస్తే, రేపు 304 ఇవ్వడంలో ఉపయోగంలేదు.

Mr. Speaker:- I will make it as 304 to-day itself. Whatever information the Government has, let them come forward.

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేము అన్ని చర్యలూ తీసుకున్నాము. మీరు 304 తీసుకున్నా మేము సిద్ధంగా ఉన్నాము. లేక స్టేట్‌మెంట్ ఇవ్వమన్నా మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. 304లో డిస్కస్ చేయడానికి కూడా మేము రెడీగా ఉన్నాము. మీరు ఏ విధంగా నిర్ణయిస్తే, మేము ఆ విధంగా చేయడానికి రెడీగా ఉన్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, అన్ని చర్యలూ తీసుకుంటామని అన్నారు. వీటిని యాంటిసిపేట్ చేసి చర్యలు తీసుకున్నట్లు మంత్రిగారు చెబుతున్నారు. శాసనసభ నడుస్తున్నపుడు రాష్ట్రంలో ఇంత ప్రమాదం జరుగుతున్నపుడు, ఇంత మంది చనిపోతున్నా, తెలంగాణా జిల్లాలకు రోడ్ కనెక్షన్ పోతున్నపుడు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి. అలా ఇవ్వకపోవడం ప్రభుత్వంయొక్క ఘోర వైఫల్యం. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం పోయి, 304కి సిద్ధమని, దానికి సిద్ధమని అంటే ఎట్లా? మొదట రాష్ట్రంలో ఉన్న సెకోన్ పరిస్థితిని వివరిస్తూ మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- నేను స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

Mr. Speaker:- I will take up under 304 to-day itself.

ప్రశ్నలు - వాయిదా సమాధానములు

బీడీ కార్మికులకు కనీస వేతనాలు

41-

*3038-సర్వశ్రీ సి.హెచ్. రాజిరెడ్డి (జనగాం), పి. రామయ్య (సిడుమోలు), టి. వెంకటేశ్వర రావు (మధిర), జెక్కా వెంకయ్య (అల్లూరు), కె. రాములు (ఇబ్రహీంపట్నం), ఎన్. రాఘవ రెడ్డి, ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), క్రుంజ బొజ్జి (భద్రాచలం): కార్మిక, ఉపాధి కల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని బీడీ కార్మికులకు ప్రస్తుతమున్న కనీసవేతనాల రేట్లు ఏమి; వాటిని ఆఖరుసారిగా ఎప్పుడు సవరించారు; మరలా వాటిని ఎప్పుడు సవరించాల్సి ఉన్నది;

(ఆ) బీడీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించేటట్లు చూసేందుకుగాను కట్టుదిట్టమైన వ్యవస్థాగతమైన ఏర్పాటు ఏదైనా ఉన్నదా; ఉన్నచో అందుకు సంబంధించిన వివరములేమి?

కార్మిక ఉపాధి కల్పన శాఖమంత్రి (శ్రీ టి. శ్రీనివాస యాదవ్):- (అ) 5-2-1992 తేదీగల మహాళాభ్యుదయం, శిశు సంక్షేమం, కార్మిక (కార్మిక-II) శాఖ ఎంఎస్. నెం. 22 జి.ఓ.లో, బీడీ కార్మికుల కనీస వేతనాలను సవరించడం జరిగింది. ప్రస్తుతం ఈ వేతనాలు అమలులో వున్నాయి. ఈ వేతనాలను 1997 సంవత్సరంలో మరోసారి సవరించవలసి వుంది. పెద్ద సైజు బీడీలు, జోన్-Iలో రు. 18.65, జోన్-2లో రు. 17.85, మధ్య రకం బీడీలు చుట్టడానికి జోన్-I లో రు. 17.80, జోన్-2లో రు. 17.10, సాదా బీడీలు జోన్-Iలో రు. 17-15, జోన్-2లో 16-70 ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా వారి సంవత్సరం మరల సవరించడం జరుగుతుంది.

(ఆ) అవునండి. బీడీ కార్మికులకు కనీస వేతనాల రేట్లను కట్టుదిట్టంగా అమలుపరిచేందుకు, కార్మిక శాఖ క్రింది సిబ్బందిని నియమించింది:

కార్మిక శాఖ డెప్యూటీ కమీషనర్లు	–	7
కార్మిక శాఖ అసిస్టెంటు కమీషనర్లు	–	40
కార్మిక అధికార్లు	–	40
సహాయ కార్మిక అధికార్లు	–	292

8·40 ఉ· శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, నేను వేసిన ప్రశ్నకు వారు వ్రాత పూర్వకంగా పేర్కొన్న జవాబుకి పొంతన లేదు· మమ్ములను ఇబ్బంది పెట్టే పరిస్థితులలో మంత్రిగారు సమాధానం చెప్పారు· నేను అడిగేది ఏమంటే రాష్ట్రంలో బీడీ కార్మికులు ఎంత మంది ఉన్నారు? వారికి కనీస వేతనాలు అమలు జరుగుతున్నట్లు మీరు భావిస్తున్నారా? అమలు జరపని యజమానులపై మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు· బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇస్తున్నారా? బీడీ ఫ్యాక్టరీ యజమానులు పెద్ద మొత్తాలలో ఎక్సైజ్ సుంకం ఎగ్గొడుతున్నట్లు తెలియవచ్చింది· అది వాస్తవమా? జి·ఓ·ఎం·ఎస్·నెం· 16ని రద్దు చేయడానికి అవకాశం ఉందా?

శ్రీ బి· శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, 1995వ సంవత్సరంలో జారీ చేయబడిన జి·ఓ·ఎం·ఎస్· 16 ప్రకారం 5 సంవత్సరాలకు ఒకసారి సవరణ చేయాలని నిర్ణయించడం జరిగింది· బి·డి· కార్మికులు రాష్ట్రంలో 6 లక్షల మంది ఉన్నారు· వారికి కనీస వేతనాలు అమలు జరిగేట్లు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది· అమలు జరగడం లేదని మీకు ఏ ప్రాంతములో నైనా కంప్లయింట్స్ వస్తే మా దృష్టికి తెస్తే వెంటనే చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను·

శ్రీ పి· రామయ్య:– మంత్రిగారు రేట్లు ఎంత ఇస్తున్నారో చెప్పమంటే, అమలు జరుగుతున్నాయని అంటున్నారు· అసలు బీడీ కార్మికులకు రేట్లు ఎంత ఇస్తున్నారో మాకు అందజేయండి· కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సి·పి·ఐ) పెరిగి నాలుగున్నర సంవత్సరాలైనా సవరించక పోవడం బాగాలేదు బీడీ కార్మికుల గోడు అసలు ప్రభుత్వానికి వినపడుతోందా లేదా? తెలియజేయాలని కోరుతున్నాను· కనీస వేతనాలు అమలు జరగడం లేదని మీ దృష్టికి ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా? వాటిపైన మీరు ఏమీ చర్యలు గైకొంటున్నారు?

శ్రీ బి· శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రకారం రేట్ల విషయం ఇంతకుముందే చెప్పడం జరిగింది· మొదటి జోన్ ప్రకారం రు· 18·65 పైసలు, రెండవ జోన్ ప్రకారం రు· 17·85 పైసలు ఇవ్వడం జరుగుతోంది· రాష్ట్రంలో ఉన్న సుమారు ఆరు లక్షల బీడీ కార్మికులను ఇప్పటి వరకు ప్రభుత్వం గుర్తించి నాలుగు లక్షల డెభ్భై అయిదు వేల మందికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను·

శ్రీ కె. రాములు:- అధ్యక్షా, 4 లక్షల 75 వేల మందికి కార్డులు ఇచ్చామని చెప్పారు. మీగతా వారికి ఎప్పటిలోగా ఇస్తారని అడుగుతున్నాను. జోనులుగా విభజించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తముగా జోన్లు ఏ ఏ జిల్లాలలో ఎలా విభజించారో తెలియజేయండి. అలాగే కార్మికులకు పి.ఎఫ్. చెల్లిస్తున్నారా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, మిగిలిన రెండు లక్షల మంది బీడీ కార్మికులకు త్వరలోనే గుర్తింపు కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అదేవిధంగా సభ్యులు శ్రీ రాములుగారు అడిగినట్లు మొదటి జోన్‌లో గుంటూరు, తెనాలి, నర్సరావు పేట నెల్లూరు జిల్లాలో కావలి, సూళ్లూరిపేట, గూడూరు, అనంతపూర్ జిల్లాలో తాడిపత్రి, హిందుపూరం ఉన్నాయి.

శ్రీ పి. రామయ్య:- అవన్నీ వ్రాసి మకు టేబుల్‌పైన పెట్టించండి.

మిస్టర్ స్పీకర్:- పెద్ద లిస్ట్ ఉంటే ఆ లిస్ట్‌ని టేబుల్‌పైన పెట్టండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అలాగే సండీ. బీడీ కార్మికులకు గృహాలు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో సుమారు 18,267 ఇళ్లు నిర్మాణం చేయడం జరిగింది. ఇంకా 10 వేల ఇళ్లు నీర్మిస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఆరు లక్షల మందికి పైగా బీడీ కార్మికులు ఉంటే అందు 18 వేల ఇళ్లు నిర్మిస్తే ఏమి సరిపోతాయి. కనీస వేతనాలు అమలు జరుగడం లేదని ఎన్ని కంప్లయింట్లు వచ్చాయి. గత రెండు సంవత్సరాలుగా మీరు ఎన్ని కంప్లయింట్లును పరిష్కరించారో చెప్పండి.

పొగాకు పని చేయడం వల్ల కార్మికులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. దానిని నివారించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారో కూడా వివరించాలి. ఇది చట్టంలో లేకపోతే ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, 1996వ సంవత్సరంలో వచ్చిన కంప్లయింట్స్ ఆధారంగా చేసుకొని సుమారు 3154 తనిఖీలు చేయడం జరిగింది. 113 షో కాజ్ నోటీసులు ఇవ్వడం కూడా జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎన్ని కంప్లయింట్లు వచ్చాయి? ఎన్ని పరిష్కరించారు అని అడుగుతున్నారు?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– మా దగ్గర చాలా కంప్లయింట్లు వచ్చాయి· వచ్చిన కంప్లయింట్లు వచ్చాయి· వచ్చిన కంప్లయింట్లను ఆధారంగా చేసుకొని 3154 తనిఖీలు చేయడం జరిగింది·

(అంతరాయం)

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్ష, బీడి కార్మికులకు ఏ చట్టం అమలు జరగడం లేదు· మంత్రిగారు తెలివిగా ఆన్సర్‌ని దాటవేస్తున్నారు· కార్మికులకు వి·డి·ఎ· సౌకర్యం ఉంది· కరువు భత్యం మారుతున్న ధరలకు అనుగుణంగా అమలు చేయాల్సి ఉంది· అది బీడి ఇండస్ట్రీలో అమలు చేస్తున్నారా? రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయడం లేదని, మేము తెలియజేస్తున్నాము·

బీడి కార్మికులకు కనీస వేతనాలను చెల్లించేట్లు చూడడానికి ఏమైన కట్టుదిట్టమైన సంస్థాగత ఏర్పాటు ఉందా అని ప్రశ్నిస్తే అవునండి అని మీరు ఏదో స్పాష్ గురించి చెపుతున్నారు· మొత్తం 20 షెడ్యూల్డ్ ఇండస్ట్రీలు ఉన్నాయి· వాటన్నిటికీ సంబంధించి కూడా ఈ కార్మికశాఖ ఉద్యోగులు తక్కువగా ఉన్నారు· దీన వల్ల బీడీ కార్మికులకు న్యాయం జరగడం లేదు· యాజమాన్యాలు కార్మికులకు పి·ఎఫ్· పేర రికవరి చూపిస్తూ కార్మికుల పేర జమ చేయడం లేదు·

మా నియోజకవర్గంలో 15 వేల మంది బీడి కార్మికులు ఉన్నప్పటికీ ఒక్కరికి కూడా గుర్తింపు కార్డు ఇవ్వలేదు· చాలా సార్లు డి·ఎల్·ఎ· దగ్గరకు వెళ్ళి చెప్పినా ఫలితం లేదు· గుర్తింపు కార్డులైనా ఇప్పిస్తారా?

8·50 ఉ· శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్ష, గౌరవ సభ్యులు చెప్పినట్లు జోన్ ఒకటికి 18·65 పైసల కనీస వేతనం ఫిక్స్ చేశాము· సుమారు జీతము పెయ్యబీడిలు చుట్టిన వారికి 25·65 పైసలు వుంటే బోనసుగా 2·14 పైసలు, సెలవుతో కూడి వుంటే 1·25 పైసలు, పండుగ సెలవుకు 51 పైసలు యివ్వడానికి కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం చేపట్టిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– వి·డి·ఏ గూర్చి అడిగితే వారు వేరే చెపుతారేమిటి?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:– అధ్యక్ష, 1·4·96 నుంచి వారికి కరువు భత్యాన్ని పెంచడం జరిగింది· అదనంగా రూ· 2·35 పైసలు యిస్తున్నాము·

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వర రావు:– మంత్రిగారు సంతృప్తికరంగా సమాధానం చెప్పివుంటే మాకు యింత ఆందోళన వుండేది కాదు· అసలు చిన్న సిగరెట్స్ ద్వారా బీడి కార్మికులు దెబ్బతింటున్నారు· కనుక వారికి మినిమం వేతనాలు అమలు చేస్తున్నదీ లేనిదీ తెలుపండి·

ఒకవేళ చేయకపోతే ఈ లోపాల మూలంగా చేయడం లేదు, వాటిని సరిచేస్తామని చెప్పాలి. ఇంప్లిమెంటు చేస్తున్నారా లేదా అన్నది మొదటి ప్రశ్న; రెండవది–రిప్రెజెంట్ చేయమంటూ కార్మిక సంఘాల నుండి, విడిగాగానీ, యునానిమస్‌గాగాని ప్రభుత్వానికి పిటిషన్స్ వచ్చాయా? మూడవది ఎన్ని కేసులు పెట్టారు? ఎంతమందికి ఛార్జ్ షీట్స్ యిచ్చారు తెలుపండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, సుమారు 4 లక్షల 65 వేల కార్మికులకు పి.ఎఫ్ యిస్తున్నాము. సుమారు 3 వేల 154 తనిఖీలు చేయడం జరిగింది. 113 షో కాజ్ నోటీసులు యిచ్చాము. 87 సంస్థలపై కేసులు పెట్టాము. 60 కేసులు పరిష్కారం చేయడం జరిగింది. 54,731 రూపాయల అపరాధ రుసుము వసూలు చేయడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వర రావు:– అధ్యక్షా, వేజెస్ రివిజను కోసం పిటిషన్స్ వచ్చాయా లేదాన్నదానికి సమాధానం చెప్పించండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– బీడి కార్మికుల వేతన సవరణల నిమిత్తం ఆ కార్మికుల నుండి మాదగ్గరకు ఎటువంటి అప్లికేషన్స్ రాలేదు.

శ్రీ సిపెచ్. విద్యాసాగర రావు:– ఈ సమస్యపై 10 సంవత్సరాలుగా ఎన్నో సార్లు వర్సలు జరుపబడ్డాయి. 304లో కూడా మనం చర్చించాము. ఈ కార్మికులు అంతా మహిళలే, మరి వారి హక్కులను కాలరాయడం జరుగుతున్నది. ఈ బీడి రోలింగ్ మీద సెంట్రల్ ఎక్సైజ్‌వారు 10 సంవత్సరాలకు, 5 సంవత్సరాలకు కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఆ కార్మికులకోసం గృహనిర్మాణానికి, కార్మికుల పిల్లల విద్య, వైద్యం, బట్టలు, తదితర సౌకర్యాలకోసం సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఏమేరకు రిలీజ్ చేస్తున్నది, ఎంత చేస్తున్నది తెలుపండి. రెండవ విషయం మంత్రిగారు బీడి కార్మికులు 6 లక్షల మంది అన్నారు. కాదు, 10 లక్షల మందికి పైగా వున్నారు. వారంతా రాష్ట్ర వ్యాప్తంగా ఈ వ్యాపారం చేస్తున్నారు. అయితే బినామీ కంపెనీలు చాలా వున్నాయి. కనుక కంపెనీల గుర్తింపు కోసం గుర్తింపు కార్డులను యిచ్చే ఆలోచన చేస్తున్నారా? ఎన్నో బినామీ కంపెనీలు కార్మికుల నుండి పి.ఎఫ్ కల్లెక్కు చేస్తున్నారు. శివాజీ బీడి అని అక్కడ వుండి, శంభాజీ బీడి కంపెనీ పేరు యిక్కడ వుంటుంది. అలాంటి వారికి పి.ఎఫ్ యివ్వబడడం లేదు. ఈ బీడి కార్మికుల విషయంలో పి.ఎఫ్. లేబర్ డిపార్ట్‌మెంటు, సెంట్రల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటువారికి, హౌసింగ్ డిపార్ట్‌మెంటువారికి, మధ్య సమన్వయం లేదు. కాబట్టి సింగిల్ విండో ద్వారా వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తారా? వారి వేతన రివిజను కోసం ఎవరి నుండి అప్లికేషన్స్ రాలేదు అనడం పొరపాటు. రాజకీయపార్టీలు ఈనాడు ఇన్వాల్వ్ అయి ఎన్నో సందర్భాలలో సమస్యల పరిష్కారంలో విఫలం అవడం జరిగింది కాబట్టి దీనిపై హౌస్ కమిటీని వేయడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ, నా సజషన్‌ను మంత్రిగారిని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- గౌరవ సభ్యులు అడిగినట్లు 1984-85 నుంచి, 1995-96 వరకూ వసూలు చేయబడిన సెస్సు మొత్తం 23 కోట్లు 11 లక్షల రూపాయలు, అందులో 23 కోట్ల 4 లక్షల రూపాయలను బీడి కార్మికుల సంక్షేమం కోసం, గృహనిర్మాణం, విద్య, వైద్యముల కోసం ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, ఎంత కాలంగా వసూలు చేస్తున్నారు?

(అంతరాయం)

మన రాష్ట్రానికి చెందిన ఆడబిడ్డల కష్టానికి సంబంధించిన సమస్య యిది. దీనిని అన్యాక్రాంతం చేసి కోట్లాది రూపాయల పైన కేంద్ర ప్రభుత్వం దగ్గరకు చేరుకుంటోంది. అది ఎంతన్నది లెక్క తేలియడం లేదు. వసూలు చేయబడిన దానిలో కనీసం 5 శాతం కూడా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయబడడం లేదు. ఎంత వసూలు చేయబడుతున్నదీ అన్నది మాకు కరెక్టు ఫిగర్స్ యివ్వండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, 23 కోట్లు 11 లక్షల రూపాయలను కల్పకు చేయడం జరిగింది. అందులో 23 కోట్ల 4 లక్షల రూపాయలను కార్మికుల సర్వవిధాల సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- మాకు 10 సంవత్సరాలదో, 5 సంవత్సరాలదో ఫిగర్స్ యివ్వండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- 5 సంవత్సరాలకు గాను సేకరించబడిన మొత్తం...

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- మొత్తం 5 సంవత్సరాలకుగాను 23 కోట్ల చిల్లర వసూలు చేశారా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- 92వ సంవత్సరానికి చెందినది. 5 సంవత్సరాల తరువాత సవరణ చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- సెంట్రల్ ఎక్సైజ్ ఎన్ని కోట్ల రూపాయలు?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- 1984 నుంచి 96 వరకూ 23 కోట్ల 11 లక్షల రూపాయలు కల్పకు చేయబడింది. అందులో 23.4 లక్షలు ఖర్చు చేయబడడం జరిగింది.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, గత అసెంబ్లీ సమావేశాలలో, ఈ రోజు వున్న సుమారు 10 లక్షల బీడి కార్మికులను ఆదుకొనడానికి సభ్యులందరం కలసి ఒక ప్రత్యేకమైన రెజల్యూషన్ కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. మినీ సిగరెట్స్‌ను నిషేధించమని అందరం యునానిమస్‌గా రెజల్యూషను యిచ్చాము. దానిపైన ఏమి చర్య తీసుకున్నారు? బీడి కార్మికుల గృహనిర్మాణ, హాస్పిటల్స్ సౌకర్యం, విద్య వంటి సౌకర్యాల నిమిత్తం ఏమి చర్యలు తీసుకుంటున్నారా?

9.00 ఉ. అధ్యక్షా, 1 1/2 సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఉన్న బీడి కార్మికులకు ఎన్ని ఇళ్లు కట్టించారు? ఈ రాష్ట్రంలో బీడి మజ్దూర్ పరిశ్రమలో చాలామంది బాల కార్మికులు ఉన్నారు. వాళ్లను ఈ వృత్తిలోకి తీసుకోకుండా అపడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ప్రావిడెంటు ఫండు క్రింద ఇంతవరకు ఎంత ఎమౌంటు కలక్టు చేశారు? పెద్దలు శ్రీ విద్యాసాగరరావుగారు అన్నట్టు హౌస్ కమిటీ కాకుండా బీడి కార్మికుల విషయాన్ని చర్చించడానికి ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని మంత్రిగారు ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, 1995-96 వరకు సుమారు 18,267 ఇళ్లు కట్టడం జరిగింది. అదనంగా ఇంకా 10వేల ఇళ్లు కావాలని రిక్వెస్టు చేయడం జరిగింది. నిన్ననే నేను శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. బాలకార్మికుల విషయంలో కూడా కట్టుదిట్టమైన చర్యలు ఈ ప్రభుత్వం తీసుకొంటున్నది. ప్రతి జిల్లాలోను కలక్టరుగారిని కన్వీనరుగా పెట్టి ఆ కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుదని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, నేను స్వయంగా తమరి ద్వారా రెండు పిటీషన్లు; అమలు జరగడంలేదని మంత్రిగారికి ఇచ్చాను. సంవత్సరం అయినది. ఈ రోజువరకు ఎంక్వేయిరీ జరగలేదని రెండు సార్లు ఈ మధ్యనే చెప్పడం జరిగింది. కాని ఎంక్వయిరీ చేస్తున్నట్టు సభకు తప్పుడు రిపోర్టు ఇచ్చారని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈరోజు 80 శాతం బినామీ కంపెనీలలో కార్మికులకు 40 సంవత్సరాలుగా పనిచేసినా గుర్తింపు కార్డులు లేవు. ఈ రోజు రాష్ట్రంలో 10 లక్షలకు పైగా కార్మికులు ఉన్నారు. మొత్తం కంపెనీలలో బీడి కార్మికుల గురించి ఏమైనా ఎంక్వరీ చేయిస్తారా? అమలు జరపనట్టి యాజమాన్యంపై మీరు ఏరకమైన చర్య తీసుకొంటారు? నేను అధికారులకు చెప్పిన తరువాత కూడా అధికార యంత్రాంగం కదలలేదు. బీడి కార్మిక యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యారు. అటువంటి అధికారులపై తీసుకొన్నటువంటి చర్య ఏమిటని సభాముఖంగా అడుగుతున్నాను. నేను ఇచ్చిన పిటీషన్లు ఎంక్వరీ ఏమి చేశారని సభా ముఖంగా అడుగుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, సుమారు 6 లక్షల బీడి కార్మికులు ఉంటే 4 లక్షల 74 వేల మందికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది. అధికార యంత్రాంగం మేనేజ్‌మెంటులో కుమ్మక్కు అయినట్టు వారు చెప్పడం జరిగింది. అది సరికాదు. ఎక్కడ గుర్తింపు కార్డులు ఇవ్వలేదో స్పెసిఫిక్‌గా చెపితే తప్పకుండా చర్యలు తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (బెక్కలి):– అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాకు మంత్రిగారు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నారు. ఫలాసలో జీడిపిక్కల కర్మాగారాలు ఉన్నాయి. సుమారు వెయ్యి మంది పిల్లలు ఆ కర్మాగారాలలో పనిచేస్తున్నారు. అక్కడ పెద్ద యాజిటేషన్ కూడా జరిగింది. వారు ఏమో పాఠశాలలు పెడతామని అన్నారు.

మిస్టర్ స్పీకర్:– మీరు వేరే క్వశ్చన్ ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ప్రభుత్వానికి ఈ సమస్యకు పరిష్కార మార్గంగా వారి ఛాంబర్సులో ఒక మీటింగు ఏర్పాటు చేసి అధికారులను, అట్లాగే బీడి పరిశ్రమ ఉన్నటువంటి జిల్లాల ఎంఎల్ఏలను పిలవండి. ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, తప్పకుండా మీటింగు ఏర్పాటు చేస్తాను.

వైద్యవిధాన పరిషత్తు క్రింద ఉన్న ఆసుపత్రులలో నర్సుల కొరత

42–

*2525– సర్వశ్రీ జి. ద్వారకానాథ్ రెడ్డి (లక్కరెడ్డిపల్లి), జి. వీరశివారెడ్డి (కమలాపురం):– వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:..

(అ) వైద్యవిధాన పరిషత్తు నియంత్రణ క్రింద ఉన్న ఆసుపత్రులలో నర్సుల కొరత ఉన్న విషయం వాస్తవమేనా; అయినచో, ఆ ఆసుపత్రులలో అవసరమున్న నర్సుల సంఖ్య ఎంత; ప్రస్తుతం పనిచేస్తున్న నర్సుల సంఖ్య ఎంత;

(ఆ) ఆ ఆసుపత్రులలో నర్సులను నియమించుటకు తీసుకున్న చర్యలేమి?

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి(డాక్టర్ మెట్ల సత్యనారయణ రావు):– (అ) అవునండి. 169 మంది వర్సులు అదనంగా అవసరమవుతారు. ప్రస్తుతం 161 మంది నర్సులు పనిచేస్తున్నారు.

(ఆ) సంబంధిత జోనుల వైద్య, ఆరోగ్య సర్వీసుల ప్రాంతీయ డైరెక్టర్లు నియమక అధికార్లుగా ఉన్నారు. నర్సులను రిక్రూట్ చేసుకొని, ఆసుపత్రులలో నియమించేందుకు వారిని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నియంత్రణలోకి డిప్యూట్ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్తు ఈ డైరెక్టరును కోరింది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– అధ్యక్షా, నర్సుల కొరత ఉన్నమాట వాస్తవమే అని మంత్రిగారు ఆమోదించారు. ఈ కొరత తీర్చడం కోసం నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్సు ఏమన్నా అదనంగా ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందా? లేకపోతే ప్రయివేటు వాళ్లకి మీరు అదనంగా అవకాశాలు ఇవ్వడానికి స్కోప్ ఉందా? డెఫిషియన్సీని ఎలా పరిష్కారం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందా?

డాక్టర్ మెట్టు సత్యనారాయణ రావు:- అధ్యక్షా, మన రాష్ట్రంలో 9 నర్సింగ్ కాలేజీలు ఉన్నాయి. 60 ప్రయివేటు నర్సింగు స్కూల్సు ఉన్నాయి. ఇంతవరకు ఈ ప్రయివేటు యాజమాన్యంలో ఉన్నటువంటి స్కూల్సులో ఈ నర్సింగ్ అడ్మిషన్సుకు నియంత్రణ లేని కారణంగా ఇతర రాష్ట్రాల వారిని చేర్చుకొంటూ ఇక్కడ వారిని తక్కువ సంఖ్యలో చేర్చుకోవడం జరుగుతున్నది. అందుచేతనే ఈ ప్రయివేటు నర్సింగ్ స్కూల్సు ఏవైతే ఉన్నాయో వాటిని నియంత్రణ చేసి 50 శాతం లోకల్‌గాను 50 శాతం యాజమాన్యం వారికి ఇచ్చే పద్ధతుల్లో కొన్ని చర్యలు తీసుకొంటున్నాము. ఆ నిబంధనల ప్రకారం సాధ్యమైనంత త్వరలో ఆ కాలేజీలకు ఆదేశాలు ఇవ్వడానికి రూల్సు ఫ్రేమ్ చేయడం జరుగుతుంది అని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ (అసీఫాబాద్):- అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం ఎన్ని నర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకొన్నటువంటి చర్య ఏమిటి? నర్సులు, డాక్టర్లు కొరత ఉండడంవలన, సర్దెనటువంటి సమయంలో వైద్యం లేనందువల్ల అదిలాబాదు జిల్లాలో 50 మంది చనిపోయిన విషయం మీ దృష్టికి వచ్చిందా?

డాక్టర్ మెట్టు సత్యనారాయణ రావు:- అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని 6 జోన్‌లుగా విభజించడం జరిగింది. మొదటి జోన్‌లో 15 నర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జోన్ 2లో 15 పోస్టులు, జోన్ 3లో 3 పోస్టులు, జోన్ 4లో 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నాలుగు జోన్‌లు కోస్తా ఆంధ్రకు సంబంధించిన జిల్లాలు. తెలంగాణా వచ్చేసరికి జోన్ 5లో అదిలాబాదు, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో మొత్తం 77 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జోన్ 6లో మహబుబ్‌నగర్, నల్గొండ, నిజామాబాదు, రంగారెడ్డి జిల్లాలలో మొత్తం 56 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ రాష్ట్రంలో మొత్తం 170 నర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులు సాధ్యమైనంత త్వరలో భర్తీ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

9.10 ఉ. శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):- మంత్రిగారు ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు భర్తీ చేస్తాము అన్నారు. ధన్యవాదాలు. అదే విధంగా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. క్లీనర్స్, స్వీపర్స్ కొరత ఈ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో చాలా ఎక్కువగా ఉంది. సాక్షాత్తు మన ముఖ్యమంత్రిగారు ఈ హాస్పిటల్స్ మీద ఒక వ్యాఖ్యానం చేయడం జరిగింది. అది ఏమిటంటే కనీసం సౌకర్యాలు లేవు, క్లీన్లీనెస్ లేదు, ఈ రోజు హాస్పిటల్‌కి వోతే మనము రోగిగా బయటికు వచ్చే పరిస్థితులు ఉన్నాయి అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని హెల్తినిక్ స్టాఫ్‌ని రిక్రూట్ చేసుకునే అవకాశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. బిల్డింగులకు కోట్ల రూపాయలు వైద్య విధాన పరిషత్తు వారు ఖర్చుపెట్టారు. వాటికి మెయిన్‌టినెన్స్ గ్రాంటు క్రింద ఈ రోజువరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అవి చాలా ప్రదేశాలలో కూలిపోయే అవకాశాలు ఉన్నాయి. మరి రిపేర్స్ చేపట్టే ఉద్దేశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను.

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:– గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న నర్సుల ఖాళీలు, వాటి భర్తీల గురించి. ఇప్పుడు గౌరవసభ్యులు మిగతా విషయాలు ప్రస్తావించారు. తప్పకుండా వాటిపై కూడా చర్య తీసుకుంటామని తమ ద్వారా శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారికి రెండు సప్లిమెంటరీస్. ప్రభుత్వ ఆసుపత్రులలో పేషంట్స్ తక్కువ అవుతున్న మాట అందరికీ తెలిసిన విషయమే. ఈ రోగుల, నర్సుల నిష్పత్తి మీ లెక్క ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో ఎంత ఉంది. రెండవది, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి నర్సింగ్ స్కూల్స్‌లో అవినీతి కార్యక్రమాలు, అసభ్యకరమైన కార్యక్రమాలు, దుర్వినియోగాలు, ఇవన్నీ జరుగుతున్నాయి. వాటిని ప్రత్యక్షంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు అభియోగాలు ఉన్నాయి. కాబట్టి వెంటనే విచారణ జరిపించాలి. మూడవది, రాష్ట్రములో నర్సు ఉద్యోగాలకు సంబంధించి నూటికి నూరు శాతం ఆంధ్ర రాష్ట్రములో ట్రెయినింగు అయిన వారు ఎంతమంది ఉన్నారో వారందరికి అవకాశాలు ఇవ్వాలి. ఈ రాష్ట్రములో క్వాలిఫై అయిన వారిని తీసుకోకుండా ఇతర రాష్ట్రాల వారిని తీసుకొనే పద్ధతి సరయినది కాదు. కాబట్టి చట్టాన్ని సవరించాలి. ట్రెయినీస్ అయిన మహిళలు ఈ రాష్ట్రములో ఎంతో మంది ఉన్నారు కాబట్టి వారికే అవకాశం ఇచ్చి జాగ్రత్త పడాలని మనవి చేస్తున్నాను.

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:– మరి గౌరవసభ్యులు అడిగిన దానికి తప్పకుండా వారు సరయిన సమాచారం ఇస్తే దాని మీద చర్యలు తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తూ అవకతవకలు జరిగిన దాని మీద సరయిన సమాచారం యివ్వమని చెప్పి సభ్యులకు అడుగుతున్నాను. అదే విధంగా నిష్పత్తి అనే దానికి సపరేట్‌గా ప్రశ్న వేస్తే దానిని వివరంగా తెలియజేస్తానని మనవి చేస్తున్నాను. ఇకపోతే అదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో ఎక్కువ సంఖ్య ఖాళీలు ఉన్నాయి అని చెప్పేది....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సిస్టర్స్ కొరతకు సంబంధించిన ప్రశ్న. పేషంట్స్ స్టెంగ్త్‌కి ఉండవలసిన సిస్టర్స్ ఉన్నారా అ నిష్పత్తి ఏమిటంటే మళ్ళీ ఇంకో ప్రశ్న వేయమంటారు ఏమిటి? కొరత ఉందనే వేసినది.

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:–. నిష్పత్తి ప్రకారం ఉన్నది లేనిది గౌరవసభ్యులకు తెలియజేస్తాము...

(ఇంటరప్షన్స్)

మామూలుగా ఆరుగురు పేషంట్స్‌కు ఒక నర్స్ ఉండాలి అనేది వాస్తవం. ఆ విధంగానే ఇప్పుడు ఉన్న సంఖ్యనుబట్టి లోటు భర్తీ చేయడం కూడా జరుగుతుందని చెప్పి మనవి చేస్తున్నాను. నిష్పత్తి 1.6. ఇప్పుడు ఖాళీలు ఉన్నాయి కాబట్టి ఆ ఖాళీలను బట్టి రేషియో నిర్ణయించుకోవడం జరుగుతోంది. ఇక్కడ రేషియో సరిపోనట్లయితే వేకెన్సీస్ ఎర్రెత్ అవుతాయి. ఆ వేకెన్సీస్‌ని పూర్తి చేస్తే ఆ రేషియో సరిపోతుంది.

శ్రీ ఎన్. అంజనేయులు (ఎల్కూరెడ్డి):- అసలు మొత్తం 170 పోస్టులు ఖాళీగా ఉంటే ఈ 5, 6 జోన్‌లలో అంటే ఒక్క తెలంగాణాలోనే 133 ఖాళీలు ఉన్నాయి. దీనిలోపల జరుగుతున్న విషయం ఏమిటంటే అక్కడ నర్సుల పోస్టింగు అయి జాయిన్ అయిన తరువాత ఇమ్మీడియెట్‌గా ట్రాన్స్‌ఫర్స్ జరుగుతున్నాయి. కాబట్టి ఎక్కడ పోస్టింగు ఇచ్చినా వారిని ట్రాన్స్‌ఫర్ చేయకుండా అక్కడే ఉంచేలా మంత్రిగారు అదేశాలు ఇస్తారా? అలాగే లోకల్‌గా డిఆర్‌డిఏ ద్వారా ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతోంది. ప్రత్యేకంగా ఈ లోకల్ కాండిడేట్స్‌కే ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చే విధానం చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:- జోన్ 5, జోన్ 6 ఈ రెండింటిలో కలిసి 133 ఖాళీలు ఉన్న మాట వాస్తవం. అయితే ఆగష్టు 1995లో రిక్రూట్‌మెంట్ జరిగినప్పుడు కావలసిన సంఖ్య అక్కడ రాలేదు. అక్కడ ఎలిజిబుల్ కాండిడేట్స్ లేక రాలేదు. ఆ కారణంగా కొన్ని తరువాత రిజెక్ట్ అయిన వారివి కొన్ని, తరువాత వేరే కారణాల వల్ల, లీవు పెట్టినవి కొన్ని మొత్తం 133 ఖాళీలు ఏర్పడ్డాయి. ఏదైనా రిక్రూట్ చేసుకునేటప్పుడు ఒకేసారి ఆరు జోన్స్‌లోను తీసుకోవడం వల్ల నాన్‌లోకల్ తీసుకోడానికి అవకాశం లేక అక్కడ ఎలిజిబుల్ అభ్యర్థినులు లేక ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఇకముందు తీసుకోబోయే ముందు బ్లేమ్ ఇచ్చి ఖాళీలు పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకుంటాము. అదే విధంగా గౌరవ సభ్యులు అడిగినట్లు ఆ జోన్‌లలో ఎవర్నైతే ఉన్నారో వారిని వేరే జోన్‌లకు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఉంచడానికి నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- 169 నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి అన్నారు. మాకు అర్థం అయింది ఏమిటంటే అది చెప్పకనే చెపుతూ ఉంది. మంత్రిగారు అన్నదానికి మాకు అర్థం వస్తోంది. ప్రైవేటు ట్రెయినింగ్ స్కూల్స్ 60 ఉన్నాయి. అసలు ఇవి అనుమతితో ఉన్నాయా, లేకపోతే ఇందులో బోగస్ ట్రెయినింగ్ స్కూల్స్, బోగస్ సర్టిఫికేట్స్ ఇవ్వడం జరుగుతోందా? అసలు డబ్బు ఎంత కలక్ట్ చేస్తున్నారు? అక్కడ ఎవర్నైనా విచారణ జరిపారా? నాకు ఏమి అనిపిస్తోంది అంటే మంత్రిగారి సమాధానములో, ఈ ప్రైవేటు ట్రెయినింగ్ స్కూల్స్ వారికి అనుమతి ఇవ్వడం కోసం పరోక్షంగా ప్రభుత్వం తయారుగా ఉన్నట్లు అనిపిస్తోంది. ప్రైవేటు ట్రెయినింగ్ స్కూల్స్ 60 ఉంటే ప్రభుత్వ పరంగా 9 ఉన్నాయి. వీద్యాసాగరరావుగారు అన్నట్లు ఈ ప్రైవేటు ట్రెయినింగ్ స్కూల్స్‌లో అభ్యంతరకరమైన కార్యక్రమాలు జరుగుతున్నట్లు పత్రికలలో వస్తోంది. ఇది ఏమైనా కూడా హాస్పిటల్స్ నిర్వహణ విషయములో చాలా సందర్భాలలో ఆందోళనకరమైన విషయాలు చాలా వచ్చాయి. మీరు ఏదయినా ట్రెయినింగ్ పొందిన వారిని ఉంటే వారినే తీసుకొని భర్తీ చేయాలి. ఇక ప్రైవేటు ట్రెయినింగ్ స్కూల్స్‌లో జరుగుతున్న కార్యక్రమాలను అరికట్టడానికి చర్య తీసుకుంటారా అనే మాట స్పష్టంగా చెప్పకుండా పరోక్షంగా వాటిని అనుమతి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రిగారి సమాధానముతో తేలుతూ ఉంది.

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:- ప్రైవేటు నర్సింగ్ స్కూల్స్ 60 ఉన్నాయని చెప్పి సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ 60 ట్రెయినింగ్ స్కూల్స్‌కి ఒక కమిటీని వేసి ఆ కమిటీ చేత వీటి యొక్క పనితీరును పరిశీలించి....

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- హౌస్ కమిటీ వేయండి.

9.20 ఉ. డాక్టర్ మెట్ట సత్యనారాయణ రావు:- ఆల్‌రెడీ మేము కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ చర్య తీసుకొంటుందని మనవిచేస్తున్నాను..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది, వారు చెప్పిన సమాచారం ప్రకారం మొదటి 4 జోన్‌లలో 37 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, వివరి రెండు జోన్‌లలో 130 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అక్కడ కనీసం నర్సింగ్ సేవ అనేది లేనే లేనట్టు కనపడుతోంది. అందువల్ల ఆ పోస్టుల్ని ఎప్పుడు భర్తీచేస్తారో ఖచ్చితంగా చెప్పాలి. ఎందుకంటే నర్సులు లేకుండా డాక్టర్లు వుండి ఏం ప్రయోజనం? పేషెంట్స్‌ను ఎవరు చూస్తారు.

డాక్టర్ మెట్ట సత్యనారాయణ రావు:- అధ్యక్షా, ఖాళీలను మూడు నెలల్లో భర్తీ చేయడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, ఒక సబ్మిషన్, మా సభ్యులు మల్లేష్‌గారు స్పెసిఫిక్‌గా ఒక ఇష్యూను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. నర్సుల షార్టేజ్ వుండడంవల్ల అదిలాబాద్ జిల్లాలో 50 మంది చనిపోయారని చెప్పారు, అలాంటప్పుడు దీనిపై ప్రభుత్వ అటెన్షన్ వుండాలి కదా? మేము నర్సుల షార్టేజీవల్ల 50 మంది మృతి చెందాతని ఛార్జ్ పెట్టాం, మా దగ్గర అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు మంత్రిగారు దీనిపై ఎంక్వయిరీ చేయిస్తానని అయినా చెప్పాలి కదా?

డాక్టర్ మెట్ట సత్యనారాయణ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిగురించి తప్పక ఎంక్వయిరీ చేయించి సమాచారం అందిస్తాను. కేవలం నర్సులు లేనంత మాత్రాన చనిపోయారనడం కాదు, సరైన సమాచారం తెలుసుకొని వారికి మీద్వారా తెలియజేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు రిమోట్ ఏరియాలలో నర్సుల కొరతగానీ, డాక్టర్ల కొరతగానే ఉంది. ముఖ్యంగా అదిలాబాద్ జిల్లాకు ఎవరిని పోస్ట్ చేసినా వెళ్లడం లేదు. డాక్టర్లు అర్బన్ ఏరియాస్‌కు దగ్గరగా ఉంటున్నారు. అందువల్ల రిమోట్ ఏరియాస్‌లో పోస్టులు అలాగే వున్న పరిస్థితి ఉంది. నేను మొన్న అదిలాబాద్‌కు వెళ్లాను. అక్కడ అతిసార వ్యాధి ముమ్మరంగా ఉందని నాకు రిపోర్టు పంపడం జరిగింది. దానిపై అక్కడికి ఒక టీమ్‌ను పంపించాను. నేను మనవి చేసేది దీనిపై ఒక వైట్ పేపర్‌ను కూడా పెట్టి పాలసీని గురించి డిస్కషన్ చేయవలసిన అవసరం ఉంది. ఈరోజు రాష్ట్రంలోని హాస్పిటల్స్‌లో చాలా అధ్వాన్నమైన పరిస్థితి ఉంది. వార్డ్‌ల ప్రక్కనే లావొరెటరీస్ ఏర్పాటుచేసారు, దానివల్ల భరింపరాని స్మెల్ వస్తోంది. మేము సర్‌ప్రైజ్ ఇనిస్పెక్షన్‌కు వెళ్లినప్పుడు 20, 30 కిలోల పౌడరీ తెచ్చి చల్లడం జల్లుతున్నారు తప్పితే హాస్పిటల్స్‌లో ఏమాత్రం పరిశుభ్రత లేదన్నది వాస్తవం. అందువల్ల

ఈ డిపార్ట్‌మెంట్‌ను మేము స్ట్రీమ్‌లైన్ చేయాలనుకొంటున్నాం. అందుకు తొందరలో మీ సజెషన్స్ కూడా తీసుకొంటామని తెలియజేస్తున్నాను..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అంతవరకూ వారు అట్లాగే ఉండాలా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అవసరమైతే ఎన్ని కోట్లయినా, 10, 20 కోట్లు అయినా ఇచ్చి కలక్టర్లకు చెప్పి లావొరెటరీస్‌గానీ, బెడ్స్, విండోస్, అపరేషన్ థియేటర్స్ - మొత్తం స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఈరోజునుంచే పని వార్‌ఫుటింగ్‌పై పని ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను, అందుకు ఎంత డబ్బు అయినాసరే ఖర్చుపెడతామని మీకు తెలియజేస్తున్నాను.

కందుకూరు నియోజక వర్గంలో రోడ్లు

43-

*3011-(ఎస్)- శ్రీ డి. శివరామ్ (కందుకూరు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కందుకూరు నియోజకవర్గంలో గత 13 సంవత్సరాలుగా ఎటువంటి కొత్త రోడ్ల పనిని చేపట్టని విషయం వాస్తవమేనా;

(ఆ) ఒంగోలు జెడ్.పి. ఇదివరకే తీర్మానం చేసిన కె.పి.ఎస్ రోడ్డును ఆర్.అండ్ బి. అధ్వర్యంలో చేపట్టాలను ప్రతిపాదన కలదా;

(ఇ) అయినచో, దానిని ఎప్పుడు చేపట్టగలరు?

ముఖ్యమంత్రిగారి తరపున: అటవీ శాఖ మంత్రి డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- (అ) లేదండి, మాలకొండపట్ రోడ్డుతో సహా, జిల్లా పరిషత్తు రోడ్డునుండి వేసిన, కందుకూరు నియోజకవర్గంలోని రోడ్లు, భవనాల శాఖ రోడ్లు మొత్తం పొడవు 79.950 కి.మీ.లు. ఈ రోడ్లన్నీ తారు రోడ్లు.

(ఆ) ఇంజనీర్-ఇన్-ఛీఫ్ నుండి ఒక ప్రతిపాదన అందింది. అయితే నిధుల కొరతవలన దానిని అంగీకరించలేదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్:- డి. శివరాం:- అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం లేదు. నేను అడిగింది కొత్త రోడ్లను తీసుకొన్నారా అంటే జడ్.పి. రోడ్‌ను టేకోవర్ చేశామన్నారు అదికూడా రెండు కిలోమీటర్లు మాత్రమే. మా ద్వారా ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్న

విషయం ఏమిటంటే గత 20, 30 సంవత్సరాలుగా నా నియోజకవర్గంలో ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేపట్టడం జరగలేదు. ఇక రెండవ విషయం ఏమిటంటే నా నియోజకవర్గంలో దాదాపు 25 కిలోమీటర్ల మేరకు నేషనల్ హైవే ఉంది. దానిపై 3, 4 బ్రిడ్జెస్ ఎప్పుడూ బ్లాక్ అవుతుంటాయి. అది బ్లాక్ అయినప్పుడు దాని ప్రక్కనే 30 కిలోమీటర్ల మేరకు వున్న ఆర్. అండ్ బి. రోడ్ ద్వారా వాహనాలు వెడుతుంటాయి. దానివల్ల అక్కడి బ్రిడ్జెస్ కూడా పాడైపోతున్నాయి. అందువల్ల ఆ బ్రిడ్జెస్‌ను ఎప్పుడు టేకోవర్ చేస్తారు? ఈ సమస్య ఇప్పటిది కాదు, గత 20, 25 సంవత్సరాలుగా ఈ సమస్య ఉంది. గతంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు అక్కడికి వచ్చినప్పుడు ఉలవపాడు దగ్గర బ్రిడ్జి కడతామని ప్రామిస్ చేశారు. కాబట్టి అది ఎప్పుడు టేకప్ చేస్తారో చెప్పండి. గతంలో వరదలు వచ్చినప్పుడు అక్కడ 16 మంది చనిపోవడం కూడా జరిగింది. ప్రస్తుత ముఖ్యమంత్రి బాబుగారు కూడా అక్కడికి వచ్చినప్పుడు ప్రామిస్ చేయడం జరిగింది. ఇక మరొక విషయం ఏమిటంటే నా నియోజకవర్గంలో ఆర్. అండ్ బి. రోడ్స్ మొత్తం 86 కిలోమీటర్ల మేరకు ఉన్నాయి. గత సంవత్సరం 25 లక్షల రూపాయలు మాత్రమే వాటి ఇంప్రూవ్‌మెంట్ కోసం ఖర్చుపెట్టడం జరిగింది. నా నియోజకవర్గం వైశాల్యంలో చాలా పెద్దది. దగ్గర దగ్గర దాని పొడవు 60 కిలోమీటర్లు ఉంది. ఆ ప్రాంతాన్ని ఆర్.అండ్ బి నిర్లక్ష్యం చేస్తోందని భావిస్తున్నాను. దయచేసి సమాధానం చెప్పండి.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, జడ్.పి. రోడ్స్‌లో రెండు కిలో మీటర్ల మేరకు టేకోవర్ చేయాలని ప్రతిపాదన వస్తే వాటిని ఆర్. అండ్ బి. వారు తీసుకోవడం జరిగింది. ఇక హైవేలో వున్న బ్రిడ్జెస్ ప్రైవేటైజేషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఆ ప్రతిపాదనలను అంగీకరించిన వెంటనే వాటిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చాలా సమర్థవంతంగానే సమాధానం ఇచ్చారు కాని సంబంధిత శాఖ ఎవరి దగ్గర ఉందో వారు చెప్పాలి. అసలు ఎక్సయిజ్ శాఖలో వున్న ఇంటాక్సికేషన్ ఇంకా పోనట్టు ఉంది.

—

Mr. Speaker:- He is answering under delegation.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నేషనల్ హైవేస్, ఆర్.అండ్ బి.రోడ్స్, జడ్.పి. రోడ్స్ ఉన్నాయి. కాని ఎక్కువ భాగం జడ్.పి. రోడ్స్, మండల్ రోడ్స్, పంచాయతీ రోడ్స్ ఉన్నాయి. కాని వీటిలో 60 పర్సెంట్ రోడ్స్ వాటి అధ్వర్యంలో ఉన్నాయి. గతంలో ప్రతి సంవత్సరం కూడా వాటిలో 400, 500 లేదా వెయ్యి కిలోమీటర్ల వరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకొనే అనవాయితీ ఉండేది. కాని 1991 నుంచి అలా చేయడం ఆగిపోయింది. ఈరోజు ఆరోడ్ల పరిస్థితి చాలావరకు అధ్వాన్నంగా ఉంది కాబట్టి ఎక్కువ కేటాయింపులు చేయాలన్న ఉద్దేశంతో మేము అడిగాం. ఈసారి కొంత ఎక్కువగానే కేటాయింపు వేసినట్టు కనపడుతోంది. ఏదిఏమైనా ఈ రోడ్లు బాగుపడడానికి ప్రభుత్వం

ఇంకా ఎక్కువ కేటాయింపులు చేయవలసిన అవసరం ఉంది. జడ్.పి. రోడ్స్ విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటో చెప్పండి. వాటిని తీసుకొనే ఆలోచన ఉందా? ఆ ఆలోచన ఎప్పుడు తీసుకొంటారు, ఎన్ని వందల కిలోమీటర్లు తీసుకొంటారో ముఖ్యమంత్రిగారు సమాధానం చెపితే బాగుంటుందని నా అభిప్రాయం.

9.30 ఉ. శ్రీ డి. శివరాం:- కె.పి.ఎస్ రోడ్‌ను జిల్లాపరిషత్ నుంచి ఆర్. అండ్ బి. తీసుకోవాలనే ప్రతిపాదన పంపారు. ఆ ప్రపోజల్స్ గవర్నమెంట్ వద్ద ఉన్నాయి. నేను కూడా ఆర్.అండ్ బి.మినిస్టర్ గారికి ఇచ్చాను. పరిశీలిస్తామన్నారు. ఎప్పటిలోగా చేస్తారు?

డా|| ఎన్. జనార్ధన్‌రెడ్డి:- రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రపోజల్స్ ఉన్నాయి. తొందరలోనే పరిశీలిస్తాము.

(ఇంటరప్షన్స్)

Sri Gade Venkata Reddy:- Sir, I have rised a specific question regarding the policy matter of the Government. My question is whether there is any proposal by the Government to takeup the roads which are under the control of Zilla Parishads. If it is so, how many miles are you going to takeup? When are you going to take up this matter?

శ్రీ ఎన్. వంగ్రాబునాయుడు:- అధ్యక్షా, వెంకటరెడ్డిగారు అడిగారు. 43 వేల కి.మీ. ఇప్పటి వరకు ఆర్.అండ్ బి.క్రింద ఉన్నాయి. 3 వేల కి.మీ. నేషనల్ హైవేస్ ఉన్నాయి. లక్ష కి.మీ. రోడ్స్‌ను జిల్లాపరిషత్ మెయిన్‌టెయిన్ చేస్తున్నది. మీరంతా రోడ్స్ పరిస్థితి చూస్తున్నారు. చాలా అధ్వాన్న స్థితిలో ఉంటున్నాయి. ఆర్. అండ్ బిని తీసుకోమంటే తీసుకుంటాము. తీసుకున్న తరువాత ఫండ్స్ ప్రొవైడ్ చెయ్యలేకపోతే లాభం ఉండదు. ఇంతకు ముందు ఒక పద్ధతి ప్రకారం పెట్టాము. 3 వేల కి.మీ. నేషనల్ హైవేస్ పోతే మిగతా 43 వేల కి.మీ. రోడ్స్ – సర్కార్ ఏరియాస్‌లో అయితే, వాటిని ఉండే బోట 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చెయ్యాలి. డ్రమ్ ల్యాండ్స్‌లో అయితే 6 సంవత్సరాలకు ఒకసారి చెయ్యాలి. ఆ పద్ధతి ఉండేది. ప్రస్తుతం అట్లా చెయ్యడం లేదు. ఏదయినా రికమండేషన్ వస్తేనే చేస్తున్నారు. లేకపోతే లేని పరిస్థితిగా ఉంది. అట్లా కాదని ఈ సంవత్సరం రోడ్స్ అన్నీ కంప్యూటరైజ్ చేసి పీరియాడికల్‌గా ఎప్పుడెప్పుడు రెన్యువల్ చెయ్యాలో చూసి, ఎకౌంటబిలిటీ ఫిక్స్ చెయ్యాలని చూస్తున్నాము. కోస్టల్ ఏరియాస్ రోడ్స్‌ని 5 సంవత్సరాలకు ఒకసారి, డ్రయీ ల్యాండ్స్‌లో 6 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చెయ్యాలని పెట్టి అందుకు తగిన నిధులు కేటాయించాలని డెసిషన్ తీసుకున్నాము. ఈ సంవత్సరం నాబార్డ్ ద్వారా రు. 75 కోట్లు ఆర్.అండ్ బికి ఇప్పించాలని డెసిషన్ తీసుకున్నాము. అదే విధంగా పంచాయతీ రోడ్స్, జిల్లాపరిషత్ రోడ్స్ మెయిన్‌టెయిన్

చెయ్యాలి· దానికి కూడా మెయిన్‌టెనెన్స్ గ్యారంటీ సెపరేట్‌గా ఇవ్వాలని చెప్పాము· కె·ఆర్·వై· ఇ·ఎ·ఎస్· వంటి వాటి క్రింద కొన్ని నిధులు ఇస్తే అవసరమయితే ఆ రకంగా కూడా చెయ్యాలని ఉంది· మొత్తం రోడ్స్‌ని ఆర్·అండ్ బి·మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి లేదు·

మిస్టర్ స్పీకర్:– క్వ·నెం· 44 (నెం· 2111), 45 (నెం· 2347) 46 (నెం· 2726) 47 (నెం· 2093) పోస్ట్‌పోన్ చేస్తున్నాను·

క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్· జీరో అవర్·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వర రావు:– సింగిల్ సప్లిమెంటరీ అనవాయితీ ఉంది కదా, ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– ముఖ్యమైన ప్రశ్నలుంటే వేరే రోజుకి వాయిదా వేస్తాను·

శ్రీ గాదె వెంకట రెడ్డి:– చిన్న సబ్మిషన్· బి·ఎ·సిలో అనుకున్నాము· క్వశ్చన్ అవర్ గంట తరువాత ప్రశ్నలు మిగిలి ఉంటే సింగిల్ సప్లిమెంటరీ ఇవ్వాలని ఉంది· మీరే చెప్పారు· వాయిదా వెయ్యడం మంచిది కాదు· ఈ జిక్కరోజె 5 ప్రశ్నలు వాయిదా వేశారు· ఒకటి, రెండు మంత్రులు అడిగితే ఫరవాలేదు కానీ ఈ రకంగా అయిదు ప్రశ్నలు ఒకేసారి వాయిదా వెయ్యడం సర్వనది కాదు· ప్రభుత్వానికి మీరు సలహా ఇవ్వండి· ఒక మంత్రి లేకపోతే మరొకరితో సమాధానం చెప్పిస్తే బాగుంటుంది· ఇప్పుడు మిగిలిన వాటికి సింగిల్ సప్లిమెంటరీ ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– పోస్ట్‌పోన్‌మెంట్ సభ్యుల నుంచే వచ్చింది·

శ్రీ గాదె వెంకట రెడ్డి:– మంత్రులు అడిగితే సభ్యుల నుంచి వస్తుంది· ఇది మంచిది కాదు·

మిస్టర్ స్పీకర్:– రెండు ప్రశ్నలు ఉన్నాయి· సింగిల్ సప్లిమెంటరీ ఇస్తాను·

'వర్మీ కల్చర్'

48–

*2126– సర్వశ్రీ ఇ· ప్రతాపరెడ్డి (అత్మకూరు), డి·ఎల్· రవీంద్రారెడ్డి (మైదుకూరు), ఎన్· వరదరాజులు రెడ్డి (వొంద్రుమూరు):– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 'వర్మీ కంపోస్టు'ను తయారు చేసి పంటలకు ఎరువుగా వాడుటకు, రాష్ట్రంలో 'వర్మీకల్చర్'ను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) అయినచో, ఏ ఏ చోట్ల సదరు ప్రాంతీయ కేంద్రాలను ప్రారంభించదలచారు?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి):- (అ) అవునండి.

(ఆ) రంగారెడ్డి జిల్లాలోని ఎల్.బి.నగర్ మున్సిపాల్టీలో వానపాముల ఎరువుల యూనిటును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, వానపాములు భూమిలో ఎక్కువ ఉంటే భూమి సారవంతం అవుతుందనేది ఉంది. వానసాముల ఎరువుల యూనిట్‌ను డెవలప్ చేసే ప్రపోజల్ ఉందా? ఆ కల్చర్ డెవలప్ చెయ్యడం మంచిది. ప్రభుత్వానికి సలహా ఇచ్చి చెయ్యాలి. ఆ ప్రపోజల్ ఉందా?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఉంది. కేంద్రప్రభుత్వం రు. 25 లక్షలు 1993-94 నుంచి 1996-97 వరకు గ్రాంటు క్రింద ఇచ్చారు. ఎల్.బి. నగర్ మునిసిపాలిటీలో ప్రపోజల్ ఇస్తే, రంగారెడ్డి జిల్లా కలెక్టరు మార్చిలో రు. 8 లక్షల, 35 వేలు రెండు వీడతలుగా ఇచ్చారు. గడ్డిఅన్నారం పళ్ల మార్కెట్ వద్ద అర ఎకరం స్థలం ఇచ్చి ఒక స్వచ్ఛంద సంస్థ సహాయంతో గడ్డిఅన్నారం వద్ద 1600 గల 80x5x4 ప్రకారం 20 కంపోస్ట్ బెడ్స్ (వార్మ్ కంపోస్ట్ బెడ్స్) వెయ్యడానికి గాను ఇంత వరకు 8 బెడ్స్ తయారు చేశారు. డిసెంబరు, 1996 నుంచి ఈ 20 బెడ్స్‌లో పూర్తి ఉత్పత్తి చెయ్యాలని ఉంది. ఇతర జిల్లాలలో కూడా మా జాయింట్ డైరెక్టర్స్‌కు సమాచారం ఇచ్చి, ఆయా జిల్లాలలో మునిసిపాలిటీలు లేదా పంచాయతీలు ముందుకు వస్తే ఈ వార్మ్ కల్చర్‌ను డెవలప్ చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- క్వ.నెం. 49 (నెం. 1142) వాయిదా వేస్తున్నాను.

జంటనగరాలలో డ్రైవ్-ఇన్-థియేటర్లు

50-

*2720-శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ - వెస్ట్):- హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో డ్రైవ్-ఇన్-థియేటర్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించడం జరిగిందా;

(ఆ) అయినచో, ప్రస్తుతం ఉన్న అట్టి థియేటర్ల సంఖ్య ఎంత;

(ఇ) రాష్ట్రంలోని, ఇతర ప్రధాన నగరాలలోకూడా అట్టి థియేటర్ల నిర్మాణాన్ని చేపట్టదలచినారా?

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) ప్రస్తుతానికి అట్టి ప్రతిపాదన ఏదిలేదు.

9.40 ఉ. శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో డ్రైవ్-ఇన్-థీయేటర్స్‌కు ఎప్పుడు ప్రపోజల్స్ వచ్చాయి? ఎన్.ఎఫ్.డి.సి. ద్వారా ప్రభుత్వం ఏమయినా సహాయం చేసే అవకాశం ఉందా? అట్లాగే విజయవాడ, విశాఖపట్నం వంటి చోట్ల కూడా ఏర్పాటు చేస్తారా? ఇతర దేశాలలో చిన్న చిన్న రాష్ట్రాలలో కూడా ఉన్నాయి, అటువంటి అవకాశం ఉందా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ విషయంలో ప్రభుత్వం స్టడీ చెయ్యడం జరుగుతోంది. ఇతర రాష్ట్రాలలో కూడా ఉన్నాయి. బొంబే, అహమ్మదాబాద్, మెడ్రాస్ వంటి చోట్ల ఉన్నాయి. చాలా వరకూ మూతపడ్డాయి. మెడ్రాస్‌లో లాస్‌లో నడుస్తోంది. ఆ విషయంలో ఆలోచిస్తున్నాము. ఇంకా నిర్ణయం తీసుకోలేదు.. వేరే రాష్ట్రాలలో నష్టాలతో ఉన్నప్పుడు ఇక్కడ ఓపెన్ చేస్తే బాగుంటుందా, లేదా అనేది ఆలోచించడం జరుగుతోంది.

జీరో అవర్

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య (బందరు):- అధ్యక్షా, మచిలీపట్నం హెడ్‌క్వార్టర్స్‌లో హాస్పటల్ పరిస్థితి మాస్తే, వైద్య విధాన పరిషత్ ఏర్పాటు చేసిన తరువాత 8 సంవత్సరాల కాలంలో దీనికి మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ క్రింద ఒక్క రూపాయి కూడా ఇంతవరకూ విడుదల కాలేదు. ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ఇక్కడే కాకుండా, జిల్లాలో గల ఇతర పి.హెచ్.సిలలో కూడా గ్రాంటు లేక చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది. ముఖ్యంగా మచిలీపట్నంలో హాస్పటల్‌లో బెడ్స్ సరిగ్గా లేవు. వసతులు లేక పేషెంట్స్ ఇబ్బంది పడుతున్నారు. అంతేకాక హాస్పటల్‌లో గల రెండు అంబులెన్స్‌లో ఒకటి కూడా పని చెయ్యడం లేదు. జిల్లాప్రజాపరిషత్ సమావేశాలలో కూడా అదే విధంగా జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాలలో కూడా దృష్టికి తేవడం జరిగింది. వెంటనే వీటిని రిపేర్ చేయించాలని మంత్రిగారిని కోరాము. మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి. సాధ్యమయినంత త్వరలో మెయిన్‌టెనెన్స్ గ్రాంటు నిధులు కేటాయించి, ఈ రెండు అంబులెన్స్‌లను రిపేర్ చేయించాలి. పేషెంట్స్‌కు ఇబ్బందిగా ఉంది. ఎమర్జెన్సీ కేసులు చూడాలన్నా డాక్టర్లకు ఇబ్బందిగా ఉంది. కనీస వసతులు లేని పరిస్థితి ఉంది.

డా|| మెట్ల సత్యనారాయణ రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో సాధ్యమయినంత త్వరలో మెయిన్‌టెనెన్స్‌కు గ్రాంటులు కేటాయించి, చర్యలు తీసుకుంటామని చెప్పారు కనుక పరిశీలిస్తానని మనవి.

శ్రీ డి. నాగేందర్ (అసిఫ్‌నగర్):– అధ్యక్షా, ఎం.సెట్ విద్యార్థులకు సంబంధించిన సమస్య. ఇంజనీరింగ్ ఎం.సెట్‌లో ఈ మధ్య ప్రకటించిన ఫలితాలకు సంబందించినది 65 వేల మంది ఎంట్రన్స్ రాశారు. ఎంతో మంది రాత్రి పగలూ కష్టపడి చదివి, ర్యాంకులు వస్తాయి అనుకున్న వారికి కూడా రాలేదు. ఎంతోమంది విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. కరెక్షన్స్‌లో చాలా అవకతవకలు ఉన్నట్లు పత్రికల ద్వారా ప్రకటించారు కనుక ఎంతోమంది పేరెంట్స్ కోర్టుకు పోతున్నారు. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రీకరెక్షన్ చేయించండి. ఎంతో మంది ఆందోళన చేస్తున్నారు. వారికి న్యాయం చెయ్యాలని కోరుతున్నాను. కొందరు పేరెంట్స్ మీకు ఇవ్వాలనుకున్న పిటిషన్ ఇచ్చారు. అది కూడా మీకు పంపుతాను. ముఖ్యమంత్రిగారు దయచేసి స్పందించాలి. వారిని రెవెన్యూ మంత్రిగారు, అశోక్‌గజపతిరాజుగారు డిస్మర్ చేస్తున్నారు మేము చెప్పేది ముఖ్యమంత్రిగారికి సంబంధించినది. ఇంపార్టెంట్ ఇష్యూ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– ముఖ్యమైన విషయం చెబుతుంటే వారితో మాట్లాడడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

ఎంతో మంది విద్యార్థులకు సంబంధించిన విషయం. విద్యార్థుల జీవితాలు నాశనం అయినాయి. చేతకాని ప్రభుత్వం ఎందుకు?

శ్రీ డి నాగేందర్:– ముఖ్యమంత్రిగారు స్పందించాలి.

మిస్టర్ స్పీకర్:– మీకు నాగేందర్‌కి ఇచ్చాను. వారిని హూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– రూల్స్ కాదు. సమస్యని కూడా చూడాలి.

మిస్టర్ స్పీకర్:– నేను రూల్స్ ప్రకారమే పోతాను. వారిని కంప్లీట్ చెయ్యనివ్వండి. మధ్యలో ఎందుకు వస్తారు? పూర్తయిన తరువాత అడగవచ్చు.

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, వేలాది మంది విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి మీద అపోహ వచ్చింది. ముఖ్యమంత్రిగారి కార్యాలయానికి సంబంధించి

వచ్చింది కనుక వారు స్పందించాలి. పేరెంట్స్ ఇచ్చిన పిటిషన్‌ను మీకు పంపుతున్నాను. దయచేసి ముఖ్యమంత్రిగారు స్పందించాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి అందచేయడం జరిగింది.)

(అధికార పార్టీకి చెందిన కొందరు సభ్యుల నుండి అంతరాయం)

ప్రతి దానికీ డప్పు సంఘం పెట్టకండి. ముఖ్యమంత్రిగారికి సంబంధించినది కనుక వారు స్పందించాలి.

శ్రీ పి. నాగేశ్వర రావు:– అధ్యక్షా, ఎన్ సదీక్షన్, మెడిసిన్‌లో, ఇంజనీరింగ్‌లో కూడా కొన్ని అపప్రశ్నలు వచ్చాయని అన్నారు. వాటిని డిలీట్ చేస్తామని అన్నారు. నేను ఇండివిడ్యువల్‌గా ముఖ్యమంత్రిగారికి ఒక మెమొరాండం ఇచ్చాను. కే ప్రకారం 180వ ర్యాంకు వస్తుందని భావించిన స్టూడెంట్‌కి 8వేల ర్యాంకు వచ్చింది. దానిపై దయచేసి ఎంక్వయిరీ చెయ్యండి. ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. జనరల్‌గా చెయ్యడం లేదు. స్పెసిఫిక్ కేసు ఉంటే ఎంక్వయిరీ చేస్తామని చెప్పి, కాన్ఫిడెన్స్ క్రియేట్ చెయ్యమనండి. తప్పేముంది?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నాగేశ్వరరావుగారు ఇప్పుడే నాకు ఇచ్చారు. తప్పకుండా చర్య తీసుకుంటాను. సమస్యల మీద స్పందించమంటే రెడీగా ఉన్నాను. కావాలని ముఖ్యమంత్రిగారు పినాలి, ప్రతి ఒక్కటీ వారు చెప్పాలి అనే పద్ధతి మంచిది కాదు. ఈ ధోరణి మంచిది కాదు. తప్పకుండా ఇంపార్టెంట్ ఇష్యూ వస్తే అపోజిషన్ కానీ మా పార్టీ వారు కానీ ఎవరు చెప్పినా స్పందించడానికి సిద్ధంగా ఉంటాను. అది రైట్ క్రింద గట్టిగా అడిగి, స్పందిస్తారా, లేదా అంటే అటువంటి అభిప్రాయం ఉంటే నేను లాస్ట్ మ్యాన్. జెన్యుయిన్‌గా ఉంటే వారు కాదు ఎవరడిగినా సరే స్పందించడానికి సిద్ధంగా ఉన్నాను. నాగేశ్వర రావుగారు చెప్పిన దాని మీద చర్య తీసుకుంటాము. ఈ సంవత్సరం ఎగ్జామినేషన్ సిస్టమ్స్‌లో కూడా మార్పు చేశాము. 10 ప్రశ్నాపత్రాలు పెట్టి, లాస్ట్ డే నాడు లాటరీ వేసి, ఆ పేపర్ ఇచ్చి, సిన్సియర్‌గా కండక్ట్ చేశాము. కానీ దురదృష్టవశాత్తు దీనిలో కూడా ప్రశ్నలు సరిగ్గా రాలేదని వచ్చింది. ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ ఎట్లా పడిపోతున్నాయో చూడాలి. తిరుపతిలో ఎం.సెట్ పేపర్స్ లీక్ అయినప్పుడు సంబంధితులను డిస్‌మిస్ చెయ్యమని అదేశాలిచ్చాము. చర్య తీసుకుంటున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఒకసారి లీక్ అయితే సంబంధితులను డిస్‌మిస్ చెయ్యడానికి ప్రపోజల్ పెట్టారు. బిక్షం అనే వ్యక్తి అట్లాగే లాసెట్‌లో కూడా ఆరోపణలు వస్తే, కంప్యూటర్‌లో గోల్‌మాల్ జరిగితే, డిస్‌మిస్ చెయ్యాలని చెప్పాము. యాక్షన్ తీసుకుంటామని చెప్పాను. దీని మీద ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేశారు. రాబోయే రోజులలో ఇంకా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడానికి, ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తాము. దృడనిశ్చయంతో ఉన్నాము. తప్పకుండా చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అసలు ఇదంతా అవినీతి మయం. దానికి ప్రక్కకు పెట్టకుండా, ఏమీ చెయ్యలేము. దానిపై చర్య తీసుకుంటే మిగతావి కంట్రోల్ అవుతాయి. అవినీతిని అరికట్టకుండా ఏమీ చెయ్యలేము. క్లారిఫికేషన్ ఇవ్వమనండి.

9.50 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాఘవరెడ్డిగారు సజషన్స్ యివ్వండి. మీరు చెప్పినట్లు అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో కూడా ఎక్కడా అవినీతి లేదని నేను అనడం లేదు. డిపార్ట్‌మెంట్స్‌కు నేను వెళ్లినప్పుడు కొన్ని మీటింగులో ఇక్కడ ఈ డాక్టర్స్ డబ్బులు తీసుకుంటున్నారని ప్రజలే వచ్చి చెబుతున్నారు. దానిపైన పోరాడుతున్నాము. తమరు కూడా సజషన్స్ యివ్వండి. నేను చెప్పేది ఏమిటంటే ఎగ్జిష్టింగ్ సిస్టమ్స్ ఎక్కడ వున్నాయో అక్కడ అవినీతిని స్కోప్ వున్నది. తమరు సూచనలు ఇస్తే చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నామని చెబుతున్నాను.

Sri Gade Venkata Reddy:- Sir, the Chief Minister had rightly said that it not a matter of right to always request the Chief Minister to interfere and answer all the questions. I too agree with him. Certainly it is not a good practice. Sir but the fundamental thing here is, that an allegation was raised that the Chief Minister's Peshi was also involved in this. We are not asking as a right to answer such questions. Number of other Ministers are there to answer the other questions. అది కూడా మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. ఒక విధంగా ఎంసెట్., లాసెట్‌కు సంబంధించినంతవరకు పత్రికలలో కానీ, పబ్లిక్‌లో కానీ విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. దానిని క్లారిఫై చేయ్యాలి.

So, I think that this is the right time for the Chief Minister to clarify such things. He can very well utilise the occasion. That is my request.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటరెడ్డిగారు చెప్పినట్లు వారు అడిగితే క్లారిఫై చేసే అవకాశం వున్నది. చేస్తాను కూడా. కానీ అదే పనిగా పెట్టుకుని కావాలని ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్ముతారనే ఉద్దేశ్యంతో ఆరోపణలు చేస్తే దానికి నేను సమాధానం చెప్పకుండా వుండడం మంచిది. అది గుర్తు పెట్టుకోండి. నేను ఇప్పుడే కాదు ఎప్పుడు కూడా స్పందించడానికి సిద్ధంగా వున్నాను. నేను హౌస్‌లో వున్నాను. ఏ ముఖ్యమంత్రిగారు కూడా ఎప్పుడు కూడా ఇన్ని విషయాలు మాట్లాడడం కానీ, హౌస్‌లో కూర్చోవడం కానీ, అన్ని విషయాలకు సమాధానం చెప్పడం కానీ ఎప్పుడు జరగలేదు. ఒక డెబిట్ వ్యవస్థను యిష్టాలని, తప్పులు వుంటే రెక్టిఫై చేసుకోవాలని, వారి దగ్గర వున్న సమాచారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో నేను వున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము కానీ ఏదో పది మంది లేచి ముఖ్యమంత్రిగారు ఇప్పుడే లేవాలి, లేస్తేనే ఒప్పుకుంటాము అనడం ఏమిటి? వారు చెబితే నేను వింటాను. అంతవరకే కానీ డిమాండ్ చేయవద్దు.

మిస్టర్ స్పీకర్:– యాదగిరిరెడ్డిగారు మాట్లాడండి·

శ్రీ డి· నాగేందర్:– అధ్యక్షా ·····

మిస్టర్ స్పీకర్:– నేను ఎలౌవ్ చేయను· దయచేసి కూర్చోండి· ఇది జీరో అవర్· నేను యాదగిరిరెడ్డిగారిని పిలిచాను· అర్థం చేసుకోండి·

శ్రీ డి· యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టుపైన 40 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ వున్నాయి· వాటికి నీరు యివ్వలేని కారణంగా, ట్రాన్స్‌ఫార్మర్స్, పంపుసెట్లు రిపేరీ చేయని కారణంగా వేసిన నాట్లు ఎండిపోయాయి· వారం రోజులుగా కలెక్టర్ ఆఫీసు ముందు రైతులు హంగర్ స్ట్రైయిక్ చేసినా ఇరిగేషన్ శాఖామాత్యులు కానీ, కలెక్టర్ కానీ, ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకోలేదు· దానికి నిరసనగా వందలాది మంది రైతులు, స్త్రీలు, పురుషులు భోరున వర్షం కురుస్తున్నా నల్గొండలో రాస్తారోకో చేశారు· ఆ వర్షంలోనే వణుకుపుడుతు లెక్క చేయక బస్ స్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీసు వరకు ఉరేగింపుగా వెళ్లి వినతి పత్రాన్ని కలెక్టర్‌కు యివ్వడం జరిగింది· నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కెనాల్ త్రవ్వినా నాడు తెలంగాణా, నల్గొండ జిల్లాల్లో లక్షల ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ఇవ్వడానికి ఆరు సూత్రాల పదకం ప్రకారంగా జి ఓ· వున్నది· ఆ జి·ఓ· ప్రకారంగా లిఫ్ట్ ఇరిగేషన్ రైతులకు నీరు ప్రభుత్వమే అందించవలసి వున్నది· రైతులు 8 రోజులు హంగర్ స్ట్రైయిక్ చేసినా పట్టించుకోనందుకు నిరసనగా రైతులు పెద్ద ఆందోళన చేశారు· రైతులు, అక్కడున్న అధికారులు, నల్గొండ ప్రజలంతా ఆశ్చర్యపోయారు· ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని వాళ్లు వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు కాబట్టి ఆ రైతులు పంటలు పండించుకోడానికి అవకాశంగా ఈ ఎత్తిపోతల పథకాన్నీ ప్రభుత్వమే చేపట్టి త్వరగా ఆ రైతులు నాట్లు వేసుకోడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ఆయకట్టులో అంతర్భాగమైన లిఫ్ట్ ఇరిగేషన్‌ను రైతులందరు కో ఆపరేటివ్ సొసైటీగా ఏర్పడి దానిని నడిపిస్తున్నారు· దానికి ఎపి·ఎస్·ఎస్·ఐ·డి·సి సహకారం అందిస్తున్నది· గత కొద్ది కాలంగా ఆయకట్టుకు పూర్తిగా నీరు అందక ఇబ్బందులు వున్న మాట వాస్తవమే ఇటీవలనే రైతు సోదరులతోటి, శాసన సభ్యులతోటి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది· ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ అన్నిటికి కూడా కరెంట్ కనెక్షన్స్ యివ్వమని ఆదేశాలు యివ్వడం జరిగింది· కరెంట్ కనెక్షన్స్ యివ్వడం కూడా జరిగింది· అయితే లిఫ్ట్ ఇరిగేషన్‌లో వున్న పంపుసెట్లకు అన్నిటికి రిపేరు కావలసిన అవసరం వున్నది· వాటికి కూడా నిధులు వెంటనే కేటాయిస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: రిపేరీకి ఆదేశాలు యివ్వండి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా ...

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. నేను విద్యాసాగరరావుకు సమయం ఇచ్చాను. కీరో అవర్ అంటే పార్టీకి ఒకరి చొప్పున అని అర్థం. నేను ఆల్‌రడీ ఆయన పేరు పిలిచాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మాకు సమయం ఇవ్వకుండా అవతలి పార్టీకి ఎలా ఇస్తారు. మమ్మలను ఓవర్‌లుక్ చేస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్:- నేను విద్యాసాగరరావుకు అవకాశం ఇచ్చాను. నాకు సీరియల్ ప్రకారంగా వచ్చిన వాటి ప్రకారం పిలుస్తున్నాను. నరసింహారెడ్డిగారికి ఇస్తాను. రాఘవరెడ్డిగారు స్లిప్ మీమ్మలను ఓవర్‌లుక్ చేయడం లేదు. నేను అవకాశం యిస్తాను. నిన్ననే అనౌన్స్‌మెంట్ చేశాను కీరో అవర్‌కు ముందు ఎవరెవరు కీరో అవర్ మెన్షన్ చేస్తారో వారి పేర్లు ఇస్తే దానిని బట్టి ఎలౌవ్ చేస్తానని చప్పాను. ఫస్ట్ వన్, టు అని ఇచ్చారు. దాని ప్రకారంగా ఇస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పార్టీపరంగా పిలుస్తారా?

మిస్టర్ స్పీకర్:- పార్టీ ప్రకారంగా పిలుస్తాను. ప్రతి పార్టీకి అవకాశం ఇస్తాను. తమరు లాస్ట్‌లో ఇచ్చారు కాబట్టి లాస్ట్‌లోనే వస్తుంది నేను ఛేర్‌లోకి రాకముందే ఇమ్మన్నాను. తమరు ఇవ్వలేదు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:- మొదట ఇచ్చిన వారికి మొదటే ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- ఓకే. ఫస్ట్ కం ఫస్ట్. ఇందులో ప్రాబ్లం లేదు. కానీ పార్టీ ప్రకారం ఇస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, 30 సంవత్సరాల నుంచీ శాసన సభ్యులుగా వుంటే ఎక్కువ సమయం, 12 సంవత్సరాల నుంచీ వుంటే తక్కువ సమయం మాకు ఇస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎక్కువ సమయం అని కాదు. అవకాశం యివ్వమంటున్నాము.

Mr. Speaker:- When I call you, you can get a chance. I will come one by one.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను వారికి అవకాశం యివ్వవద్దు అనడం లేదు. నాకు తమరు మైక్ ఇచ్చిన తరువాత వాళ్ళు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇది ఏమీ సాంప్రదాయం సర్. మాకు గుర్తింపు లేకపోతే ఎలా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- రేపు ప్రాబ్లమ్ రాకుండా సబ్‌మిషన్ ఇస్తాను. As Floor Leaders we have to go on record.

Sri Ch. Vidyasagar Rao:- Sir, what about my going on record? The mike has been given to me.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక విషయం తమరికి చెప్పాలి. ఏదో ఒక ప్రొసీజర్‌ను అడాప్ట్ చేయండి. తమరు ఏ ప్రొసీజర్ అడాప్ట్ చేసినా మేము దానిని ఆమోదిస్తాము.

10.00 మేరు జీరో అవర్‌లో వ్రాసి ఇవ్వాలన్నారు. అన్ని పార్టీల వారు వరుసగా వ్రాసి
ఉ. యిస్తే అట్లా పిలుస్తామన్నారు. ప్రతీరోజూ 6.30 గం.లకు, 7.30 గంటలకు ముందే వచ్చి వ్రాసి యివ్వవచ్చు. అందుకని గతంలో వున్న పద్ధతి ప్రకారం పార్టీ ప్రకారంగా ఇవ్వండి? వ్రాసి యివ్వకపోతే అపార్టీకి ఇవ్వకండి? దేర్ మస్ట్ బి సమ్ ప్రొసీజర్.

Mr. Speaker:- Either this way or that way that every party will get a chance. It will not make a difference. I will assure you that you will not forgo your opportunity in the Zero Hour. Ok. I will follow your suggestion. Please let us save the time first.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దయచేసి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఒక పద్ధతి ప్రకారం పోనీయండి? వ్రాసి ఇవ్వండి అంటె కూడా అంగీకరిస్తున్నాము. ఏదో ఒకటి అనుసరించండి?

Mr. Speaker:- OK. I will follow your suggestion. Every party will get an opportunity at the Zero Hour.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- యీ ఇష్యూలో మీరు కొన్ని నిబంధనలు పెట్టారు; జీరో అవర్‌కు ఒక పద్ధతి పెట్టారు మంచిదే; కాని, సాంప్రదాయం ఒకటి వుంది. మీరు ఏమన్నా రంటె అరగంట ముందు సబ్మిట్ చెప్పాలన్నారు. వ్రాసి యివ్వాలని చెప్పారు; సంతోషమైన విషయం. యీ యిష్యూ సమయంలో తమరు లేరు; డెప్యూటీ స్పీకరుగారు స్థానంలో ఉన్నారు. ఔట్‌రైట్‌గా పెట్టుకున్న ప్రాక్టీసును మీరు తీసేస్తున్నారు; ఇంతకుముందు పెద్ద పార్టీ, సిపిఐ; సిపిఎం, బిజెపి, ఇతర పార్టీలకు యిచ్చే ప్రాసీజరు వుంది. మొదటి నుంచి ఎడాప్ట్ చేస్తున్న ప్రాసీజర్‌ను డీవియేట్ చేయడం మంచిది కాదు; అందరు చెప్పాలి - జీరో అవర్‌లో అందరికి అవకాశం యివ్వడం కూడా మంచి పని కాకపోయినా ప్రాబిస్ రూపంలో తెలియచేస్తాము. అందువల్ల మనవిచేస్తున్నాను; నిబంధనలు వున్నాయి; ఎక్స్‌ట్రార్డినరి పవర్స్ తమకు ఉన్నాయి. ప్రాసీజర్, కన్వెన్షన్ ఫాలో కావాలి; అందరికి అవకాశం యిస్తాను, ఎప్పుడు అయినా పిలువవచ్చు అనేది మంచి పద్ధతి కాదు; ఒక ప్రాసీజరును, ఒక పద్ధతిని, కన్వెన్షన్‌ను ఇదివరకు శ్రీ నారాయణ రావుగారు, తదితరులు ఫాలో అయ్యారు. తమరు డివీయేట్ అవుతున్నారు;

Mr. Speaker:- I have no objection to follow it up. My main point is, as to how to save the time and allot the same to other important discussions. That is the only thing. I am not inclined to follow any method. Please save the time of the House. That is my request to the Members. That's all.

Sri Gade Venkata Reddy:- Sir, my request is, that there should be some uniform procedure.

సిపిఐ, సిపిఎం, బిజెపి, అమానుల్లాఖాన్, ఓవైసి అందరికి యిదే ప్రాసీజర్‌ను తమరు అమలు పరచండి?

Mr. Speaker:- I will agree with you. Let us go fast. We have to save the time.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభలో వారి వారి సమయం వచ్చినప్పుడు ఇస్తే బాగుంటుంది; నాకు అనుమతి యిచ్చిన తరువాత యిచ్చారు. ఏది అయినప్పటికీ అన్ని పార్టీలతో బాటు తెలుగుదేశం - ఎన్‌టీఆర్ పార్టీని కూడా కలుపుకోండి సార్. ఎందుకంటె, అపొజిషన్ పార్టీ మా ధర్మము;

(ఇంటరప్షన్స్)

బాబు, మా వైపు రాకుండా ఆ వైపు వుండండి?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము ఎన్నికల్లో కలిసి లేము. మేరు మిత్రపక్షంగా వున్నారు. బిజెపి సింబల్‌పై ప్రత్యేకమైన పద్ధతిద్వారా, స్వంత ప్రతిపత్తితో వచ్చాము. ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల రాలేదు. దయాదాక్షిణ్యాల వల్ల మీరు వచ్చారనే అపవాదు ప్రజల్లో వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మా పార్టీ చిహ్నంపై మేము గెలిచాము. మా పార్టీ వుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సెప్టెంబ్ న్యుమరికల్ వచ్చినప్పుడు యిది కన్‌సిడర్ చేస్తారు. మిత్రపక్షం గాని వస్తుంది. ఆ సాంద్రతను దృష్టిలో ఉంచుకోవాలి.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- ఈ విషయం నిన్న, మొన్న మీరు రిపీటెడ్‌గా చెపుతున్నారు...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్రంలో పీపుల్స్ వార్ గ్రూప్ నిషేధంగాని, లేక శాంతి భద్రతల పరిరక్షణకు ముఖ్యంగా యీ రాష్ట్రంలో వున్న నక్సలైట్స్ విషయం, యీ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ప్రభుత్వం చర్య తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడడం జరిగింది. అభిప్రాయాలు చెప్పాము. వారు తీసుకున్న చర్య తీసుకున్నారు. తీసుకున్నటువంటి పద్ధతిలో కొన్ని విధానపరమైన నిర్ణయాలతో ఏకీభవించకపోయినా, శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్య ప్రభుత్వం తీసుకోవడంలో మాకు భేదాభిప్రాయం లేదు. శాంతి పరిరక్షణలో పోలీసువారుగాని ఇతర ప్రభుత్వ యంత్రాంగం గాని వారికి సంక్రమించిన ప్రత్యేక అధికారాల వల్ల ముఖ్యంగా, తెలంగాణా జిల్లాలో మారుమూల ప్రాంతాలలో వున్న ప్రజలకు యిబ్బంది కలిగిస్తున్నారు స్థానిక పోలీసులు అనే అభిప్రాయానికి ప్రజలు వస్తున్నారు అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. బాధ్యులైన వారిని, అరాచకము, హింసకు పాల్పడుతున్నవారిని అరెస్టు చేయడంలో అభ్యంతరం లేదు. కాని, మారుమూల ప్రాంతాలలో వున్న ప్రజలు నక్సలైట్లకు అన్నం పెట్టారని హింసిస్తున్నారు. శ్రమదానం వారు కూడా చేయమంటున్నారు. ప్రభుత్వం కూడా చేయమంటున్నది. ప్రభుత్వ స్ఫూర్తితో, శ్రమదానంతో బస్‌షెల్టర్స్ నిర్మాణం చేయాలని, కమ్మరి, కుమ్మరిగాని, ఇతర కార్మికుల వారిని కూడా పోలీసులు తీసుకుని వస్తున్నారు. గ్రామ గ్రామాల నుంచి తీసుకొచ్చి

హింసించే పరిస్థితి వున్నది; ఇటువంటి పరిస్థితుల్లో ఆర్డినెన్సులుగాని, కలక్టరుకుగాని ఏడ్చినా అధికారాలు యివ్వండి,అదేశాలు యివ్వండి? ఈనాడు తెలంగాణాలో దెబ్బలు కొట్టి హింసిస్తున్నారు; డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి; దీనిని ప్రభుత్వం పరిశీలించాలి. గ్రామ ప్రజలు నక్సల్స్‌కు అన్నం పెడతారు; పోలీసులకు పెడుతున్నారు; వేరు అడిగితే డబ్బులు యిస్తున్నారు; మనం శ్రమదానం చేయమంటె చేస్తున్నారు; వారు వచ్చి శ్రమదానం చేయమంటె చేస్తున్నారు; గ్రామాలను, మారుమూల ప్రాంతాలను దోపిడీకి గురి చేయకుండా ఎక్స్‌ప్లాయిటేషన్ జరగకుండా అనవసరంగా సామాన్యులను హింసించకుండా వుండాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. తగిన చర్య తీసుకుని వారికి నమ్మకం కలిగించాలి అని హోం మంత్రిగారికి మనవి చేస్తున్నాను;

10;10 ఉ. శ్రీ ఎ; మాధవరెడ్డి:- అధ్యక్ష, గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు చెప్పినట్లు అధికారులకు ఆదేశాలు యిచ్చాము. అధికార దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదని చెప్పడం జరిగింది. కొన్ని విషయాలు స్పెసిఫిక్‌గా చెబితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్ష, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అన్ని రకాల లాటరీలను నిషేధించింది. అయితే ఈమధ్య కాలంలో హ్యాకోర్బు సేల్ యిచ్చిందని చెప్పి అక్రమంగా లాటరీలు నడుపుతున్నారు. సింగిల్ నంబర్ లాటరీలలో, లక్షలాది కార్మికులు, తమ రోజుకూలీ పెట్టి, తల తాకట్టుపెట్టి అయినాసరే ఆడుతున్నారు. కోట్లాది రూపాయలను సమీకరించి రౌడీమూకలను, మాఫియాలను కూడా తయారు చేసే పరిస్థితి సింగిల్ నంబర్ లాటరీల వల్ల వచ్చింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. హ్యాకోర్బు ఆర్డర్ వెకేట్ అయ్యేంతవరకు చట్టాన్ని సక్రమంగా అమలుచేయడం ద్వారా లాటరీలను క్రమబద్ధీకరించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు యింతకుముందు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. అమాయక ప్రజలు కొందరు ఆర్థికంగా నష్టపడుతున్న మాట నిజమే. లాటరీలు నడవడానికి వీలులేదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంలో, కోర్బు ద్వారా స్టే తెచ్చుకోవడం జరిగింది. గతంలో కూడా సమాధానం చెప్పాము. ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్ష, హ్యాకోర్బు ఆర్డర్ వుంది సర్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అమలు జరగనప్పుడు నిషేధ చట్టం ఎందుకు?

Mr. Speaker:- You should know the procedure. సభ్యుడు అడిగిన దానికి సమాధానం వచ్చింది.

శ్రీ పి. రామస్వామి. అధ్యక్షా, స్టేను వెకేట్ చేయించాలి. సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- లాటరీల విషయంలో స్పష్టమైన, నిర్దుష్టమైన సమాధానం కావాలి.

Mr. Speaker:- Please resume your seat. One person from one party will be given opportunity during zero hour.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir,I would like to mention about the state of wakf properties in our state. The prime example is that a wakf property is situated at Idgah near Guttala Begumpet. The land admeasuring acres 90.70 guntas is a wakf property. This was gifted by Aurangazeb and the land was under the control of Ummero Mazabi upto 1954. After the advent of Wakf Act, 1954, this property was listed under section 25 of Wakf Act at page no.117 of endowments book. This was also gazetted in the year 1988.

One construction company by name Shalivahana constructions are selling plots on the disputed land and building colony of N.R.Is. We have got revenue record and inspite of that Government and the wakf board are keeping quiet. I would like to know the action taken by the Government in this respect. Further, from Government side so far no case was filled in the land grabbing court.

Secondly, I would like to make a special mention. The Government has appointed a person by name Sd. Sikkender Iqbal Razvi as Secretary of the Wakf Board. This person is involved in a big scandal in Nalgonda District. He has written two contradictory letters to the R.D.O. In his first letter dated 16.10.95 addressed to the area M.L.A. and R.D.O. stating that the Hazarath Phool Shah Hussaini is a notified wakf property. In the subsequent letter dated 8.2.96 he has stated that this is not a wakf property. I would like to know from the Government whether they are going to file a case in the

land grabbing court. Further, on this Secretary, the High Court has passed strictures and fined him Rs. 2000/- and sentenced him for two months imprisonment.

Sri Basheeruddin Babu Khan:- Sir, As far as the land belonging to the Wakf Board situated at Guttala Begumpet is concerned, the Wakf Board has taken certain action. Certainly I will get more information from the Board and pass it on to the Hon'ble Member.

On the matter concerning the appointment of the Secretary to Wakf Board....

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్ష, అది వక్ఫ్ ప్రాపర్టీ కాదు. అధ్యక్ష, అతను నా పేరు ఎత్తాడు. నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి. అది 200 మంది రైతులకు చెందిన భూమి.

Mr. Speaker:-(addressing Sri N. Narsimha Reddy) He has no mentioned any name. Take your seat. This is zero hour.

Sri Asaduddin Owaisi:- I will give you both the letters written by the Secretary, Wakf Board. The people who are residing there are the illegal incroachers of the wakf property. We will not tolerate. Our M.I.M. Party will stage a demonstration at the site of illegal occupation of wakf properties.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్ష, అది వక్ఫ్ ప్రాపర్టీ కాదు. గత 100 సంవత్సరాలుగా 200 మంది రైతుల స్వాధీనంలో వుంది. గజెట్‌లో కూడా లేదు. గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయం కరెక్టు కాదు.

Mr. Speaker:- That is the stand taken by him (addressing Sri Asaduddin Owaisi), and this is your stand. Please resume your seat.

Sri Basheeruddin Babu Khan:- Speaker Sir, The question of the Secretary, Wakf Board having been served stricutres by the High Court will be examined. We will see that what action

the Government can take. The other matter raised by the Hon'ble Member is regarding the writing of contradictory letters by the Secretary, Wakf Board. This will also be examined.

The Government has already initiated action to reconsile the wakf records with that of revenue records. In some cases the wakf records were published in the gazette on the other side the revenue people did not have entries in their records. The Government has already issued orders to reconsile these two so that there would be no dispute between these two departments.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట):–అధ్యక్షా, తమ ద్వారా రెవిన్యూ మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను· హైదరాబాదు సిటీలోని చార్మినార్ నియోజకవర్గంలో వున్న అత్తాపూర్ విలేజ్‌లో ఒక ఎకరం పైచిలుకు గవర్నమెంట్ ల్యాండ్ వుంది· దాన్ని కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ వారు ఆక్వయిర్ చేసి గార్డెన్ వేయాలనుకున్నారు· కానీ ల్యాండ్ గ్రాబర్స్ ఆ ల్యాండ్‌ను గ్రాబ్ చేశారు· ఆ ల్యాండ్ విలువ కోటి రూపాయలకు పైగా వుంటుంది· మాదన్నపేటలో కూడా యిదేవిధంగా ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతోంది· నేను ఎన్నోసార్లు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను· లెటర్స్ కూడా వ్రాశాను· అత్తాపూర్ విలేజ్‌లో ల్యాండ్ గ్రాబర్స్‌కు లోకల్ పోలీసు సపోర్టు, పొలిటికల్ సపోర్టు కూడా వుంది· సోషల్ వర్కర్స్ ముందుకు వస్తే పోలీసులు హెరాస్ చేసి అరెస్టు చేస్తున్నారు· సిటీ నాశనం అవుతోంది· ఆ ల్యాండ్‌లో హాస్పిటల్ కట్టాలనే ప్రపోజల్ కూడా వుంది· కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ వారు ఆక్వయిర్ చేసిన భూమిని ల్యాండ్ గ్రాబర్స్ గ్రాబ్ చేస్తున్నందున, ఎంక్వయిరీ చేయించవలసిందిగా రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను· తగు చర్యలు తీస్కుని ప్రభుత్వ భూమిని కాపాడండి· డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ కొరకు చర్యలు తీసుకుంటే మంచిది·

శ్రీ అసదుద్దీన్ ఓవైసి:– నందిమూసాగూడా విషయం కూడా చెప్పమనండి·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– రెవిన్యూ శాఖ మంత్రి: అధ్యక్షా, అత్తాపూర్ విలేజ్‌లో హాస్పిటల్ పర్పస్ కోసం కేటాయించిన ల్యాండ్‌ను గ్రాబ్ చేసిన విషయంలో యిమీడియేట్‌గా ఎంక్వయిరీ చేయిస్తాను· నందిమూసాగూడా విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరంగా చర్య తీసుకోవడం జరుగుతుంది·

10·20 ఉ· శ్రీ వై· కిష్టారెడ్డి (కల్వకుర్తి):– అధ్యక్షా, రాష్ట్రంలో లో వోల్టేజ్, హైవోల్టేజ్ సమస్యలతో బాధపడుతున్న రైతాంగానికి మేలు చేయాలనే సహృదయంతో – "ఓ·వై·బీ" పథకాన్ని ప్రారంభించినందుకు ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను·

మహబుబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో రైతులు ఈ పథకం క్రింద 111 ట్రాన్స్‌ఫార్మర్లకు డబ్బులు కట్టడం జరిగింది. అందుకు కావలసిన 25 శాతం మెటీరియల్ బోర్డు వాళ్లు ఇవ్వకపోవడం వల్ల మార్చి, 13వ తేదీన రైతులందరూ విద్యుత్‌సౌధ దగ్గరకు వచ్చి, బోర్డు ఛైర్మన్‌కు ఒక వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆ తరువాత మండల స్థాయిలో జరిగిన సమావేశాల్లోనూ, జిల్లా సమీక్ష సమావేశాల్లోనూ ఈ విషయం గురించి ప్రస్తావించి, రైతులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధులతోనూ, అధికారులతోనూ మనవి చేసుకోవడం జరిగింది. మొన్న 14వ తేదీన కూడ రైతు ప్రతినిధి వర్గం ఒకటి ముఖ్యమంత్రిగారిని స్వయంగా కలిసి ట్రాన్స్‌ఫార్మర్లకు కావలసిన మేటీరియల్ ఇప్పించి, ట్రాన్స్‌ఫార్మర్లను ఉపయోగంలోకి తేసుకొని రావలసిందిగా మనవి చేసుకోవడం జరిగింది.

అదే విధంగా నా నియోజకవర్గంలో 33/11 నుండి 11 కె.వి. సబ్–స్టేషన్స్‌కు ఇంటర్ లింక్ కనెక్షన్ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఆ పనులు ఇప్పటివరకు కేవలం 70 శాతం మాత్రమే పూర్తి కావడం వల్ల, రెండు సబ్–స్టేషన్లు ప్రారంభించినా కూడ, సబ్–స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఏ మాత్రం విద్యుత్ సరఫరా కావడం లేదు. ఇప్పటికే ఒక ఖరీఫ్ సీజను, రబీ సీజన్లు అయిపోయాయి, మళ్లీ రబీ సీజను వస్తున్నది. కనీసం ఈ రబీ సీజనులో అయినా కావలసిన మెటీరియల్ ఇప్పించి, రైతులను ఆదుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, అదే విధంగా ఇంటర్ లింక్ కనెక్షన్స్ త్వరగా పూర్తి అయేటట్లు చర్యలు తేసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది వాస్తవమే. మెటీరియల్ లేని మాట వాస్తవమే. గత సంవత్సరం రైతులను లో–వోల్టేజ్ సమస్య బారినుండి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రిగారు 14 వేల ట్రాన్స్‌ఫార్మర్లను ఇవ్వడం జరిగింది. అయితే కండక్టరు విషయంలో కొంత షార్టేజ్ ఉంది. సభ్యులు చెప్పిన విషయాన్ని నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తేసుకొని వెళ్లతాను. తరువాత సభ్యులు అడిగినట్లు ఇంటర్ లింక్ కనెక్షన్స్ గురించి నేను బోర్డు ఛైర్మన్‌తో మాట్లాడి పూర్తి చేయిస్తాను.

శ్రీ వై. కిష్టారెడ్డి:– జిల్లా రైతాంగం అంతా బాధపడుతున్నది. కనీసం ఈ రబీ పంటను అయినా కాపాడుకోవడానికి, రబీ సీజనలోపల మెటీరియల్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

సభా కార్యక్రమము:

(1) వడ్డి వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చుట గురించి.

శ్రీ వడ్డి వీరభద్రరావు (కడియం):- యావదాంధ్ర దేశానికి సంబంధించిన ఒక విషయాన్ని ప్రస్తావనకు తీసుకొనిరావడం జరుగుతున్నది అధ్యక్షా గోదావరి జిలాల్లో 100కి 70 శాతం నీరు వృధాగా సముద్రంలోకి పోతున్నది. దానిని అరికట్టేందుకుగాను పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడ బాల శ్రద్ధగా ఉన్న విషయం మీకు తెలుసు. ఈ సందర్భంలో పోయిన జనవరి 1వ తేదీన 207 మంది గౌరవ శాసనసభ్యుల సంతకాలతో రెండు వేల కిలోమీటర్లు నేను సైకిల్ తొక్కుకుంటూ ఆనాటి ప్రధానమంత్రికి, కేంద్రంలోని ఇతర అధికారులకు ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అట్లాగే మొన్న ఆగష్టు 15వ తేదీన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలనే కోరికతో, ధవళేశ్వరం వద్ద వృధాగా సముద్రంలోకి పోతున్నటువంటి నీటిని రెండు వెండి పాత్రలలో తీసుకొని, అక్కడ నుండి 600 కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ ఇక్కడకు వచ్చాను. ఆ రెండు పాత్రల్లో ఒక దానిని తమరి అనుమతితో ఇక్కడ ముఖ్యమంత్రిగారికి ఇవ్వాలనే దృఢసంకల్పంతో ఉన్నాను. అదే విధంగా రెండవ పాత్రను మోటార్ సైకిల్ మీద ఢిల్లీకివెళ్ళి అక్కడ ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నాను. తమరు పర్మిషన్ ఇస్తే, ఒక పాత్రను ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరుగుతుంది.

పోలవరం ప్రాజెక్టు ఎంతైనా అవసరం. 7016 కోట్ల రూ.లు ఖర్చు అవుతుందని ఈ రోజున చెపుతున్నారు. అయినా దాని వల్ల 8 లక్షల 50 వేల ఎకరాలు, రెండు పంటలు కలుపుకొని, అయకట్టులోకి వస్తుంది. అట్లాగే ఈ ప్రాజెక్టు వల్ల 720 మెగావాట్ల కరెంట్ అదా అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు అయిదు జిల్లాలకు సంబంధించినది. కాబట్టి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేయాలని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను. రోడ్ల నిర్మాణం కోసం, ఇతర కార్యక్రమాల కోసం మనం వరల్డ్ బ్యాంక్ నుండి జపాన్ నుండి డబ్బు తీసుకొంటున్నాం. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కూడ అదే విధంగా మీరు ఆర్థిక సహాయం తీసుకొని, నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మధ్యనే మేజర్ ఇరిగేషన్ మీనిస్టర్ కోడెల శివప్రసాదరావుగారిని కూడ గోదావరి నది దగ్గరకు తీసుకొని వెళ్ళి చూపించడం జరిగింది. కాబట్టి తమరు పర్మిషన్ ఇస్తే, ఆ నదీ జలాలున్న పాత్రను ముఖ్యమంత్రిగారికి ఇస్తాను. దానిని రేపు రాబోయే రోజుల్లో పోలవరం మోడల్ హౌజ్‌లో పెట్టవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఒక నిమిషం ఫోటోగ్రాఫర్లను తమరు అనుమతించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, సభ్యునియొక్క పట్టుదలకు మనం ఏ మాత్రం అనుమానం పడవలసిన అవసరం లేదు. వారికి అభినందనలు తెలియచేయవలసిందే. నాకు కూడ తెలుసు, లాస్ట్ టైమ్ చాల మంది శాసనసభ్యుల సంతకాలతో, ఒక వినతిపత్రాన్ని

తీసుకొని, సి.ఎం. గారితో మాట్లాడి ఢిల్లీ వెళ్ళారు. ఆ రోజు రాజమండ్రి నుండి ఢిల్లీ వరకు స్పెషల్‌యాత్ర చేశారు. మళ్ళీ ఇప్పుడు కూడ రాజమండ్రి నుండి ఇక్కడ వరకు పాదయాత్ర చేసి వచ్చారు. మొన్న నేను ఇక్కడకు వస్తున్నప్పుడు, సూర్యాపేట ఆవతల వారు నడుచుకుంటూ రావడం చూశాను. చాల పట్టుదలతో వస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు కావాలనే దాంట్లో ఎవరికి భేదాభిప్రాయాలు లేవు. సత్వరంగా ఆ ప్రాజెక్టును ప్రారంభించేందుకు చంద్రబాబు నాయకత్వాన దానిని ఇంకా అడ్వాన్స్ చేయించగల్గితే we will be very happy. ఆయన ఇక్కడ నుండి ఢిల్లీ వెళ్లడానికి మరొక ప్రయత్నం చేస్తున్నారు. ఇండివిడ్యుయల్‌గా ప్రయత్నం చేసే దాంట్లో జనాల్ని చైతన్యవంతుల్ని చేయడంలో ఎవరి పద్ధతులు వారు అవలంభిస్తారు. 40 ఏళ్ల క్రితం పలాస నుండి మద్రాస్‌కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున రైతులు యాత్ర చేశారు. అట్లాగే వీరభద్రరావుగారు తన బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నారు. అందుకు వారికి అభినందనలు. కాని ఒక విజ్ఞప్తి చేస్తున్నాను – గతంలో ఇక్కడ రోశయ్యగారు ఉరితాళ్లు తీసుకొని వచ్చినపుడు చాల ఇబ్బందికరమైన చర్చ జరిగింది. Though, with good intention... ఈ హౌజ్‌లో వస్తువులను తీసుకొని వచ్చి, ప్రజెంట్ చేసే సాంప్రదాయం వద్దు. అవసరమయితే మేమందరూ ఆ జలాల పాత్రను ముఖ్యమంత్రిగారికి ఇచ్చే సమయంలో పాల్గొంటాం. సభ వెలుపల ఇవ్వడం మంచి సాంప్రదాయం. సభా సాంప్రదాయాల్ని అట్లాగే ఉంచుదాం. దయచేసి నా సజెషన్‌ను మంచి ఉద్దేశ్యంతో ఆలోచించాలని వీరభద్రరావుగారికి చెపుతున్నాను. I know him since so many years. సి.ఎం.గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను....I hope you will respond to it.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వీరభద్రరావుగారి కృషికి, పట్టుదలకు మేమందరూ అభినందిస్తున్నాం. ఈ సమస్య గురించి ఎన్నోళ్ళ నుండి రైతులు ఉద్యమిస్తున్న విషయం ముఖ్యమంత్రిగారికి కూడ తెలుసు. మన రాష్ట్రంలో కరువును పారద్రోలడానికి పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టులు చాల కీలకమైనవి. అయితే సభలో ఈ విధంగా ఏవైనా వస్తువుల్ని తీసుకొని వచ్చే సాంప్రదాయాన్ని ఒకమారు అనుమతిస్తే, రేపటి నుండి ఇక అదే పని జరుగుతూ, సభా కార్యక్రమాలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది. కాబట్టి సభ వెలుపల ఇచ్చినట్లయితే ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందని నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను.

10.30 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్ష, గౌరవ సభ్యులు శ్రీ వడ్డి వీరభద్రరావుగారు గోదావరి జలాలు వృధా కాకూడదని, ప్రతి బొట్టూ కూడా వాడుకోవాలని, పథకాలు వేసుకోవాలని ఆదుర్దాతో ఈ ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నం నిజంగా అభినందనీయం. వారు గతంలో ఒకసారి స్పెషలుపైన ఢిల్లీ వెళ్ళారు. మొన్న ఆగస్టు 15న నడుచుకుంటూ రాజమండ్రి నుంచి యిక్కడకు వచ్చారు. మళ్ళీ 3వ ప్రయత్నంగా

మోటరుసైకిలుపైన ఢిల్లీ వెళ్లి సాహసోపేతమైన ప్రయత్నం చేస్తున్నందుకు మా కాంగ్రెసు పార్టీ తరపున మనసారా అభినందిస్తున్నాము. వారికి ఆవేదన వుంది. శాసనసభ్యునిగా ఒక పక్క శాసనసభ జరుగుతున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ దృష్టికి తేవడానికి, కేంద్రప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రజల మద్దతు సంపాదించడానికి చేస్తున్న ప్రయత్నం మంచిది. వారు తెచ్చిన పవిత్రమైన గోదావరి జీలాలను సభలో ముఖ్యమంత్రిగారికి యివ్వాలని వారి ప్రయత్నం. కాని సభానిబంధనలు మీకు తెలియనివి కావు. మీరు నిర్ణయం తీసుకోండి. వారి సాహసానికి మరోసారి అభినందిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్ష, తోటి శాసనసభ్యులు శ్రీ వీరభద్రారావు గారు చేసిన సాహసోపేతమైన నిర్ణయానికి మా పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం. గతంలో రాజమండ్రి నుంచి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రిని, రాష్ట్రపతిని కలవడం, యిప్పుడు మీమ్మలను కలిసి గోదావరి జలాలను తెచ్చి, సముద్రంలో గోదావరి జలాలు వృధాగా పోకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కోరారు. అందుకు అన్ని పార్టీలవారూ కోరారు. వీరభద్రారావుగారు స్కైకిలు మోటరుపైన యాత్ర సందర్భంగా మా సభ్యులందరకూ కూడా ఇన్విటేషన్లు పంపించారు. వారి ప్రయత్నాలను ప్రోత్సహించవలసిన అవసరం వుంది. ప్రజల మనిషిగా, ప్రజాప్రతినిధిగా వారి ప్రయత్నాలను అభినందిస్తూ, వారు ఫోటోగ్రాఫర్లను అనుమతించాలని ఆంకాక్ష వెలిబుచ్చారు, అదీ మాత్రం బాగుండదేమోనని భావిస్తూ, మీ ఛాంబరులో గాని, ముఖ్యమంత్రిగారి ఛాంబరులో గాని ఏర్పాటు చేస్తే మేము కూడా వస్తామని తెలియజేస్తున్నాం సార్.

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):- అధ్యక్ష, వారిని అభినందిస్తూనే ఒక సూచన. ఇది చాలా వ్యయంతో కూడుకున్న ప్రాజెక్టు. భాక్రానంగల్ వంటి ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా డిక్లేరు చేయాలన్నట్లే, చాలా ఉపయోగకరమైన ఈ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వం టేకప్ చేయాల్సిన అవసరం వుందని, దానిలో జతపరచి, ఈ హౌస్ ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- I have a suggestion. Since all the Members would like to participate, let us have the programme in the Committee Hall. Let it be in your presence and the Hon'ble Chief Minister.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, వీరభద్రావుగారు ఈరోజే కాదు చాలా రోజుల నుంచి, ఒక్క మాటలో చెప్పాలంటే, భగీరథ ప్రయత్నం కొనసాగిస్తూనే వున్నారు. పోలవరం ప్రాజెక్టు గురించి ఎప్పటినుంచో డిస్కషన్ జరుగుతూ వుంది. పోలవరం వస్తే

సభా కార్యక్రమము: (1) వడ్డి వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు గురించి ప్రభుత్వం దృష్టికి తేసుకొనివచ్చిన గురించి.

వెస్టుగ్, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా డెల్టాలకు తేసుకోవచ్చునని మనం ఆలోచిస్తున్నాం. ఈ ప్రాజెక్టు టేకప్ చేయాలంటే, పాత ఎస్టిమేటు ప్రకారం రూ. 5 వేల కోట్లు అయితే, రివైజ్డు ఎస్టిమేటు రూ. 10 వేల కోట్లు వచ్చినా ఆశ్చర్యం లేదు. మనసభ్యులందరికీ తెలుసు, మనకు నేటు గోదావరిలో వున్నాయి. ఈరోజు మనకు ఎలోకేట్ చేసిన నీరు 800 టి.ఎం.సి. ఇందులో సముద్రానికి పోతున్నా మనం వాడుకోలేక పోతున్నాం. ఇదే కాక కొన్ని వేల టి.ఎం.సిల. వాటర్ సముద్రంలోకి వృధాగా పోతోంది. గోదావరిపై వుండే ప్రాజెక్టులన్నీ ఎక్కువ డబ్బులు అవసరమయ్యేవి, లో-ఏరియాలలో వుండేవి కావడం వంటి సమస్యలు కొన్ని వున్నాయి. అయితే ఎప్పటికైనా ఆంధ్ర రాష్ట్రానికి మోక్షం గోదావరి నీళ్లనని మీకు తెలియజేసుకుంటున్నాను. దీని పైన యిచ్చంపల్లి, పోలవరం, లిఫ్టు ఇరిగేషను ఎంత త్వరగా కట్టగలిగితే అంత మంచిది. అయితే ఈ ప్రాజెక్టు వస్తే, ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ ప్రాజెక్టుకు గాని సెంట్రల్ గవర్నమెంటు క్లియరెన్సు యిచ్చిన రోజున 35 టి.ఎం.సి వాటర్ కృష్ణా నదిలో కర్ణాటక గవర్నమెంటు తేసుకునే అవకాశం వుంది. అంటే పూర్తయ్యేక కాదు. మనకు శాంక్షను చేసిన తేదీ నుంచి. ఇది ఏ పదేళ్లో 20 ఏళ్లో పట్టవచ్చు. శాంక్షను చేస్తే 35 టి.ఎం.సి కృష్ణా నదిలో వారు తీసుకోవచ్చునని బచావత్ అవార్డులో వుంది. ఇది ఆలోచించాల్సివుంది. ఈరోజు చాలామంది సభ్యులు చెబుతున్నారు. చాలా రాష్ట్రాలు త్వరగా కంప్లీట్ చేస్తున్నాయి. 1976లో బచావత్ అవార్డు కృష్ణానదిలో మనకు రెట్టింపులుగా యిచ్చిన షేరులో 50 టి.ఎం.సిలో 33 టి.ఎం.సి శ్రీశైలం ఎవాపరేషనులో పోతే, 17 టి.ఎం.సి. మనకు జూరాల ప్రాజెక్టుకు యివ్వడం జరిగింది. అది మనం కంప్లీట్ చేసుకునే పరిస్థితిలో లేము. రూ. 250 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాము. అది కంప్లీట్ చేయాలంటే యింకా రూ. 300 కోట్లు కావాలి. 2000వ సంవత్సరం వస్తోంది. శేషగిరిరావుగారు చెప్పినట్లు నాకు అభ్యంతరం లేదు, మనందరం కలిసి పోలవరం ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా తేసుకోడానికి తీర్మానం పాస్ చేయడానికి సిద్ధంగా వున్నాం. ఇచ్చంపల్లికూడా వుంది. మనం ఆలోచించుకోవాలని అంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ప్రధానమంత్రిగా వున్నపుడు కాలేదని, వెంకటరెడ్డిగారు బాధపడుతున్నారేమో.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రతిదానికీ మిత్రపక్షాలు యిట్టా అంటే ఎట్టా? మిత్ర పక్షాల వారు కలిసుంటే మాకూ సంతోషమే. కాని మమ్మల్ని ప్రతిదానికీ అంటే మేము బవాబు చెప్పాల్సి వస్తుంది. ఇది మంచి సంప్రదాయం కాదు. రాఘవరెడ్డిగారు 30 సంవత్సరాల అనుభవం వున్న వ్యక్తి. వారికిది ధర్మం కాదు. ముఖ్యమంత్రిగారు చాలా కరెక్టుగా చెప్పారు. బచావత్ అవార్డులో కర్ణాటక ప్రభుత్వం వాదన ఏమిటంటే, You take water from Godavari. You give us water from Krishna.

That is the contention of the Karnata[illegible]ent. In Bachawat Award, Bachawat did not accept this proposal, but agreed to review after 2000 years about diversion of water. అందువల్ల ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా పోలవరం గురించి ఆలోచించాలి. పిన్నప్పుడు నేను చదువుకున్నాను, ఎస్.ఎస్.ఎల్.సిలో, ఈ ప్రాజెక్టు రావాల్సిన అవసరం గురించి. దానికి ఎవరూ వ్యతిరేకంగా లేరు. అన్ని పార్టీల వారికీ కొరిక వుంది. సాధ్యమైనంత నీరు ఎక్స్‌పాయిట్ చేసుకోవాల్సిన అవసరం వుంది. కృష్ణా డిస్‌ప్యూట్ వుంది. From there, you divert water from Godavari to Krishna. It is a good argument of thinking. Let us think twice before we get a resolution passed in this regard. That is my only request. Nobody will oppose the construction of Polavaram and Itchampalli projects which are very much essential for survival of our State.

10.40 ఉ. శ్రీ ఎం. శేషగిరి రావు:- ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నదీ. రాష్ట్రం భరించలేని ప్రాజెక్టు కాబట్టి నేషనల్ ప్రాజెక్టుగా కావాలని కోరుకోవడంలో తప్పు లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-- అధ్యక్షా, ఈరోజు పోలవరం ప్రాజెక్టు కావాలి. దానిని సాధించుకోవాలంటే వెంకటరెడ్డిగారు చెప్పినట్లు నేషనల్ ప్రాజెక్టు క్రింద అడగడంలో తప్పు లేదు. ఈ ప్రాజెక్టు క్లియర్ చేయాలంటే, క్లియేర్ చేసి 35 టి.ఎం.సి. కట్ చేసే ప్రమాదం ఉంది. మనం ప్రాజెక్టు కంప్లేట్ చేయలేము. మనకు వచ్చే నీరు వెళ్లిపోతుంది. కాబట్టి పోలవరం, ఇచ్చంపల్లి ఒక అప్రాప్రియేట్ లెవెల్‌లో టేకప్ చేస్తే బాగుంటుంది. ఏ రోజు అనేది మనం ఆలోచించాలి. ఈరోజు కాకపోతే మరొకరోజు ఆలోచించి డెసిషన్ తీసుకొందాము.

మిస్టర్ స్పీకర్:- వడ్డి వీరభద్రరావుగారు చేసిన ఎఫర్ట్‌ను ఎప్రిషియేట్ చేయాలి. వారితో పాటు ఒక 40 మంది రైతు ప్రతినిధులు కూడా డెలిగేట్స్‌గా రావడం జరిగింది. టీ బ్రేక్‌లో కమిటీ హాలు నెం. 1 లో వారిని కూడా అహ్వానించితే, చీఫ్ మినిస్టరుగారు ఈ ట్రాన్స్‌ఫర్ అఫ్ వాటర్ గురించి నాద్వారా వివరీకరిస్తారు. Let them also participate. Let them be taken by police support to the Committee Hall. They had also walked along with Sri Veerabhadra Rao. They will also share the pleasure.

(2) హైదరాబాద్ జిల్లా కలెక్టరుకు హైకోర్టు సింగిల్ బెంచి 2 మాసాలు శిక్ష విధింపుట గురించి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూరు):- అధ్యక్షా, రాజధాని నగరంలోని గగన్‌మహల్ ప్రాంతం, సర్వే నెం. 88 ని అర్బన్ సీలింగ్ యాక్ట్ క్రింద శ్రీ విజయ రెడ్డిగారు సరెండర్ చేశారు. అక్కడ ఆ భూమిని భూబకాసురులు ఈశ్వర రెడ్డిగారు, తదితరులు అక్రమించుకొనే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకొన్న అప్పటి హైదరాబాద్ కలక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యంగారు గుడిసెవాసులకు నివాసం కల్పించడానికి ప్రయత్నం చేశారు. దానిపైన వారు తీసుకొన్న చర్యలకు అనుకూలంగానే కోర్టు తీర్పు వచ్చింది. అయితే హైకోర్టు ఇంటెరం ఆర్డర్ ఉందని చెప్పి దానిని అతిక్రమించారని నిజాయితీ పరుడు, చట్టాలకు అనుకూలంగా పనిచేసి, ప్రజలకోసం త్యాగం చేసిన ఆ అధికారికి హైకోర్టు సింగిల్ బెంచ్ రెండు నెలలు శిక్ష విధించారు. ఇది ఎంతో ఆశ్చర్యకరం, దిగ్భ్రాంతికరమయిన చర్య కాబట్టి దీనిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. దీనిని వెంటనే కోర్టుకు అపీల్‌చేసి శిక్ష తొలగించేందుకు ప్రయత్నం చేయాలి. అందుకుగాను ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలి.

ఇక రెండవ విషయం మనవిచేస్తున్నాను. భూబకాసురులు వేలాది ఎకరాలు అక్రమిస్తున్నారు. రాజధానిలోను, మెదక్ జిల్లాలో కూడా ఇది జరుగుతోంది. 304 నిబంధనగా ఈ హౌస్‌లోకి రాబోతున్నది. ధైర్యం కల అధికారులు, నిజాయితీ కల అధికారులు చర్యలు తీసుకొంటుంటే వారిని హైకోర్టు ధిక్కారనేరం క్రింద శిక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో న్యాయమూర్తుల దోక్యం లేకుండా ఉండే విధంగా చూడవలసి ఉంది. నేను ప్రత్యేకంగా మనవి చేసేది ఏమిటంటే, ఈ విషయంలో అవసరమయిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది, చట్టం చేయవలసిన బాధ్యత కూడా ఉంది. ఇటువంటి కేసులలో కోర్టుకు పోయే అధికారం లేకుండా చట్టంలో ఒక సెక్షను పెట్టవలసిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి ఉంది. భూ అక్రమణదారులు కోట్లాది రూపాయల విలువైన భూములను అక్రమిస్తుంటే, నిజాయితీ గల కొందరు ప్రభుత్వాధికారులు ఉన్నప్పుడు వారిపైన ఏకేసు వచ్చినా ప్రభుత్వమే దానిని ఎదుర్కోవాలి. దీని గురించి ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకోవాలి. కాబట్టి దీనిని వెంటనే గమనించాలని ప్రత్యేకంగా ఈ ప్రభుత్వాన్ని కోరుతూ విరమించుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నిజాయితీ కల అధికారులు ఎంతో చిత్తశుద్ధితో పేదప్రజలకు ఉపయోగపడే విధంగానూ, ప్రభుత్వానికి లాభం కలిగేవిధంగానూ, కృషి చేసినప్పుడు వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈ సుబ్రహ్మణ్యం అనే ఆఫీసరు దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ల్యాండ్‌గ్రాబర్స్ బారినుండి కాపాడడానికి ప్రయత్నం చేశారు. ఈ కేసులో ప్రభుత్వం సరైన విధంగా వాదించి రుజువుచేసి వారిని కోర్టుశిక్ష నుండి తప్పించవలసిన బాధ్యత ఉంది. అది

లేకపోవడం వలన నిజాయితీ పరుడయిన అధికారికి శిక్ష పడింది. ఇటువంటి సందర్భంలో ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా ఇటువంటి సందర్భాలలో శిక్ష పడితే, నిజాయితీగా పనిచేసే అధికారులు బాగా హర్ట్ అయ్యే అవకాశం ఉంది. ఏదో మనకు ఎందుకు అనే పరిస్థితి వస్తుంది. ఈ విధంగా వుంటే అధికారులు నిజాయితీగా వ్యవహరిస్తారా? మనకు వ్యవస్థ పరిస్థితి తెలుసు. అది చెప్పాలంటే పెద్ద కథ అవుతుంది. ఇది ఎట్లా తయారయింది అంటే, మన దేశ దురదృష్టం, రాజకీయవేత్తలు, ఉద్యోగులు సమ్మేళనం అయి, వ్యవస్థను నానాటికీ దిగాజారుతున్న పరిస్థితిని అర్థం చేసుకొన్న తరువాత కూడా నిజాయితీ కల వారిని శిక్షించడం చాలా శోచనీయం. అటువంటి వారిలో ఒకరయిన సుబ్రహ్మణ్యంగారు ట్రాన్స్ఫర్ అయితే బాధ పడ్డాము. అటువంటి వారికి శిక్ష పడిందంటే చిత్తశుద్ధి కలవారికి, రాష్ట్ర ప్రజానీకానికి చాలా బాధగా వుంది. ఈ బాధ్యతను ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేసింది అనేది అర్థం చేసుకోలేకపోతున్నాము. ఇప్పుడయినా హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకొని దీనిపైన ప్రభుత్వం సరైన చర్య తీసుకోవాలి. ఇటువంటి తీర్పు భవిష్యత్తులో వచ్చినా, సీరియస్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారు అదేశాలు ఇవ్వాలి. ఒక బాధ్యతాయుతమయిన లాయర్‌ను నియమించాలి. అవసరం అయితే సుప్రీంకోర్టు నుండి అదేశం తీసుకువచ్చి అటువంటివారు బాధపడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని చెబుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, ఈ భూమి నా నియోజకవర్గములోన ముషీరాబాద్‌కు చెందింది. కలక్టరు సుబ్రహ్మణ్యంగారు నిజాయితీ కల అధికారి. వారు పనిచేసిన కాలంలో చాలా భూమిని అక్రమణ నుండి పట్టుకోవడమే కాకుండా పేదలకు చాలాకాలంగా పట్టాలు పెండింగ్‌లో వున్న కార్యక్రమాలు మరుకుగా సాగాయి. ఇక్కడి నాకంటే ముందు మాట్లాడిన ప్రతిపక్ష నాయకుల అభిప్రాయం వాస్తవం. అందులో ఈ భూమి సర్‌ప్లస్ ల్యాండ్. విజయరెడ్డిగారు దీనిని సరెండర్ చేశారు, సర్‌ప్లస్‌గా డిక్లేర్ చేశినారు అనేది చెప్పారు. దీనిపై వివరంగా లోతుగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలి. ఈ భూమి విషయంలో ఇప్పటికే చాలామంది ప్రైవేటు వ్యక్తులు రిజస్ట్రేషన్ చేసుకొని మోసపోయారు. ఆ డాక్యుమెంట్లు కూడా వారివద్ద వున్నాయి. వాళ్లు కోర్టును అశ్రయించడం జరిగింది. ఒకప్పక్క కలక్టరుగారు వాస్తవాలను తెలుసుకొని సెక్రటేరియట్ నెనుక వున్న కొంతమందిని, అక్కడికి షిఫ్ట్ చేయించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కలక్టరు ప్రయత్నంలో అనుమానం లేదు. పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. ఈ సుర్యకాలంలో కొంతమంది డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బు కట్టారు. ఎవరు ఈ పనికి పూనుకొన్నారో, రిజిస్ట్రేషన్ చేసినవారు ఎవరో, ఎవరికి ఇంత ధైర్యం వచ్చింది, ఏ రకంగా రిజిస్ట్రేషన్ అయింది, సబ్ రిజిస్ట్రార్ కండ్లు మూసుకొని రిజస్టర్ చేశారా అనేది పరిశీలన చేయాలి. అదేరకంగా ఈ ఐ.ఏ.ఎస్ అధికారి పేదలకు పనికివచ్చే పని చేస్తున్నారు, మరి అతనికి ఈరకంగా శిక్షపడడం మాకు కూడా బాధగా వుంది. అయన హైదరాబాద్ కలక్టరుగా ఇక్కడనుండి ట్రాన్స్ఫర్ అయితే పేదలు పెద్దఎత్తున ప్రభుత్వాన్ని

రిక్వెస్ట్ చేశారు. వారు వున్న కాలంలో పని మరుకుగా సాగింది. చాలాకాలం నుండి వున్నారని మరి వారిని ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసిందేమో తెలియదు. ఒక్కమాట మనవి చేస్తున్నాను. ఈ సీజాయితే పరుడయిన అఫీసర్‌కు శిక్షపడడం విచారకరం. ప్రభుత్వం దీనిని ఆపడానికి, వారిని కాపాడడానికి ప్రయత్నం చేయాలి. అయితే దీంట్లో న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఇది సున్నితమయిన సమస్య కాబట్టి దీనిని పరిష్కరించి, ఇటువంటి నీతి, నిజాయితీ కల అధికారులను కాపాడాలని కోరుతున్నాను.

10.50 ఉ. అందుచేత, నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాము. చాలా గందరగోళం జరిగింది. ఎంతో మంది భూబకాసురులున్నారు, ఈ హైదరాబాదు సిటీలో భూములకు సంబంధించి ఎన్నో జరుగుతున్నాయి. పక్షుల వద్దకు పాలన సందర్భంగా నేను సుబ్రహ్మణ్యంగారి దగ్గరకు వెళ్ళాను. 7,000 గజాల ప్రభుత్వ భూమిని ఆశోక్ నగర్ ప్రక్కన ఇంజనీర్స్ సిండికేట్ పేరుతో, కాలువను తక్కువ చేసి, లారీలతో మట్టి చేర్పించి, భూమిని ఆక్రమించుకుని ఉన్నారు. కలెక్టరుగారు ఈ విషయంపై వెంటనే స్పందించి ఆ భూమి పైన ప్రభుత్వ భూమి అని బోర్డులు పెడితే, వాటిని బలవంతంగా తొలగించారు.

గతంలో కూడా ముఖ్యమంత్రిగారు శాసన సభలో స్పష్టంగా చెబుతూ, దీనికి ఒక ప్రత్యేకమైన కమిటీని వేస్తూ, ఒక అనుభవజ్ఞుడైన వకీలును పెడుతూ, ఈ భూములను కాపాడతానని చెప్పారు. అందువల్ల హైదరాబాదు సిటీలో ఈ విధంగా పెద్ద మనుషులు ఆక్రమంగా ఇంజనీర్స్ సిండికేట్ పేరుతో భూములను ఆక్రమిస్తున్నారు. వారు మమ్మల్ని భయపడుతున్నారు. మా వెనుక మంత్రులున్నారని చెబుతున్నారు. గగన్ మహల్ ప్రక్కన, అశోక్‌నగర్ ప్రక్కన 7,000 గజాలు ఆక్రమించుకున్నారు. దానిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని, కలెక్టర్‌గారిని కాపాడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు కలెక్టరుగా సుబ్రహ్మణ్యంగారు వచ్చిన తరువాత అయినవేలాది మందికి ప్రభుత్వ భూముల పట్టాలను ఇవ్వడం జరిగింది. గత 30, 40 సంవత్సరాల నుంచి వారికి పట్టాలు ఇవ్వని పరిస్థితులలో తమకు సుబ్రహ్మణ్యంగారు పట్టాలు ఇవ్వడంవల్ల వేలాది మంది బడుగు వర్గాల వ్యక్తులు సంతోషించారనే విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఒక్కొక్క సారి ఒక్కో వివాదంవస్తూ ఉంటుంది. రెండు ఉదాహరణలు మనవి చేస్తాను. నేను ఎం.ఎల్.ఎ. అయిన తరువాత, ఫిల్మ్ నగర్‌కు 40 ఎకరాల భూమిని హాకింపేట గ్రామం దగ్గర క్వారీ క్రింది, హౌజ్ సైట్ క్రింద అలాట్‌మెంట్ చేసిన తరువాత, కొంత మంది తప్పుదారి పట్టించేసి, అప్పుడు రెవిన్యూ మంత్రి లేనపుడు ఫిల్మ్ నగర్ సొసైటీదే ఈ భూమీ అని చెప్పి, ఉన్న గుడిసెలను కూడా పీకింపేశారు. దాని విషయంలో నేను ఆనాడు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళాను, జనార్ధన్‌రెడ్డిగారు కూడా వెళ్ళారు. మమ్మల్ని జైలుకి పంపించారు. అయినా కూడా మాకు సుబ్రహ్మణ్యంగారి మీద వ్యతిరేకత లేదు. ఫిల్మ్ నగర్‌ను మేము ఎట్లా రక్షించుకున్నామో మీకు తెలుసు. ముఖ్యమంత్రిగారు పట్టాలు ఇవ్వమని చెప్పారు.

ఇంక రెండో విషయం, 15 సంవత్సరాల క్రితం సర్వే నెం. 330 క్రింద గుడిమల్కాపూర్ విలేజ్ దగ్గర, 24 ఎకరాల భూమిలో మూడున్నర ఎకరాల భూమిని సర్‌ప్లస్ ల్యాండ్ క్రింద డిక్లేర్ చేశారు. డిక్లేర్ చేసిన తరువాత అంబేద్కర్ నగర్ హరిజన సంఘం పేరుమీన పట్టాలకు అప్లయి చేసుకుంటే, 15 సంవత్సరాల ప్రభుత్వం కూడా పట్టాలు ఇవ్వమంటే కోర్టుకు వెళ్లడం జరిగింది. చివరికి కోర్టు ఈ భూమి సర్‌ప్లస్ ల్యాండ్ అయింది కాబట్టి పట్టాలు ఇవ్వమని తీర్పు చెప్పింది. కేసు నడిచే నడిచే, ఆఖరుకు ఒకటిన్నర ఎకరాల భూమి బలహీన వర్గాల వారికి ఇచ్చినప్పుడు, వారు మళ్లీ కోర్టుకు వెళుతున్నారు. ఈ రకంగా సర్‌ప్లస్ ల్యాండ్‌గా ప్రకటించబడి, పట్టాలు ఇచ్చిన తరువాత అవతలివారు కోర్టుకు వెళుతుంటారు. కాబట్టి సక్రమమైన రెవిన్యూ రికార్డులు ఉంటే, సర్‌ప్లస్ ల్యాండ్ పేద ప్రజలకు పంచడానికి అస్కారం ఉంటుంది. కాని కొన్ని రెవిన్యూ శాఖవారి రికార్డులలో అవకతవకలు జరిగాయి. లేకపోతే, వారు సరియైన సమయంలో అటెండ్ కాకపోవడంవల్లకాని, కోర్టుకు సరియైన రిపోర్టును ఇవ్వకపోవడంవల్ల కాని ఇన్ని ఇబ్బందులు జరుగుతున్నాయి.

సుబ్రహ్మణ్యంగారికి ఈ కేసులో శిక్ష వేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం ముందుకు వచ్చి నిజాయితీపరుడైన ఆయనను కాపాడవలసిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వ భూములను కాపాడుకోవలసిన అవసరం కూడా ఉంది. రెవిన్యూలో నీతి నిజాయితీ పరులైన ఆఫీసర్స్‌ను చేటికే మాటికే మార్చకూడదు. ప్రభుత్వ భూములను కాపాడడానికి ప్రభుత్వంముందుకు వచ్చి సరియైన చర్యలు తీసుకోవాలి. సుబ్రహ్మణ్యంగారిని ఏ రకంగా రక్షిస్తారనే విషయంపై స్పందించి వెంటనే చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సర్, సుబ్రహ్మణ్యంగారు హైదరాబాదు కలెక్టర్‌గా ఉన్నప్పుడు చాలా బాగా పని చేశారనేది అందరికి తెలిసిన అంశం. పేద వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సి.ఎం.గారు పట్టుదలగా ఉన్నపుడు డెడికేటెడ్ ఆఫీసర్స్‌ను కూడా రక్షించవలసిన అవసరం ఉన్నది. అటువంటి డెడికేటెడ్ ఆఫీసర్స్‌లో సుబ్రహ్మణ్యంగారు కూడా ఒకరని నా అభిప్రాయం. కోదండరెడ్డిగారు చాలా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. విఠల్ రెడ్డిగారు భూబకాసురులు ఎంత పెద్ద ఎత్తున హైదరాబాదు సరౌండింగ్స్‌లో భూములను ఆక్రమించుకుంటున్నది చెప్పారు. ఇద్దరు బ్రదర్స్, విజయరెడ్డి, విశ్వేశ్వరరెడ్డిలలో ఒకాయన, పేద వారికి భూములను ఇస్తామని చెప్పి యు.ఎల్.సి. సంపాదించి అమ్ముకుపోయాడు. ఇంకొకాయన విజయరెడ్డిది సర్‌ప్లస్ ల్యాండ్. ఆ సర్‌ప్లస్ ల్యాండ్‌కు మొన్న కూడా పట్టాలు ఇచ్చారు. ఆగష్టు 3వ తారీఖున పట్టాలు ఇచ్చారు. పేదవారికి ఇచ్చిన పట్టాలను సేఫ్‌గార్డ్ చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోతే, ఆ పట్టాలు ప్రభుత్వం కలెక్టర్ ద్వారా ఇచ్చినపుడు, ఆ కలెక్టర్‌ను సేవ్ చేసే పరిస్థితి లేకపోతే, ఈ అసెంబ్లీని కూడా ఎవరికైన అమ్మెయ్యవచ్చు. మన మీద కూడా కేసులు పెట్టి అరెస్టు చేసే పరిస్థితి

ఉంటుంది. No safety for us. ఇద్దరు బ్రదర్స్ మధ్య ఓవర్‌ల్యాప్ అయిన సర్వే నెంబరు వ్యవహారం కూడా ఉంది. నేను కోరేది ఒకటే, సుబ్రహ్మణ్యంగారినీ రక్షించాలి. అందుకు అప్పీలుకు పోవాలి. He must be protected. మేము అపోజిషన్‌లో ఉన్న వాళ్ళం కాని, బెనిఫిట్ పెంచేస్ వారు కాని, కోరేది ఇదే. భవిష్యత్తులో కూడా ఇటువంటిది పునరావృతం కాకుండా చూడాలి. ఎందుకంటే, ఇటువంటివి ఒకసారి జరిగితే, చిత్తశుద్ధితో నిజాయితీతో పనిచేసేవారు, ప్రభుత్వంలో పనిచేయడానికి ఇష్టపడరు. మీ కార్యక్రమాలకు చాలా అటంకాలు వస్తాయి. Come, what may ..... అందుచేత ఇటువంటి ఆఫీసర్స్‌ను సేవ్ చేయడంతోపాటు మీరు ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చాలి. సి.ఎం.గారు ఇంటర్‌వీన్ అయితే మంచిదనే అభిప్రాయంతో ఉన్నాను.

Sri Gade Venkata Reddy:- I am not going into the details. Let me say a few words. బేసిక్‌గా మనకు కాన్‌స్టిట్యూషన్ ఎలా ందంటే, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జుడిషియరీ. జుడిషియరీ ఒక నిర్ణయం చేసింది. ey have given a judgement. It maybe our Government.He is an honest officer. We have to safeguard his interest. There is a provision in the judiciary. జుడిషియరీకు, లెజిస్లేచర్‌కు కాన్‌ఫ్లిక్ట్ వచ్చిందనే అభిప్రాయం ప్రజలకు కలుగజేయడం మంచిది కాదు. ఇంక రెండో విషయం, అందరూ చెబుతున్నారు ఒక మాట Ther is a provision in the judiciary. We have every right to discuss this issue but there should not be any conflict.

ప్రభుత్వంది తప్పు కావచ్చు, ఒప్పు కావచ్చు. మంచి చేయవచ్చు. చెడ్డ చేయవచ్చు. ఒక ప్రభుత్వ ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. అందరూ మంచివారే ఉండరు, అందరూ చెడ్డవారే ఉండరు. డిమాన్‌స్ట్రేషన్ కాని, ఏమైనా కాని.. It is my personal opinion. ప్రభుత్వం డిమాన్‌స్ట్రేషన్‌లకు లొంగి, ఒత్తిడులకు లొంగి, సమ్మెలకు లొంగి ట్రాన్స్‌ఫర్స్ క్యాన్సిల్ చేయడం అనేది మంచి సాంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను. దూరదృష్టితో ఆలోచించి ఈ విషయాన్ని పరిష్కరించవలసి ఉంది. ఏ పరిస్థితులలో కోర్టు ఇంటర్‌ఫియర్ అయి కన్‌టెంప్ట్ ఇచ్చిందో కున్ణాంగా అలోచించి అపీల్ చేయండి, ప్రొవిజన్ ఉంది. దీనిని హోల్‌హార్టెడ్‌గా కండెమ్ చేసి, జుడిషియరీని కండెం చేసి, తప్పుడు బడ్జ్‌మెంట్ ఇచ్చారు అనేమాట అనడం మంచిది కాదు. అందుచేత నేను మనవిచేసేదేమిటంటే... జుడిషియరీ ప్రతిదాంట్లోనూ ఇంటర్‌ఫియర్ అవుతోంది. ట్రాన్స్‌ఫర్స్‌లో ఇంటర్‌ఫియర్ అవుతున్నది. వారే పరిపాలన నిర్వహిస్తున్నారు; డైరక్షన్స్ ఇస్తున్నారు. That is a different issue. We can discuss later on. We have got every right. In this case I request the Government to safeguard the interest of Sri Subrahmanyam keeping in view the decision of the judiciary. I request you to take a proper decision in the matter.

11.00 ఉ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, మనందరి మనస్సులలో సందేహాలు ఉన్నప్పటికి ఖచ్చితంగా గుర్తించాల్సిన అంశం ఏమంటే ప్రజా తంత్రములో జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ మధ్య ఉండేటటువంటి సమతూకమైన సంబంధానికి విఘాతం కలిగే విధంగా ఎవరమూ చర్యలు తీసుకోకూడదు అనేది సిద్ధాంతము, సూత్రము, ఆచారము. మనమైనా, ఎగ్జిక్యూటివ్ అయినా, జుడిషియరీ అయినా ఎప్పుడైనా, ఏదైనా అవగాహనాలోపం వల్ల విషయం స్పష్టముగా లేకపోవడం వలన ఎవరైనా అతిక్రమించినట్లయితే, అలా కనిపిస్తే తక్షణమే సరి దిద్దుకోవడానికి రాజ్యాంగములో మార్గాలు ఉన్నాయి. అప్పీళ్లు ఉన్నాయి. మన మందరము ఏక కంఠముతో చెపుతున్నప్పుడు సుబ్రహ్మణ్యంగారు కానీ, ఎం.ఆర్.ఓ.గాని మీరు, ప్రభుత్వం నిర్ణయించిన విధానాన్ని అమలుపరచడంలో, బడుగు వర్గాల వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చే సందర్భంలో విధ్యుక్త ధర్మ నిర్వహణలో చర్యలు చేశారు. అందులో స్వార్థం లేదు. ఎవరినో కించపరచాలని, జడ్జి యొక్క అభిప్రాయాన్ని, నిర్ణయాన్ని కించపరచాలన్న భావం ఏ మాత్రం లేదు. అటువంటి సదుద్దేశ్యంతో చిత్తశుద్ధితో సామాజిక బాధ్యతను నిర్వహించినందున కలెక్టర్‌గారిని, ఎం.ఆర్.ఓ.ని తప్పుపట్టారు. వారి అభిప్రాయం వారికి ఉండవచ్చు. ఏమైనప్పటికీ జుడిషియరీ యొక్క నిర్ణయంపట్ల ఏమాత్రం అభ్యంతరముగా గానీ, అభియోగం గాని లేకుండానే తిరిగి జుడిషియరీ ద్వారా మనకున్న పద్ధతులన్నీ ఉపయోగించుదాము. ఈ కృమా దృష్టితో వాస్తవాలను గుర్తెరిగి సుబ్రహ్మణ్యంగారిపైన, . వారి సిబ్బందిపైన ఏలాంటి క్రేసిడ లేకుండా వారికి పూర్తిగా విమోచనం చేయాలనే మా అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని గౌరవ జుడీషియరీ కూడా గౌరవించాలనీ, శాసనసభ, మనందరి అభిప్రాయంగా భావించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, గౌరవసభ్యులందరూ సుబ్రహ్మణ్యం గారి గురించి ఈ కేసు గురించి అన్ని వివరాలు చెప్పారు. శ్రీ కోదండరెడ్డిగారు చెప్పినట్లు, ఆయన హైదరాబాద్‌లో ల్యాండ్ గ్రాబర్స్ ఆటలు కట్టించి అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. ప్రభుత్వం పేద వారికి హౌస్ సైట్స్ పట్టాలు, వారు ఉండే ల్యాండ్ వారికే ఇవ్వమని చెప్పినప్పుడు యుద్ధ ప్రాతిపదికపై ఆయన ఒక టైం హోగ్రాం పెట్టుకొని దాదాపు 30 వేల పట్టాలు కరప్షన్‌కి ఆస్కారం లేకుండా ఇప్పించిన వ్యక్తి ఆయన అని తెలియజేస్తున్నాను. కొన్నికొన్ని కాన్‌ట్రవర్షియల్ డీల్స్ వచ్చినప్పుడు, పెద్ద పెద్ద వారు ఇంటర్‌ఫియర్ అయినప్పుడు ఆయన ఏమాత్రం భయపడకుండా వారిని ఎదిరించి, ఎవరు చెప్పినా వినకుండా న్యాయం చేశారని మీకు తెలియజేస్తున్నాను. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు దాదాపు అయిదు వేల మంది ప్రజలు నా ఇంటి ముందుకు వచ్చి ట్రాన్స్‌ఫర్ చేయవద్దని నన్ను కోరడం జరిగింది. శ్రీ సుబ్రహ్మణ్యంగారు నా దగ్గరకు వచ్చి నాకు ఈ డీల్స్‌లో పని తక్కువగా ఉంది అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా చేయలేకపోతున్నాను ట్రాన్స్‌ఫర్ చేయమని కోరడం జరిగింది. ఒక వేళ ట్రాన్స్‌ఫర్ ఇవ్వలేకపోతే నేను ముస్సోరీలో ట్రైనింగ్ కాలేజీకి వెళ్లాలనుకొంటున్నానని చెప్పగా అప్పుడు ఇంకో మంచి పేస్ ఇస్తున్నానని చెప్పి ఆయనను ఈస్ట్ గోదావరి కలెక్టర్‌గా బదిలీ చేయడం జరిగింది. అయితే ఆ రోజు ప్రజలకు ఇవన్నీ తెలియక పోవచ్చు. అందుకనే వచ్చి నా దగ్గర చెప్పడం జరిగింది. నిజాయితీగా సమర్థవంతముగా పనిచేస్తే ప్రజలు

స్పందించడం జరుగుతుంది. ప్రజలు సహకరిస్తారు, ఆశీర్వదిస్తారు. శ్రీ సుబ్రహ్మణ్యం గారి ఇస్యూనే ఒక తార్కాణమని తెలియజేస్తున్నాను. ఏదేమైనప్పటికి నిన్న జరిగిన సంఘటన వల్ల మనందరికి బాధ కల్గుతోంది. నిన్న సాయంత్రం ఆ విషయం తెలుసుకొని చాలా సర్ప్రైజ్ అయినాను. విశ్వేశ్వరరెడ్డి, విజయరెడ్డి అనే ఇద్దరు సోదరులకు సంబంధించి సర్వే నెం. 88, గగన్‌మహల్ గ్రామం, ముషీరాబాద్ మండలంలో ఈ ల్యాండ్ ఉంది. అంతకు ముందు ఈ భూమిలో ఇద్దరు సోదరులకే కలిపి రెండు వేల స్క్వేర్ మీటర్ల ల్యాండ్ వస్తుంది. విశ్వేశ్వర రెడ్డి వేకర్ సెక్షన్స్‌కి హౌసెస్ కట్టిస్తానని చెప్పి పర్మిషన్ తెచ్చుకొని వేరే వారికి అమ్మారని మన సమాచారం ప్రకారం ఉంది. అదేరకంగా విజయరెడ్డి మాత్రం 2 వేల స్క్వేర్ మీటర్లు మన ప్రభుత్వంకి ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. ఈ రెండు ఓవర్‌ల్యాప్ అయినాయి. ఒక ల్యాండ్‌లో రెండు వేల మీటర్లు ఆ ప్రక్కనే కొంచెం వస్తుందనీ, ఈ ప్రక్కన కొంచెం వస్తుందని ఈయన ఇయర్‌మార్క్ చేసుకోవడం జరిగింది. గవర్నమెంటుకి ఏద్నెతే ల్యాండ్ ఇచ్చారో ఆ ల్యాండ్ యిమ్మీడియట్‌గా ఒకటవ తేదీ, జూన్ నెలలో వేద వారికి పట్టాలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ చర్యలు ఈయన తీసుకొన్నారు. ఎవర్నెతే ఎఫెక్ట్ అయినారో వారు కోర్టుకి వెళ్ళారు. స్టాటస్‌కో తెచ్చుకొన్నారు. అనంతరం 3.8.1995న గవర్నమెంట్ సర్‌ప్లస్ ల్యాండ్ అన్న ఉద్దేశ్యంతో ఈ ల్యాండ్ పట్టాలు ఇవ్వడం జరిగింది. ఏద్నెతే ఓవర్ ల్యాప్ అయ్యిందో యు.ఎల్.సి. ప్రకారం ఈయనకు వచ్చిన దానిపైన ఈయన యాక్షన్ తీసుకొన్నారు. కోర్టు మాత్రం ఓవర్ ల్యాప్ అయిన ల్యాండ్ పైన మీరు ఇచ్చారు, ఆ ల్యాండ్ అంతా విశ్వేశ్వరరెడ్డికి చెందుతుంది, ఆ విధంగా స్టాటస్‌కో మేన్‌టేన్ చేయలేదు అని తప్పు పట్టి కన్‌టెంట్ క్రింద రెండు నెలల కస్టడీక్షన్ ఇచ్చారు. ఏదేమైనప్పటికి నేను ఇప్పుడే అడీషనల్ అడ్వకేట్ జనరల్‌ని పిలిపించి మాట్లాడాను. ఇప్పుడే అప్పీల్ చేయమన్నాను. ఏవైతే ఆర్డర్స్ ఇచ్చారో అవి సస్పెండ్ చేస్తూ అదే మాదిరిగా అప్పీల్‌కి వెళ్ళి సీజాయితేగల ఆఫీసర్ని కాపాడుకోవడానికి అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకోనడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

(చప్పట్లు)

ఒక మంచి అధికారికి అన్యాయం జరుగకుండా న్యాయం జరుగుతుందన్న అశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను. అడీషనల్ అడ్వకేట్ జనరల్ ఇప్పటికే కోర్టుకి వెళ్ళారు. ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకొంటానని మరొక సారి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్ష, ఆశోక్‌నగర్‌లో 7 వేల గజాల ప్రభుత్వ భూమి ఉంది. ఇంజనీరింగ్ సిండికేట్ అసోసియేషన్ పేరుతో బిల్డింగ్స్ కట్టుకోవడానికి...

మిస్టర్ స్పీకర్:– ఇది వేరే ఇష్యూ.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అలాగే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ముషీరాబాద్ తదితర చోట్ల భూ ఆక్రమణలు జరుగుతున్నాయి. కాబట్టి ఈ విషయమ్మై ఒక హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించమని ముఖ్యమంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కోదండరెడ్డిగారు చెప్పినట్లు ఆశోక్‌నగర్ భూమి విషయమ్మై యాక్షన్ తీసుకొంటున్నాను. శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఉండగా ఈ భూముల విషయమ్మై రికార్డులను ఎస్కాబ్లిష్ చేయమని చెప్పాము. ఆ విధంగా అన్నీ కంప్యూటరైజేషన్ చేస్తున్నాము. మిగతావి వెరిఫై చేసి యాక్షన్ తీసుకొంటాము: గౌరవ సభ్యులు ఇంకా ఇటువంటి భూ ఆక్రమణల విషయం మా దృష్టికి తెస్తే వాటిపైన కూడా యాక్షన్ తీసుకోమని ఆదేశాలు ఇస్తాము. చర్యలు తీసుకొంటామనీ మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- టీ విరామం గురించి సభ 20 నిమిషాలు వాయిదా వేస్తున్నాను.

(సభ టీ. విరామం కొరకు 11.09 నీ. లకు వాయిదా వేయబడినది.)

11.30
ఉ.

(The House re-assembled at 11.34 a.m. after Tea break with Mr. Speaker in the Chair)

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు:

(1) రాష్ట్రంలో గ్రామ సేవకుల జీతాల పెంపుదలను గూర్చి.

రెవిన్యూ, సహాయ పునరావాస శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్):- ఆంధ్ర ప్రదేశ్ గ్రామ సేవకుల సంఘం, తెలంగాణా కావలకారులు (గ్రామ సేవిక సంఘం) కొన్ని డిమాండ్లతో తమ విన్నపాలను ప్రభుత్వానికి సమర్పించారు. ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న వారితో సమానంగా రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ సేవకుల జీతాలను పెంచాలనికూడ వారు అందులో కోరారు.

గ్రామ సేవకుల సంఘం సమర్పించిన విన్నపాలను ప్రభుత్వం పరిశీలించి, గ్రామ సేవకుల ఇబ్బందులను పరిశీలించడానికిగాను 16.7.93 తేదీ రెవిన్యూ (వి.ఏ) శాఖ ఎంఎస్.నెం. 646 జీ.ఓ.ల ఒక సంఘాన్ని ఏర్పాటుచేయడమయింది. ఈ సంఘం 26.3.94 తేదీన తమనివేదికను సమర్పించింది. సంఘంచేసిన సిఫారసుల ఆధారంగా ఈ క్రింద తెలియజేసిన ప్రయోజనాలను గ్రామ సేవకులకు వర్తింపజేయడమ్మైనది.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు: (1) రాష్ట్రంలో గ్రామ సేవకుల జీతాల పెంపుదలను గూర్చి.

1. గ్రామ సేవకులు తక్కువ జీతాలుపొందే ఉద్యోగులు అయినందువలన, రెవిన్యూ కార్యాలయాలలో స్టెటు వాచ్‌మెన్, అటెండరు డ్యూటీలను కేటాయించరాదని కలెక్టర్లకు అవసరమైన అదేశాలను జారీచేయడమైనది.

2. డిల్లాను ఒకయూనిటుగా పరిగనిస్తూ వారి అర్హతను బట్టి గ్రామ సేవకులతో అటెండరు భాళీలను భర్తీచేయడానికి 20 శాతం దామాషాను నిర్ణయిస్తూ ఉత్తర్వులను జారీ చెయడమయింది.

3. గ్రామ సెవకులు మరణించినపుడు వెంటనే అంత్యక్రియల నిమిత్తం రూ. 1000/-లు చెల్లించాలని ఉత్తరువులు జారీ చేయడమయింది.

4. మరణించిన గ్రామ సేవకుల సమీప బంధువులకు గ్రూపు ఇన్సూరెన్సు చెల్లించాలని ఉత్తరువులను జారీచేయడమయింది.

5. వారి అర్హతలను బట్టి ఎస్.సి; ఎస్.టి., బి.సి. ఆర్థిక సహాయ సంస్థల ద్వారా మార్జిన్‌మెక్కం/సబ్సిడీ సమకూరుస్తూ గ్రామ సేవకులకు స్కెకిలు అడ్వాన్సులను ఇవ్వవలసిందిగా ఉత్తరువులు జారీచేయడమయింది.

6. అర్హులైన గ్రామసేవకులను వి.ఏ.ఓ.లుగా నియమించడానికి ప్రాధాన్యత నివ్వవలసిందిగా ఉత్తరువులను జారీచేయడమయింది.

దరిమీలా, గ్రామ సేవకులకు నెలకు చెల్లిస్తున్న గౌరవవేతనాన్ని రూ. 410/-ల నుండి నెలకు రూ. 500/-లకు పెంచడమయింది. మండల ప్రధాన కార్యస్థానం నుండి 8 కిలో మీటర్ల పరిధిలోపల నివసిస్తున్న గ్రామ సేవకులకు నెలకు రూ. 10/-ల భత్యాన్ని కూడ చెల్లించాలని ఉత్తరువులు జారీచేయడమయింది.

గ్రామ సేవకుల సంఘం మళ్లీ సమర్పించిన విన్నపాన్ని పురస్కరించుకోని, గ్రామ సేవకుల ప్రతినిధులతో 26.2.96 తేదీన రెవిన్యూ శాఖ మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఈ క్రింద తెలియజేసిన అదనపు సౌకర్యాలను కూడ గ్రామ సేవకులకు వర్తింపచేశారు.

1. ఎం.ఆర్.ఓ.ల ద్వారా జీతాలను చెల్లించడం;

2. అర్హతలనుబట్టి, అమలులోవున్న నియమావళిని అనుసరించి ఎస్.సి., ఎస్.టి., బి.సి., వంటి ఇతరులతో సమానంగా ఇండ్ల స్థలాలను సమకూర్చి, ఇండ్లను నిర్మించడం;

3. వారి అర్హతనుబట్టి, అమలులోవున్న నీయమావళిని అనుసరించి, ఎస్.సి.; ఎస్.టి. టి.సిలతో సమానంగా ప్రభుత్వ బంజరు భూములు, దేవాదాయ భూములను మంజూరు చేయడం;

4. గ్రామ సేవకులకు గుర్తింపు కార్డులను ఇవ్వడం.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అధ్యక్ష్, ఇప్పుడు సమస్య గ్రామ సేవకులకు సంబంధించింది. వారికి 500 రూపాయల వేతనం యిస్తున్నారు. కాని పని మాత్రం పార్ట్‌టైమ్ అంటూ, ఫుల్ టైమ్ తీసుకుంటున్నారు. రాత్రిపగలు చాకిరీ చేయించుకుంటున్నారు. యాక్సిడెంట్స్ అయినా, బావిలో పడినా, ఆత్మ హత్యలు చేసుకున్నా ఆయా శవాలకు వీరు కావలాగా వుండాలి. మండల ఆఫీసుకు వాచ్‌మెన్‌గా డ్యూటీ చేయవలసి వస్తున్నది. కొంతమంది పై అధికారుల నుండి, క్రింది అధికారుల వరకూ ఇంట్లో పని చేయించుకుంటున్నారు. వీళ్ళలో మూడింట రెండువంతుల మంది ఎస్.సి., ఎస్.టీలకు సంబంధించిన వారే. మరి వారి పరిస్థితి చాలా అన్యాయంగా వుంది. ఎస్.ఐ., ఆర్.ఐ, ఎం.ఆర్.ఓ. ఆర్.డి.ఓ. అందరూ అతనిని బెదిరించేవారే. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించడం లేదు. వీరికి చేయబడిన సర్వీసు రూల్స్, డిసిప్లిన్, సీజాము వీరియడ్‌లో చేయబడినవి. అవి వెట్టికి సంబంధించిన రూల్స్. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు గడచినా వారి గతి అధోగతిగానే వుంది. వాళ్ళలో సహనం తప్పుతుంది. వారి కష్టానికి అధికారులు కనీసం కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలను వర్తింపజేస్తూ, రోజు కూలీ అయినా యివ్వండి. లేకపోతే ప్రభుత్వం చేసిన చట్టాన్ని ప్రభుత్వమే తప్పినట్లు అవుతుంది.

11.40 ఉ. అధ్యక్ష్, ఎక్కడా అమలు కాలేదు. గత ప్రభుత్వంలో శ్రీ రామిరెడ్డిగారు రెవెన్యూ మంత్రిగా ఉన్నపుడు ఒక ఒప్పందం జరిగింది. ఆ సమావేశములో నేను కూడా ఉన్నాను. 410/- రూపాయల నుంచి 500 రూపాయలకు పెంచినప్పుడు అఫీసర్స్ ముందే కొన్ని ఒప్పందాలు జరిగాయి. మీటింగ్ 6 నెలలకు ఒకసారి పెడతామని, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో కమిటి ఏర్పాటు చేస్తామని మీ యొక్క గ్రీవెన్సెస్ ఏవైతే ఉంటాయో ఉన్నయో అవి అనాడు చెపుకుంటే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఇంతవరకు ఒక సమావేశం కూడా జరగలేదు. ఒక్కరు కూడ దానిని లెక్క పెట్టడం లేదు. ఉద్యోగాలలో వీఏఓలుగా ఇస్తామని చెప్పారు. చాలా నామినల్‌గా ఒకటో, ఆరో కూడా ఇవ్వలేదు. అట్లాగే అర్హులైన వారికి అటెండరు పోస్టులు ఇస్తామన్నారు. అది కూడా ఒకటో, రెండో ఖాళీ అయితే వాళ్ళ ఇష్టమైన వాళ్ళనే తీసుకొంటున్నారు తప్ప వీళ్ళ దోలికి రావడంలేదు. ఇటువంటివి అన్నీ అమలు జరిపించాల్సిన అవసరం ఉన్నది. ఇళ్ళ దగ్గర పనిచేయవద్దు అని వెంటనే ఒక జీ.ఓ. ఇచ్చి వాళ్ళు ఆ పనిచేస్తే వాళ్ళపైన యాక్షన్ తీసుకొంటామని చెప్పండి. అయ్యా ఎన్నికలు కాగానే మీ సమస్య ఆలోచిస్తామని ఏదో కొంత అయినా ఇస్తామని వాగ్దానం చేశారు. వాగ్దానం నుంచి తప్పుకొన్నారని మీ ప్రభుత్వానికి మచ్చ తెచ్చుకోకండి, వాళ్ళకు కొంత అయినా పెంచడానికి ప్రయత్నం చేయండి. వీళ్ళకి

కలక్టరుతో చెప్పి స్కెకిళ్లను ఇప్పిస్తామని అన్నారు. స్కెకిల్‌ను అప్పుగా–సబ్సిడీ కొంత ఇప్పిస్తామని అన్నారు. స్కెకిల్ ఇప్పించే దానికి కూడా చేతకావడం లేదా? ఎంతమంది కలక్టర్లు ఎంతమందికి ఇప్పించారో ఆ వివరాలు తెప్పించమని నేను అడుగుతున్నాను. జీతాల ఎడల మీరు ఏదైనా ఒకటి ఖచ్చితంగా ప్రకటించేందుకు ఏర్పాటు చేయండి. ఉద్యోగులకు ఎప్పటికప్పుడు పెరిగిన డి.ఎ.ఇస్తాము. వీళ్లకి ఏ.డి.ఎ. లేదు, ధరలు పెరిగినా వీళ్లకొరకు ఏమీ ఉండదు. పని మాత్రం పెరుగుతుంది, ఇట్లా పరిస్థితి ఉంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– శ్రీ రాఘవ రెడ్డిగారి సమక్షం లోపలే నేను కూడా ప్రతినిధులతో మాట్లాడాను. రాఘవరెడ్డిగారితో నేను ఏకీభవిస్తున్నాను. సమాజంలో ఉన్నటువంటి అట్టడుగువర్గాలు ఈ వృత్తిలో ఉన్నారు. వారికి ఇప్పుడు 500/– రూపాయలు జీతం ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది ఉన్నారు. నేను అదే రోజు వారికి తెలియచేశాను. ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నాన్‌ప్లానును డిమాండ్ ఏవైతే ఉన్నాయో వాటి అన్నిటినీ కూడా తప్పనిసరిగా కలక్టరుగారికి అదేశాలు జారీ చేసి అవి అమలు అయ్యేటట్లు ప్రయత్నం చేస్తానని చెప్పాను. దానికి అనుగుణంగానే మేము కొన్ని జి.ఒ.లు కూడా జారీ చేశాము. 500/– రూపాయలు అంటే బిలో పావర్టీలైను క్రింద ఎలిజిబిలిటీ ఉన్న వేదలే కనుక మాకు ఇళ్ల పట్టాలు ఇవ్వమని అడిగారు. అర్హులైన వారందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వమని అదేశాలు జారీ చేశాము. గ్రామంలో ఇద్దరు, ముగ్గురు ఉంటాము, వీకర్ సెక్షన్‌ను హౌసింగ్ కాలనీ లోపల ఇళ్లు ఇవ్వమని అడిగారు, దానికి ఎగ్రీ అయ్యాము. దానికి తగినటువంటి అదేశాలు ఇచ్చాము. వీరు ఎక్కడ పడితే అక్కడ తిరగాలి, యాక్సిడెంటులో ఎవరైనా చనిపోతే కాపలాకు మమ్ములను పంపుతుంటారు, అందుచేత ఒక స్కెకిల్ ఉంటే బాగుంటుంది అన్నారు. డి.ఆర్.డి.ఎ. స్కీమ్‌లో, సబ్సిడీపైన వీళ్లు ఎలిజిబిలిటీ ఉన్న క్యాడర్‌లో వస్తారు కనుక వారికి స్కెకిల్ ఇచ్చే ఏర్పాటు చేయమని జిల్లా కలక్టరుకు అదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంతవరకు అమలు అవుతుందోనని శ్రీ రాఘవరెడ్డిగారు అందోళన వ్యక్తం చేశారు. నేను అమలు అయ్యేటట్లు తప్పనిసరిగా చూస్తాను. గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురే ఉంటారు కాబట్టి ఇది పెద్ద సమస్య కాదు. కలక్టర్లు శ్రద్ధ తీసుకొని వెంటనే అమలుచేసేదానికి నేను తప్పనిసరిగా చర్య తీసుకొంటాను. వీళ్లకి జీతాల సంగతి అడిగారు, 200/–, 300/– రూపాయలు పెంచినా 20, 30 కోట్ల రూపాయలు అవుతుంది. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఎంతమందికి 10/– రూపాయలు అలవెన్సు ఇస్తున్నారు. వాళ్లకి కనీసం పనిచేయించుకొన్న రోజు అయినా కూలి ఇచ్చే ఏర్పాటు చేయండి. ఒక ప్రక్క పెట్టినీ నీరాకరిస్తున్నామని చట్టాలు చేసుకొంటున్నాము. వాళ్ల చేత పెట్టి వాకిరి చేయిస్తున్నాము. ఎంతమందికి మీరు ఇళ్లు, భూమి ఇప్పించారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, గతంలో కూడా నేను చెప్పాను. వారి పైన మాకు సింపతి ఉంది. వి.ఎ.ఒ.లు వారికి జీతాలు ఇప్పినట్లయితే వారు ఇబ్బంది పడుతున్నారని గౌరవ శాసన సభ్యులు అప్పుడు చెప్పారు. ఎంఆర్ఓ. ద్వారా మాకు ఇప్పిస్తే కనీసం వచ్చిన 500/– రూపాయలు మాచేతికి అందుతాయి అన్నారు. అదే విధంగా ఆర్డర్సు జారీ చేశాము. రాఘవరెడ్డిగారూ, మొన్ననే ఆర్డర్సు జారీ చేశాము. నేను తప్పకుండా చూస్తాను. ఎవరూ కూడా సొంత పనులకు వారిని వాడుకోకుండా, ఇళ్లలో పనిచేయించుకోకుండా ఉండాలని చెప్పి ఖచ్చితంగా అమలు అయ్యేటట్లు చర్య తీసుకొమని కలక్టర్సుకు చెప్పాము, అమలు అయ్యేటట్లు చూస్తాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, గ్రామాధికారుల వ్యవస్థ చాలా పురాతనంగా వస్తున్నటువంటి వ్యవస్థ. ఇది చాలా మంచి వ్యవస్థ. గ్రామసేవకులు బలహీన వర్గాలు, చిన్న వర్గాలు చేస్తున్నటువంటి ఉద్యోగాలు ఇవి. నిబంధన ప్రకారంగా ఒక గ్రామం నుంచి ఇంకో రెవెన్యూ డివిజన్‌కు మార్చడానికి అధికారం ఇచ్చారు. గ్రామంలో 400/– రూపాయలు జీతం ఇస్తే తన కుటుంబాన్ని తీసుకొని ఇంకో గ్రామంలో పనిచేయాలంటే చాలా కష్టం కనుక ఆ సంబంధిత ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. డి.ఆర్.డి.ఎ లోన్సు కానీయండి, ఇళ్ల స్థలాలు కానీయండి, ఇళ్లు కట్టించే కార్యక్రమం కానీయండి మీరు ఉంది అంటున్నారు. ఆరు వేల రూపాయలు లిమిట్ ప్రకారంగా, ఇళ్ల స్థలాలు కావాలన్నా 6 వేల రూపాయలోపల ఆదాయం రావాలి.. ఇళ్లు కట్టించుకోవాలన్న 6 వేల రూపాయల లోపల ఆదాయం రావాలి. డి.ఆర్.డి.ఎ. రుణాలు కావాలన్నా 6 వేల రూపాయల లోపల ఉండాలి. నేను గ్రామ మున్సబ్ కుటుంబం నుంచి వచ్చిన వాడను. గ్రామ సేవకులకు సంబంధించి నాకు తెలిసినంతవరకు వాళ్లకి సక్రమమైన సౌకర్యాలు జరగడంలేదు. ఎంఆర్ఓ. కాని కలక్టరు కాని ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి వీలులేదని, ఇళ్లు కట్టించడానికి వీలులేదని, డిఆర్‌డిఎ రుణాలు ఇవ్వడానికి వీలులేదని అంక్షలు బాగా అమలుపరుస్తున్నారు. స్పెసిఫిక్‌గా ఆదేశాలు ఇవ్వండి. 6 వేల రూపాయల లిమిట్‌ను పెంచమని, ట్రాన్సఫర్సు ఆపమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– అధ్యక్షా, వాళ్లు పార్టుటైము వర్కర్సు, ఫుల్ టైము పనులు తీసుకొంటున్నారు. ఒక ప్రక్క పోలీస్ డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు, పంచాయితీరాజ్ డిపార్టుమెంటు, గ్రామానికి ఎవరు వచ్చినా అతనితో పని తీసుకొంటున్నారు. ఈ పరిస్థితిలో వాళ్లకి 500/– రూపాయలు జీతం–కనీస వేతనాల చట్టం ఏది అయితే ఉన్నదో దానికి లోబడే ఉన్నది. ఇది సమంజసం అయినది కాదు. 50 వేల మంది ఉన్నారని జీతాలు పెంచకుండా ఉంటె ఎట్లా మా నల్గొండ జిల్లాలో 6 నెలలకు ఒకసారి మీటింగ్ పెట్టే పరిస్థితిలో లేరు. మీరు ఇచ్చిన జీఓలు అన్నీ కూడా 75 శాతం అమలు జరగడంలేదు. అవి అమలు చేయించవలసిన అవసరం ఉంది. వారి పని విధానంలో కొన్ని సూచనలు తీసుకొచ్చి వాళ్లకు ఏ పని చెప్పాలి, ఏ పని చెప్పకూడదు అనే విషయంలో వివరంగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇస్తే మంచిది.

11.50 ఉ. శ్రీ టి. దేవేందర్ గౌడ్:– గౌరవ సభ్యులు మాట్లాడుతూ వీరిని ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదన్నారు. వీరి విషయములో ట్రాన్స్‌ఫర్స్ లేవు. అలాంటి ఉత్తరువులు ఏమీ ఇవ్వలేదు. గ్రామసేవికులకు ట్రాన్స్‌ఫర్స్ లేవు. అదే విధంగా ఆరు నెలలకు ఒకసారి కంపల్సరీగా మీటింగ్స్ కండక్ట్ చేసినట్లయితే ఆ మీటింగులలో వీరి సమస్యలు చర్చకు వస్తాయి, ఎవరైనా జీల్లాలలో అమలుజరపనట్లయితే వారికి అవకాశం దొరుకుతుంది, వేదికగా అవకాశం దొరుకుతుంది అన్నారు. తప్పనిసరిగా అది అమలు అయేటట్లు మీటింగ్స్ పెట్టాలని జీల్లా కలక్టర్స్ అందరికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

(2) రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని గూర్చి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– 1989, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు, పట్టాదారు పాసు పుస్తకాల నియమావళిలోని 14(1) నియమంతోపాటు, 1971, భూమి హక్కుల రికార్డు, పట్టాదారు పాస్ పుస్తకాల చట్టంలోని 3(2) విభాగపు నిబంధనల ప్రకారం, హక్కుల రికార్డు తయారీ పని పూర్తి అయిన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ గెజెట్టులోగాని, జీల్లా గెజెట్టులోగాని, నిర్ణయించదగునట్టి పద్ధతిలోగాని ప్రకటించవలసి వుంటుంది.

ఈ చట్టంలోని 6ఆ వ విభాగం క్రింద, రిజిస్టరు చేసే అధికారి రికార్డు చేసిన కొనుగోలు, విక్రయం, తనఖా, బాహుమానం, కౌలు మున్నగువంటి లావాదేవీలకు సంబంధించిన అవసరమయిన నమోదులను రికార్డు చేయించుకోవడం పాసు పుస్తకందారునికి అవసరమవుతుంది. 6–డి విభాగం క్రింద, భూమి పై ఆసక్తి లేదా హక్కు కలిగివున్న ఏ వ్యక్తి అయినా, తాను రిజిస్టరు చేయించుకోవాలనుకొన్న దస్తావేజుతో పాటు హక్కు దస్తావేజును, పాస్ పుస్తకాన్ని సమర్పించడం అయన బాధ్యతగా వుంటుంది. భూమిని రిజిస్టరు చేసే అధికారి, హక్కు దస్తావేజు/పట్టాదారు పాస్ పుస్తకంలో ప్రతి లావాదేవిని నమోదు చేసి, తాను సంతకం చేసి, కార్యాలయ ముద్రను వేయడం ఆయన బాధ్యతగా వుండాలి.

రిజిస్టరు చేసే అధికారులూ దస్తావేజులను రిజిస్టరు చేసే సమయంలో పట్టాదారు పుస్తకాలను, హక్కు దస్తావేజులను సమర్పించమని రైతులను కోరవలసి వుంటుంది. ఈ అధికారులు అవసరమయిన నమోదులను చేయవలసి వుంటుంది. చట్టం, నియమావళిలోని నిబంధనలను అమలుపరచేటపుడు, సదరు పార్శలు పాస్ పుస్తకాలను, హక్కు దస్తావేజులను సమర్పించనిదే ఎట్టి దస్తావేజును కూడ ఈ అధికారులు రిజిస్టరు చేయకూడదు.

భూమి హక్కుల రికార్డును, పట్టాదారు పాస్ పుస్తకాలను తయారు చేసే పథకాన్ని 1989లో చేపట్టడమయింది. 1993 అక్టోబరు నుండి చట్టానికి సవరణను తేసుకొచ్చిన తరువాత, హక్కు దస్తావేజులులను కూడ ఏక కాలంలో పంపిణీ చేయడమవుతున్నది. 15-8-96 నాటికి, రాష్ట్రంలో 83.26 శాతం మేరకు, కృష్ణా జిల్లాలో 91.30 శాతం మేరకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడమయింది.

శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలలో, పాస్ పుస్తకాలను సమర్పించనిదే దస్తావేజులను రిజిస్టరు చేయవద్దని జాయింటు కలెక్టర్లు, సంబంధిత జిల్లా రిజిస్ట్రార్లను ఆదేశించారు. కృష్ణా జిల్లాలో అట్టి నిర్దిష్టమయిన ఆదేశాలను జారీ చేయడం జరుగలేదు. పాస్ పుస్తకాలను సమర్పించనందుకు కృష్ణా జిల్లాలో దస్తావేజుల రిజిస్ట్రేషనును నిలిపివేయ లేదు.

శ్రీ ఎన్. రఘురామ్ (జగ్గయ్యపేట):- అధ్యక్షా, ఈ పట్టాదారు పాసు పుస్తకాల గురించి మనము చాలా దశాబ్దాలబట్టి వింటూ ఉన్నాము. ఇప్పుడే మంత్రిగారు చెపుతూ ఉన్నారు, 1971లో ఆంధ్ర ప్రదేశ్ భూమి రికార్డుల పట్టాదారు పాసు పుస్తకాల చట్టం అనేది ఆ రోజు నుంచి పాసు పుస్తకాలు రైతులకు లభ్యం అవుతున్నాయి, ఇది రైతులకు ప్రయోజనం చేకూర్చబడుతుందని ఆంధ్రప్రదేశ్ రైతాంగము మనం అనుకుంటూ ఉన్నాము. తరువాత అది 1978లో చాలా సంవత్సరాల తరువాత అనాడు ఉన్నటువంటి ప్రభుత్వం మరి ఏదో కంటితుడుపు చర్యగా పట్టాదారు పాసు పుస్తకాలను ఆ రోజున ఇస్తే ఈ రాష్ట్రములో తెలుగు దేశం ప్రభుత్వం, ఎన్.టి. రామారావుగారు వచ్చిన తరువాత ఇవి ఏమాత్రం కూడా రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చలేవు ఇవి ఒట్టి కాగితాలని దీనికితోడు టైటిల్ డీడ్సని కూడా ఇచ్చినట్లయితే బాగుంటుంది అని ఆర్డినెన్స్ తేసుకువచ్చి చట్టాన్ని సవరించి టైటిల్ డీడ్సని, భూమి యాజమాన్యపు హక్కు పత్రాలను మనము ఇచ్చినట్లయితే ప్రయోజనం ఉంటుందనేటటువంటి ఉద్దేశముతో ఆ రోజున 1989లో దీనికి ప్రత్యేకమైనటువంటి సవరణ తేసుకొని రావడం జరిగింది. ఆ తరువాత వచ్చినటువంటి ప్రభుత్వాలు మళ్లా 1993కి, మూడు నాలుగు సంవత్సరాల అనంతరం నవంబర్ ఫస్ట్ నుంచి అమలులోకి తీసుకు వచ్చామన్నారు. ఈరోజుకి రాష్ట్రం మొత్తం మీద - ఇప్పుడే మంత్రిగారు చెపుతున్నారు కృష్ణా జిల్లాలో 90, 95 శాతం ఇచ్చామని, మిగిలిన వివరాలు ఇతర జిల్లాలవి చెపుతున్నారు. నిజానికి నేను అంటున్నాను. ఇది ఏ రకమైన ప్రోత్సాహిక - మరి దాదాపు ఇంతకు పూర్వం 1995లో ఒకసారి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు చెపుతూ ఈ రాష్ట్ర మొత్తం మీద 1,26,06,260 పుస్తకాలు ఇవ్వాలని, టైటిల్ డీడ్స 1,00,49,365 ఇవ్వాలని ఆ రోజున ప్రకటన చేయడం జరిగింది. 96 జూన్‌లో 22న 97,41,000. పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని 97,23,000 టైటిల్ డీడ్స ఇవ్వాలని ప్రభుత్వమే

ప్రకటన చేయడం జరిగింది. ఇది ఏ రకమైన ప్రాతిపదిక? ఈ రాష్ట్రం మొత్తంమీద ఉన్నటువంటి పట్టాదారులు ఎంతమంది ఉన్నారు అనేది ఎప్పుడు తీసుకొని ఉన్నారు? ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ఫారెస్ట్ భూమి మినహా, అట్లాగే ప్రభుత్వ భూమి మినహా, ప్రైవేటు భూమి అనేది ఎంత ఉన్నది అది మొత్తం కూడా ఈ రోజున నమోదు చేయబడిందా లేదా అనేది మాశారా లేదా అని అడుగుతున్నాను. అంతేకాకుండా ఇటీవల జమాబంది నిర్వహిస్తే ఈ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం అనేది, టెన్టిల్ డీడ్స్ ఇవ్వం అనేది 80 శాతం, 90 శాతం పూర్తి అయింది అని అధికారులు ఈ జమాబంది నిర్వహణలో – ఇంతకు పూర్వం అది పూర్తి అయిన తరువాత 10(2) గా నమోదు చేయడం జరిగేది, ఈరోజున నెంబరు 4 ఖాతాలో నమోదు చేయమంటున్నారు. అసలు ఇది పూర్తి కాకుండా నెంబర్ 4లో నమోదు చేయడం అనేది సాధ్యమవుతుందా అనేది ఆలోచించమని కోరుతున్నాను. ఈ భూమి మొత్తం, ఇప్పటికి మీరు ఇచ్చినటువంటి ఈ పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయో అది ఈ రోజున ప్రైవేటు భూమి, రైతుల భూమి అంతా కవర్ అయిందా లేదా అనేది ఒకసారి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దీని మీద షార్ట్ డిస్కషన్‌కి ఎలా చేయండి.

Mr. Speaker:- You give notice. I will definitely allow it.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– మాకు ఇచ్చిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో మొత్తం 97,16,865 టార్గెట్ ఉండె. మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చి 6,80,000 ఉందని చెప్పి ఇక్కడ మాకు కొన్ని ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. అయితే స్టేట్ ఏవరేజ్ 83.26 ఉంటే మహబూబ్‌నగర్‌లో 78 ఉంది. వీటిని ఎప్పటి లోపల, ఒక డెడ్‌లైన పెట్టి ఎప్పటిలోగా ఇస్తారు? అదే విధంగా ఫిజికల్ డిస్ట్రిబ్యూషన్ ఉండాలి ఆన్ పేపర్ కాకుండా. నేను ఒక ఇన్సిడెంట్ చెపుతాను. మా చేత పంపిణీ చేయమని ఒక గ్రామానికి తీసుకువెళ్ళాక అక్కడ 5, 6 సెలక్ట్‌డ్ రైతులను తీసుకువచ్చి మీరు వీరికి ఇవ్వండి అంటే నాకు అనుమానం వచ్చి ఎన్‌క్వైర్ విలేజికి ఇస్తున్నామా వీరికి మాత్రమే ఇస్తున్నామా అంటే మీరు పోయిన తరువాత ఇస్తామని చెపితే నేను రెఫ్యూజ్ చేసి రిటర్న్ వచ్చాను. అట్లా కాకుండా ఫిజికల్ డిస్ట్రిబ్యూషన్ జరిగేటట్లుగా ఎకౌంటబిలిటీ పెట్టాలి. ఇది నా సజెషన్. ఇవి ఉంటేనే భూమి మీద హక్కు వస్తుందని చెప్పి మధ్యవర్తులు ఆఫీసుల చుట్టూ తిప్పి వి.ఎ.ఓల దగ్గర పాస్ పుస్తకాలు ఉండిపోతున్నాయి. అందుకని వి.ఎ.ఓ. మీద ఎకౌంటబిలిటీ పెట్టి ఆయన దగ్గర ఫిజికల్‌గా వెరిఫికేషన్ పెట్టవలసిన అవసరం ఉంది. క్యాస్ చెక్ చేయవలసిన అవసరం కూడా ఉంది. డెడ్‌లైన్ పెట్టడం అనేది మోస్ట్ ఇంపార్టెంట్ అని నా అభిప్రాయం.

12.00 మ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, విషయం ఏమిటంటే ఇప్పటికీ ఈ పుస్తకాలన్నీ పంచబడలేదు, టెంటిల్ డీడ్స్ సిద్ధం చేయబడలేదు. దీనిలో సీరియస్ లోపం కనపడుతోంది. టెంటిల్ డీడ్స్ ఇచ్చిన చోట్ల 1990లో రిజిస్ట్రేషన్ ఆఫీసులో వున్న వాల్యూను నమోదుచేయడం వల్ల అది తీసుకొని బ్యాంకుకుపోతే వాల్యుయేషన్‌లో 75 శాతం అప్పు ఇస్తామంటున్నారు. 1990కి ఇప్పటికి వాల్యుయేషన్ చాలా మారిపోయింది. అందువల్ల లేటెస్ట్ వాల్యూను అందులో నమోదుచేయమని చెప్పండి. ఇక రెండవది ఏమిటంటే తెలంగాణాలో ఇనాం భూములోని వున్న ఇనాం దార్లుకు ఇప్పటివరకూ పాస్‌బుక్స్ ఇవ్వబడలేదు, పట్టాలు చేయబడలేదు. అట్లాగే ఇంకా అనేక కేసులు ఉన్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతోందే తప్ప ఫలితం కనిపించడంలేదు. అధికారులు రైతాంగాన్ని నిలువుదోపిడీ చేస్తున్నారు. అందువల్ల ఈ విషయాలను గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి ఏమైనా చేయాలి. జిల్లా స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరించాలి, లేకుంటే ప్రయోజనం లేదు. లేకపోతే ఎస్సెన్‌మెంట్ కమిటీలకు అయినా పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించిన వ్యవహారాన్ని అప్పగించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, 83 పర్సెంటేజీకరకు డిస్ట్రిబ్యూట్ అయినట్లుగా అధికారులు మాకు జిల్లాలవారీగా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. అయితే ఈమధ్యన నేను 5, 6 జిల్లాలకు వెళ్ళినప్పుడు రెవ్యూ కూడా చేశాను. ఆ సందర్భంలో నాకు కొన్ని వాస్తవాలు తెలిసాయి. ఎం.ఆర్.ఓ.లు వ్రాసిపెట్టిన పాస్ పుస్తకాలను పర్సెంటేజీగా తీసుకొని మాకు సమాచారం ఇవ్వడం జరిగింది. కాని వాస్తవంగా అవి వి.ఏ.ఓ. ల దగ్గరే ఉండిపోయాయి. వి.ఏ.ఓ.లు కొందరికి పాస్ పుస్తకాలు ఇవ్వకుండా వారి దగ్గరే పెట్టుకొన్న సందర్భాలు మా దృష్టికి వచ్చాయి. వాటి సంఖ్య కూడా కలుపుకొని చెప్పడం వల్ల పర్సెంటేజ్ ఎక్కువ కనపడుతోంది కాని వాస్తవం అది. ఈ విషయాలు నా దృష్టికి వచ్చినప్పుడు వెంటనే నేను అధికారులకు ఆదేశాలు ఇచ్చాను. స్పెషల్‌గా నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. పామ్ 17 లోపు తప్పనిసరిగా రైతుల దగ్గర ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకొని పాస్ పుస్తకాలు ఇవ్వాలి. ఎకనాలెడ్జ్‌మెంట్ లేకుండా వి.ఏ.ఓ.లు పాస్ పుస్తకాలను తమ వద్ద అట్లాగే పెట్టుకొన్నట్లయితే వారిపై చర్య తీసుకొమ్మని కూడా చెప్పడం జరిగింది. కాబట్టి ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకొని రైతులకు ఇవ్వాలి. ఒకవేళ ఏ కారణంగానైనా ఎవరైనా రైతులు ఆ గ్రామంలో లేనట్లయితే ఆ పుస్తకాలను వెంటనే యం.ఆర్.ఓ.కు రిటర్న్ చేయాలి తప్పిస్తే వి.ఏ.ఓ. దగ్గర మాత్రం పెట్టుకోవద్దని మేము చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ ప్రకారం చేస్తున్నారో లేదో తనిఖీ చేయాలని ఆర్.డి.ఓ.లకు చెప్పడం జరిగింది. అదేవిధంగా యం.ఆర్.ఓ.లు కూడా గ్రామాలకు

వెళ్ళినప్పుడు స్టాటిస్టిక్స్‌లో ఇచ్చిన ప్రకారంగా పాస్ పుస్తకాల పంపిణీ జరిగిందా లేదో అనేది చూడాలి, అదేవిధంగా ఎకనాలెడ్జ్‌మెంట్ ఉంటేనే పంపిణీ జరిగినట్టు తీసుకోవాలి, పంపిణీ జరగని వాటిని ఎం·ఆర్·ఓ·లు తిరిగి తీసుకోవాలి, అంతేతప్ప ఏట్టి పరిస్థితులలోనూ పిఏటీల దగ్గర పెట్టుకోకూడదని ఖచ్చితంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను· ఆ ప్రకారం వారు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకొంటున్నారు, అవిధంగా జరగకపోతే మా దృష్టికి తేవాలని తెలియజేస్తున్నాను· ఇక రాఘవరెడ్డిగారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు· జిల్లా అధికారులు కింది అధికారులు అందజేసిన సమాచారంపై అధారపడి మనకు సమాచారాన్ని అందజేస్తున్నారు, నేను ఎవరినీ తప్పు పట్టడంలేదు· వారు రాండమ్‌గా అక్కడక్కడా చెక్ చేస్తున్నారు· కాని మొత్తం రాష్ట్ర వ్యాపితంగా ఈ పని కరెక్ట్‌గా జరగాలంటే ఎస్సెన్‌మెంట్ కమిటీలలో రెవ్యూ చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు· అవిధంగా కంప్లీట్‌గా రెవ్యూ చేయాలని నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను· ఎక్కడెక్కడ పాస్ పుస్తకాలు పంపిణీ కాలేదో, అందుకు కారణాలేమిటో రెవ్యూ చేసే అవకాశాన్ని ఎస్సెన్‌మెంట్ కమిటీలకు కల్పిస్తూ మేము జిల్లా కలక్టర్లకు తగిన ఆదేశాలు ఇస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ వంకా సత్యనారాయణ:– పశ్చిమ గోదావరి జిల్లాలో ఇవ్వలేదు···

శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి):– రెవెన్యూ మినిస్టరుగారు చెప్పినదానిలో చాలావరకు వాస్తవం లేదు, ఈ సమస్య చాలా ముఖ్యమైంది కాబట్టి మాకు అవకాశం ఇవ్వాలి···

మిస్టర్ స్పీకర్:– నివ్వ మీరు మాట్లాడారు, మీ డిప్యూటీ లీడర్‌గారు మాట్లాడారు· మీ లీడర్‌గారు ఒక్కొక్కదానిమీద పది నిమిషాలు మాట్లాడితే ఇంకా ఏం టైం ఇచ్చేది?

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, పాస్ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్‌లో మేము కూడా పాల్గొన్నాం· మీరు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ సరిగా అమలుజరగడంలేదు· పాస్ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్‌లో స్వయంగా నేను కూడా పాల్గొన్నాను· నేను సంబంధిత అధికారులతో కూడా చెప్పాను, పాస్ పుస్తకాలను రైతులకు ఇచ్చేటప్పుడు సంతకాలు తీసుకోవాలనుకొన్నాను· ఎం·ఆర్·ఓ·లు పాస్ పుస్తకాలను ఇచ్చేటప్పుడు ఏం చేస్తున్నారంటే నామినల్‌గా 3, 4 నుండి మాత్రం సంతకాలు తీసుకొని మిగతావి గ్రామాధికారులకు ఇచ్చివేస్తున్నారు· పశ్చిమ గోదావరి జిల్లాలో ఎంక్వయిరీ చేయండి, చాలా మటుకు అట్లాగే ఉన్నాయి· అందువల్ల ఇమీడియట్‌గా మీరు చర్య తీసుకోండి·

మిస్టర్ స్పీకర్:- ఎస్టిమేట్ కమిటీలు రెవ్యూ చేసే అవకాశాన్ని కల్పిస్తామంటున్నారు కదా? అక్కడ రెవ్యూ చేయండి.

శ్రీ డి. యాదగిరిరెడ్డి:- కొన్ని మండలాల బిల్డింగ్స్‌ను కాల్చివేశారు, కాబట్టి రికార్డ్‌స్ లేకుండా పోయాయి. అలాంటి చోట్ల పాస్‌బుక్స్‌ను ఇస్తారా?

Mr. Speaker:- This is not general discussion. You should understand.

సభాసమక్షములో ఉంచిన పత్రములు

Mr. Speaker:- All papers included in the agenda are deemed to have been laid.

1. re: Annual Administration Report for 1993-94

A copy of the Annual Administration Report for the year 1993-94 which contains the Financial and Statistical Statements of A.P. State Road Transport Corporation, as required under Section 35(3) of A.P. State Raod Transport Corporation Act, 1950.

2. re: Audit Report of APSRTC for 1993-94

A copy of the Annual Accounts for the year 1993-94 and the Audit Report thereon of A.P. State Road Transport Corporation, as required under Section 33(4) of A.P. State Road Transport Corporation Act, 1950.

1996-97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ
(మూడవరోజు)

12.10 మ. శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా, నాకు గంటా పదిహేను నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– సెకెండ్ స్పీకర్‌కి అంత టైం ఎట్లా ఇస్తాను?

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:– అకేషనల్‌గా మాకు టైం వస్తుంది.

మిస్టర్ స్పీకర్:– 304 నిబంధన క్రింద అంశంపై పేపర్స్ వచ్చే వరకూ ఇస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:– అయితే ముందు 304 తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:– పేపర్స్ కూడా రాలేదు. వచ్చిన తరువాత ఆపుతాను. బడ్జెట్ డేస్ కూడా మాసుకోవాలి కదా? ఫైనాన్స్ మినిస్టర్‌గారిని సభకు రమ్మని చెప్పండి.

శ్రీ బి. దేవేందర్ గౌడ్:– ఇంటిమేట్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:– అంతవరకూ రెవెన్యూ మినిస్టర్ నోట్ చేసుకుంటారు. మాట్లాడండి రాజేశ్వర రావుగారూ.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:– అధ్యక్షా, నేను మనవి చేసినట్లుగా ఈ రాష్ట్రం యొక్క మౌలికమైన సమస్య రాష్ట్ర అభివృద్ధి సమస్య. అభివృద్ధితో పాటు సాంఘిక న్యాయాన్ని సమకూర్చే సమస్య అత్యంత ప్రధానమైన సమస్యగా భావించవలసిన అవసరం ఉంది. వివిధ రాజకీయపార్టీలకు చెందిన వారమయినా, విభిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ అవన్నీ కూడా ఈ రాష్ట్రం యొక్క సమగ్రాభివృద్ధికి సంబంధించినవే కానీ, సాంఘిక న్యాయానికి సంబంధించినవే కానీ తద్విరుద్ధం కాదనే ప్రాతిపదికగా ఉండాలి. అటువంటప్పుడు నేను ప్రథమంగా మనవి చేసేది ఏమంటే దురదృష్టవశాత్తు చాలాకాలంగా ఈ శాసన సభలో కూడా మన రాష్ట్రాభివృద్ధికి సమస్యలు, పరిపాలనా సమస్యలు వచ్చినప్పుడు, ప్రజాసమస్యల పైన విమర్శలు వచ్చినప్పుడు రాజకీయాలకు ముడిపెట్టబడి, రాజకీయం చేయబడి, రాజ్యాధికారాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడడం, పరస్పర అవగాహన చేసుకోవడంలో చర్చలకు దిగడం, సమాధానాలు చెప్పుకోవడం జరుగుతుంది. నేను కూడా దానికి వ్యతిరేకం కాదు. కానీ దానికి సందర్భాలున్నాయి. అన్ని సందర్భాలలో కూడా ప్రతి విషయాన్ని అధికారాన్ని దృష్టిలో పెట్టుకుని చర్చించడం అనేది ప్రజాస్వామ్యంలో ఈ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడదు అనేది మొదటిగా నేను మనవి చెయ్యకతప్పదు. వెనకటికి మహారాజులు, వక్కవర్తులు ఉండేవారు. జమీందార్లు ఉండేవారు. భూస్వాములుండేవారు. వారి దృష్టిలో అంతా తమ గ్రామాధికారాన్ని, పెత్తనాన్ని కాపాడుకోవాలంటే తమకు వ్యతిరేకంగా ఉండేవారినీ కంట కనిపెట్టి, వారి తప్పులు కనిపెట్టి, ఎత్తి చూపడం లేదా ఈ విధంగా తప్పులు చూపి ఎదుటి వారి నుంచి వారి

అధికారాన్ని లాక్కోవడం వంటివి ఫ్యూడల్ వ్యవస్థ నుంచి పేరేపించబడిన దురభిప్రాయాలు. దురదృష్టవశాత్తు ఈ రాజకీయ పార్టీలలో ఉన్న మనం కూడా అదే రకంగా ఉన్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ఆ అధికారాన్ని వారి నుండి ఎట్లా లాక్కోవాలి అని ప్రతిపక్షంలో వారు చూడడం, ప్రతిపక్షంలో గల వారు అధికారానికి వస్తే, వారి తప్పులు వెతికి, పట్టుకుని, వారి నుంచి అధికారాన్ని ఎట్లా లాక్కోవాలి అనే విధంగా ఉంటున్నాము. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఈ విధంగానే ఆలోచించాలనే విధానం మనకు సంక్రమించిన ఫ్యూడల్ భావాల పరిణామం తప్ప నిజమైన ప్రజాతంత్రమైన, ప్రజాసామ్యమైన పద్ధతి కాదు. అభివృద్ధి చెందిన దేశాలలో నేను స్వయంగా కొన్ని దేశాలలోని పార్లమెంట్స్‌లో మాశాను. చాలా జాగ్రత్తగా అందరి భాగస్వామ్యంతో సమస్యల సాధకబాధకాలను ఆలోచించి, పరిశీలించి, సలహాలు చెప్పుకుని, సమైక్యంగా కాన్‌సెన్స్ అనే అభిప్రాయంతో పోతేనే సమస్యలకు పరిష్కారం కన్పిస్తుంది. సమస్యలు పరిష్కారం అయి, ఇంటికు వస్తాయి. కాన్‌సెన్స్‌గా ప్రయత్నం లేకుండా సమగ్రాభివృద్ధి పట్ల, నిష్పాంతం పట్ల, అభిప్రాయం లేకుండా అడుగడుగునా రాజకీయం చేస్తూ, చర్చలకు దిగడం వల్ల, ఒకవేళ రాజకీయం లేకపోయినా, దింపే ప్రయత్నం చేసినా, అది ముఖ్యమైన రాష్ట్రాభివృద్ధికి, ఏకాభిప్రాయానికి ఏ మాత్రం ఉపయోగ పడదు అని నేను ఈ సందర్భంగా చెబుతూ ఇకముందయినా మనందరం దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చెయ్యాలి. ఇది అత్యవసరం, ఏ మాత్రం లోటు చేసిన మనమే మన రాష్ట్రాభివృద్ధికి గొడ్డలిపెట్టుగా తయారవుతాము. ఇకమీదట ప్రజలు నెగిటివ్ వోటింగ్ చేసే వారు కాదు. ఇంతకు ముందు నెగిటివ్ వోట్ ఉండేది. ఇప్పుడు పాజిటివ్ వోట్స్ వేస్తారు. ఒక మంచి పరిపాలనకు, ఒక మంచి ముఖ్యమంత్రికి గౌరవం ఇస్తారు. ప్రతిపక్షంలో ఉన్నా మంచి వ్యక్తులకు గౌరవం ఇస్తారు. అధికారపక్షం పని చెయ్యకపోతే నిర్లక్ష్యం చూపితే, దించేస్తారు. మరొకరికి వేస్తారు. పాజిటివ్ వోటు వేస్తారు. అదే సరైన పద్ధతి. ప్రజాస్వామ్య ప్రపంచం అట్లాగే చేస్తోంది కనుక అట్లాగే మనం పోత్సహించాలి అని, ఆ దృష్టితో పోదామని ప్రథమంగా నేను భావిస్తున్నాను.

ఇక బడ్జెట్‌కు వస్తే చర్వితచరణంగా చెప్పడం మంచిది కాదు. ఆర్థికంగా మనం ఎంత దయనీయమైన స్థితిలో పడ్డామో తెలిసిందే. వ్వెట్ పేపర్ పెట్టి, ఇంతకు ముందు శాసన సభలో కూడా మూడు రోజులు చర్చించాము. దానిపై ఎక్కువ సమయం వృధా చెయ్యకుండా చెబుతాను. ఈ సంవత్సరం నికర లోటు రు. 68 కోట్లు. గతసంవత్సరం లోటు రు. 158 కోట్లు కలిపితే మొత్తం లోటు రు. 227.25 లక్షలు అని స్పష్టంగా ఉంది. మొత్తం బడ్జెటులో ఈ రు. 227 కోట్ల 25 లక్షల లెక్క గమనించదగినది కాకపోవచ్చు. ప్లస్ ఉండవచ్చు, మైనస్ ఉండవచ్చు. అది కాదు. దాని గురించి స్పీచ్ చెయ్యను. మొత్తం బడ్జెటు మీద చూస్తే, స్థితిగతులు చూస్తే, మనం ఎక్కడున్నామో గమనించాలి. బడ్జెటులో సాధ్యమయినంత వరకు ఆర్థికంగా రెవెన్యూ ఖర్చులు కంటే మిగులు ఉండాలి. ఒక్క పైసా ఉన్నా సంతోషమే. కానీ అనేక సంవత్సరాలు గడవిపోయాయి. ఎప్పుడూ ఆ విధంగా జరగడం లేదు. రెవెన్యూ లోటు గత సంవత్సరం రు. 650 కోట్లు అయితే ఈ సంవత్సరం రు. 604 కోట్ల 55 లక్షలకు దించారు. ఆ మేరకు ఫైనాన్స్ మినిస్టర్‌గారిని అభినందించకతప్పదు. రెవెన్యూ లోటు తగ్గించారు. ఆ

ప్రయత్నం మంచిదే. ఇకముందు ఇంకా త్వరగా చేసి రెవెన్యూ లోటు లేకుండా, ఆదాయం పెంచుకునే పద్ధతిలో ఖర్చు తగ్గించుకునే పద్ధతిలో చూడడం అవసరం అని చెప్పకతప్పదు. అట్లాగే ఖర్చులు. సామాన్య ప్రజలు కోరినట్లు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కావాలి. కొత్త చెరువులు కావాలి. కొత్త ప్రాజెక్టులు కావాలి. కొత్త స్కూల్ భవనాలు కావాలి, కొత్త రోడ్లు కావాలి. ఇవి ప్రజల దృష్టిలో ఉంటాయి. దీని మీద ఉండేది ప్రణాళికా బద్ధమైన ఖర్చు. ఈ ఖర్చు పూర్తిగా తగ్గింది. మన రాష్ట్రంలో ఈ రోజు రు.13,674 కోట్ల 15 లక్షల మొత్తం ఆదాయంలో అప్పులతో సహా ఉంటే రు. 11,965 కోట్ల 36 లక్షలు ప్రణాళికేతర ఖర్చు. అంటే ఉద్యోగాలు, పెన్షన్లు, ఇతర అనుత్పాదక ఖర్చులు తప్ప, కొత్తగా ఖర్చు చెయ్యడానికి మన వద్ద ఏమీ లేకపోవడం చాలా ముఖ్యమైన విషయం. గతసంవత్సరం ప్రణాళిక మీద రు. 2,724 కోట్ల 80 లక్షలు ఖర్చు చేస్తే, ఈ సంవత్సరం రు. 2900 కోట్ల 78 లక్షలు ప్లాన్ క్రింద పెట్టారు. ఆ మేరకు పెరిగింది. ఇంత పెద్ద బడ్జెట్‌లో రు. 2 వేల కోట్లు, రు. 3 వేల కోట్లు అంటే ఏ మాత్రం సరిపోదు. ఇది నాలుగోవంతు కూడా కాదు. పదవ వంతు కూడా కాదు. కనీసం నాలుగవ వంతు అయినా చెయ్యండి. వచ్చే సంవత్సరం చివరకు రు. 10 వేల ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కోసం ప్రయత్నం చెయ్యండి. ఎట్లా చేస్తారో, ఎన్ని ప్రయత్నాలు చేస్తారో మాకు చెప్పండి. ఒక వ్యూహం ఉండాలి. స్పష్టత ఉండాలి. మమ్మల్ని అడగాలి. మేము చర్చలో పాల్గొనాలి. అప్పుడు పరిష్కారం ఉంటుంది. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ పెంచి, ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గితే అది పరిపాలన కాదు, దేశాభివృద్ధి కాదు, రాష్ట్రాభివృద్ధి కాదు. అయినప్పటికి మొత్తం ఖర్చులో క్యాపిటల్ రెవెన్యూ కంటే ఖర్చు ఎక్కువ అయింది. డెవలప్‌మెంటల్ ఖర్చులో 64 శాతం ఉందనేది మీ దృష్టికి తెస్తున్నాను. గత సంవత్సరం 65.30 శాతం ఉంది. ఈ సంవత్సరం ఎందుకు తగ్గిందో పరిశీలించి, డెవలప్‌మెంట్ ఖర్చు ఏ మాత్రం తగ్గకుండా చూడడానికి కృషి చెయ్యాలని మనవి చేస్తున్నాను. సేవా రంగంలో చూస్తే, రు. 831 కోట్లు ఖర్చు చేస్తున్నారు. నీటి పారుదల క్రింద రు. 809.64 కోట్లు మాత్రమే చేస్తున్నారు. మేజర్, మైనర్ మొత్తం ఇరిగేషన్‌కి పెట్టారు. మొత్తం అంతా కలిపి రు. 809 కోట్లు ఖర్చు చేస్తున్నారు. విద్యుత్ రంగానికి రు. 619 కోట్ల 72 లక్షలు ఉంది. ఈ విధంగా మన రాష్ట్రం యొక్క ఆదాయం మొత్తం చూస్తే పన్నుల ద్వారా 40 శాతం వస్తుందని గమనించాలి. కేంద్రం ద్వారా వచ్చేది 24 శాతం, రుణాల ద్వారా వచ్చేది 36 శాతం. మన సంవత్సరాదాయం 40 శాతం మాత్రమే. మిగతాది అప్పుల ద్వారా తప్ప మరొక మార్గం లేని ఇబ్బందిలో పడ్డాము అని హెచ్చరించక తప్పదు. మన రాష్ట్ర స్వంత ఆదాయం 40 శాతం, కేంద్రం నుంచి వచ్చేది 24 శాతం – మొత్తం 64 శాతం అయితే మిగతాది అప్పులే. గతసంవత్సరం గ్రామీణాభివృద్ధికి రు. 153 కోట్లు పెడితే ఈ సారి రు. 242 కోట్లు పెట్టారు. బాగానే పెంచారు. సంతోషం. మంత్రిగారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు. గ్రామీణాభివృద్ధిని చాలా సష్టంగా గుర్తించి అదనంగా కేటాయించారు. నీటిపారుదలకు గత సంవత్సరం రు. 630 కోట్లు ఉంటే రు. 810 కోట్లకు తెచ్చారు. విద్యుచ్ఛక్తికి గతసంవత్సరం రు. 82 కోట్లు ఉంటే ఈ సంవత్సరం

మరొక రు. 54 కోట్లకు పెంచారు. యువజన సంక్షేమం కోసం గతసంవత్సరం రు. 2 కోట్లు ఉండగా ఈ సారి రు. 77 కోట్లు చేశారు. మంచిదే కానీ ఆశ్చర్యంగా ఉంది. యువజనుల మీద ఇంత పెంచారు అంటే ప్రభుత్వానికున్న అదనపు కార్యక్రమాల వివరణ లేదు.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

12.20 మ. అందుకొరకు అది మనవి చేయాలని కోరుతున్నాను. వరద నివారణ 10 నుంచి 20 లక్షల రూపాయలు చేశారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ చాలా ప్రశ్నార్థకమైంది. నల్గొండ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న ప్రాజెక్టు. గత సంవత్సరంతో పోలిస్తే రు. 100 కోట్లు కేటాయించి రు. 13 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రు. 50 కోట్లు కేటాయించారు. ఇప్పుడు రు. 6.50 కోట్లు ఖర్చు పెడతారేమో. మనకు కేటాయింపులు కాదు. ఖర్చులు కావాలి. గతంలో రు. 13 కోట్లే ఎందుకు ఖర్చు పెట్టారో సమాధానం చెప్పగలుగుతారా? ఈ శాసన సభలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌పైన అనేక చర్చలు జరిగాయి. లిఫ్ట్ అన్నారు. కాలువలు అన్నారు. తవ్వారు. తవ్విన కాలువలు పూర్తిగా పూడి పోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆ కరువుబాధిత జిల్లాలో ఎన్నో వాగ్దానాలు చేసింది. ఎంతోమంది వాగ్దానాలు చేసిన ప్రాంతం. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వెఖరి ఎంత వివరించినా తక్కువే. అక్కడ రైతుల సదస్సులో తీర్మానం చేశారు. రు. 200 కోట్లు ఖర్చు పెట్టమన్నారు. కనీసం రు. 100 కోట్లయినా ఖర్చు పెట్టండి. రు. 50 కోట్లే కేటాయించారు. మరో రు. 50 కోట్లకు పెంచండి. ఈ ప్రాజెక్టుల విషయం సమీక్ష చేసేటప్పుడు ఆలోచించాలి. తెలగు గంగకు గత సంవత్సరం రు. 140 కోట్లు పెట్టారు. ఈ సంవత్సరం రు. 100 కోట్లు పెట్టారు. ఈ రు. 100 కోట్లు సరిపోవు. ఎన్ని వందలో కావాలి. ఏదయినా చేబితే డబ్బు లేదని అంటారు. డబ్బు లేకపోతే మనం పరిష్కార మార్గాలు చూడాలి. గాలేరు-నగిరికి రు. 2 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ. 30 కోట్లన్నారు. హంద్రీ-నీవా పోయిన సంవత్సరం 5.6 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రు. 25 కోట్లు ఖర్చు పెడతామన్నారు. నాగార్జున సాగర్‌కు గత సంవత్సరం రు. 29 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రు. 50 కోట్లు ఖర్చు పెడతామన్నారు. గత సంవత్సరం శ్రీరాం సాగర్‌కు రు. 80 కోట్లు ఖర్చు పెట్టారు కదా ఈ సంవత్సరం రు. 48 కోట్లు ఖర్చు చేస్తాము అన్నారు. గతంలో రు. 80 కోట్లు ఖర్చు పెట్టారు కదా ఇంకా రు. 80, 100 కోట్లు ఖర్చు పెట్టాడానికి అవకాశం ఉంది. కరీంనగర్ - వరంగల్ జిల్లా లో 234 కి.మీ. 287 కి.మీ ఈ రెండి మధ్య కాలువలు తవ్వలేదు. నీళ్లు వచ్చినా క్రిందకు రావడం లేదు. ఈ సంవత్సరం పూర్తి చేయడానికి కొన్ని కార్యక్రమాలు చేపట్టి టెండర్స్ పిలిస్తే 70 శాతమే పెట్టారు. దానితో సాధ్యం కాలేదని దానిని అబేయన్స్‌లో పెట్టారు. కనీసం మట్టి పైన వేసి శ్రీరాంసాగర్ గ్యాప్ వేసి 234-287 ఈ రెండిటి మధ్యన గ్యాప్ పూడ్చి కాలువలు తవ్వించినట్లయితే వరంగల్‌కు నీళ్లు రావడానికి అవకాశం ఉంటుంది. అది అత్యవసరం, అనివార్యం. మీరు పెట్టిన

రు. 48 కోట్లతో ఏమి సార్థకం అవుతుందో ఆలోచించండి. శ్రీశైలం కుడికాలువకు గత సంవత్సరం రు. 78 కోట్లు ఖర్చు పెట్టారు. తిరిగి రు. 45 కోట్లకు వాగ్దానం చేశారు. కనుక ఆమోదించండి. వరల్డ్ బ్యాంక్ డబ్బు ఇస్తుంది. అలాగే నోమశిలకు రు. 6.5 కోట్లు ఖర్చు పెట్టారు. తిరిగి రు. 8 కోట్లు అన్నారు. అది ఏ స్టేజ్‌లో ఉందో, ఎప్పటికి పూర్తవుతుందో మీరే చెప్పాలి. ఆ జిల్లా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు. వంశధార ప్రాజెక్టుకు రు. 5 కోట్లు ఖర్చు పెట్టారు. రు. 6.5 కోట్లకు వాగ్దానం చేశారు. నిజాంసాగర్‌కు ఇప్పటివరకు రు. 50 లక్షలు ఖర్చు చేశారు. రు. 8 కోట్లు ఇప్పుడు కేటాయించారు. పోలవరం గురించి ఇంతకు ముందే చెప్పుకున్నాము. ఆ పోలవరానికి రు. 35 లక్షలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు రు. 10 లక్షలు పెట్టారు. ఈ విధంగా 5, 10 లక్షల రూపాయలు పూజాపుష్పం లాగా తప్ప ఏమీ కాదు. జూరాలకు గత సంవత్సరం రు. 28 కోట్లు ఖర్చు పెట్టారు తిరిగ రు. 25 కోట్లు ఖర్చు పెడతామన్నారు. పూర్తి చేయడానికి ఇంకా డబ్బు కావాలి.

భీమా ఎత్తిపోతల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాకు దాహార్తిని తీర్చేది. ఆ జిల్లాకు ప్రత్యేకమైన ప్రాజెక్టులు ఏమీ లేవు. రాయలసీమకు కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. భీమా తప్ప మహబూబ్‌నగర్ జిల్లాకు మరొకటి లేదు. భీమా ఎత్తిపోతల పైన దురదృష్టం రు. 10 లక్షలు ఖర్చు పెట్టారు. మరో రు. 10 లక్షలు ఖర్చు పెడతామంటున్నారు. భిక్ష వేస్తున్నారా? లేక ప్రజలు అక్షయపాత్ర పట్టుకు వచ్చారా? ఈనాడు ఎన్నో సమస్యలు వచ్చాయి. ఇవన్ని ఎప్పుడు ఎలా పూర్తి చేస్తారు? పులిచింతలకు గత సంవత్సరం రు. 4 కోట్లు ఖర్చు పెట్టారు. తిరిగి ఇప్పుడు రు. 5 కోట్లు పెడతామంటున్నారు. పులిచింతల ప్రాజెక్టును చేపట్టడానికి ప్రజలు ముందుకు వచ్చి తమ స్వంత డబ్బు పెడతాము అంటున్నారు. వారిని అభినందించాలి. అలాంటి దృక్పథం చాలా అవసరం. బడ్జెట్‌లో కేటాయింపులు లెక్క పెట్టి చేస్తే కాదు. పిండి కొద్ది రొట్టె అన్నారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు అన్నిటికి సమంగా వడ్డించారు. అంతకంటే వడ్డించడానికి డబ్బు లేదు. కాబట్టి జాగ్రత్తగా వడ్డించామన్నారు. కాని ఏమీ అడిగినా అంతకంటే సమాధానం లేదు. కాని ఇలా వడ్డించుకుంటా పోతే ఎన్ని సంవత్సరాలు గడిచినా, ఎన్ని దశాబ్దాలు గడచినా పూర్తి కావు. దూరదృష్టి అవసరం. ప్రత్యేకమైన దృష్టి అవసరం. ద్రవ్యోల్బణం రేటు 10 శాతం కనపడుతోంది. ఇంకా 14, 15 ఆచరణలో 20 శాతం పెరుగుతుంది. 10 నుంచి 20 శాతం పెరుగుతున్న ద్రవ్యోల్బణం రేటులో రోజు రోజుకు మెటీరియల్ ధర, కూలీల రేటు పెరుగుతున్నది. ప్రాజెక్టులకు కేటాయింపులు ఇంక్రీజ్ చేయాలి. చేస్తామా?

గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి పెంచిన రేటు ద్రవ్యోల్బణంతో పోలిస్తే సరిపోవు. అయినప్పటికి ఇంకా పెరిగితే చేసేదేమయినా ఉందా? ఈ లెక్కన చూస్తే వచ్చే దశాబ్దం కాదు 5 దశాబ్దాలు ప్రయత్నించినా ఈ ప్రాజెక్టులు పెలుగు చూడలేవు. పూర్తి కాలేవు. కాలువలలో నీళ్లు రావు. రైతులు పంట పండించే అదృష్టకరమైన రోజులు రావు. దీనికి మీ సమాధానం ఏమిటి? ఎవరికి వారే ప్రశ్నించుకోండి. ఇవ్వాళ కాదు, ఈ

బడ్జెట్‌లో కాదు. వచ్చే మూడు సంవత్సరాలలో 9వ పంచవర్ష ప్రణాళిక రాబోతోంది. 9వ పంచ వర్ష ప్రణాళికలోనయినా పూర్తి చేయడానికి ఉపాంచాలి. తరువాత ప్రణాళిక రావడానికి అర్ధ సంవత్సరమే ఉంది. వచ్చే 5 1/2 సంవత్సరాలలో ఆంధ్ర దేశంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తామా? రెండు వేల సంవత్సరం రాబోతోంది. అది ఒక భయంకరమైన దుస్థితి. రెండు మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామా? వనరులు ఇలా ఉన్నాయి. బయట నుంచి వనరులు సమీకరించాలి. ఎన్.ఆర్.ఐ. లను ఆకర్షించాలి. బ్యాంకులను అప్పులడగాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు ముందుకు వస్తారు. రైతులు ముందుకు వస్తారు.

కృష్ణా జిల్లాలో చేయవలసినది పులి చింతల ఒక్కటే. అదే ఆధారం కాబట్టి తీసుకోండి. ఏ ఏ ప్రాజెక్టులు ఏ ఏ జిల్లాలో ఉంటే ఆ రైతాంగం ముందు అపీల్ చేయండి. నన్ను అడిగితే ఆ జిల్లాలో ప్రాజెక్టుల గురించి అక్కడి శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు ప్రముఖులతో – కర్నాటక లాగా సంఘం వేయండి. వారికి ప్రత్యేకమైన అధికారాలు ఇవ్వండి. కార్పొరేషన్ చేయండి. డబ్బు సంపాదించుకోమని చెప్పండి. ప్రజల దగ్గర బాండ్స్ తీసుకోమనండి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్.ఆర్.ఐ. లను కంటాక్ట్ చేయండి. ఈ విధంగా మీరు రు. 5, 7, 20 కోట్లు కేటాయిస్తే చాలవు. మీరు కాదు కనా, నేను కాదు కగా మనం అందరం జీవిత కాలంలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేము. ఈ వాస్తవం తెలుసు. ఆచరణలో చేయకపోవడం హిపోక్రసీ అంటారు. తెలిసి తెలియని వాళ్లకు చెప్పలేము. లెటజ్ నాట్ బి హిపోక్రటిక్, లెటజ్ బి వెరీ ప్రాక్టికల్. వచ్చే 9వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికైనా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేద్దాము. రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వం డబ్బులు కేటాయిస్తున్నా అంతకంటే మనం దిగజారి ప్రత్యేక పాత్ర వహించాలి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయుల దగ్గర, బ్యాంకుల దగ్గర అప్పో సప్పో చేసే పద్ధతిలో ప్రణాళిక తయారు చేయండి. ప్రతి 12.30 ప్రాజెక్టు విషయంలో ప్రజలతో కూడిన, ప్రజాప్రతినిధులతో కూడిన ఒక సంస్థను మ. ఏర్పాటు చేసి – జల సిగమం అని కర్నాటక వారు ఏర్పాటు చేశారు – అమలు చేస్తే బాగుంటుంది. నేను కర్నాటక ప్రాజెక్టును స్వయంగా చేశాను. ఒక తేదీన పెట్టుకొని 1999, డిసెంబర్ నాటికి పూర్తి కావడం కోసం ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3, ఫేజ్ 4 అని పెట్టుకున్నారు. అది వారు పూర్తి చేస్తారు. దాన్ని పూర్తి చేయడం కోసం వందల వేల కోట్ల రూపాయలను వారు సంపాదిస్తున్నారు. వారు మనతో కలహించి పట్టుదలతో చేయవచ్చు. మనం క్రింద వున్నాము కాబట్టి మనకు కలహం లేదు. కానీ రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే, ప్రజల సమస్యలు తీరాలంటే, ఉత్పత్తులు పెరగాలంటే ప్రాజెక్టులు కట్టకుండా సాధ్యం కాదు. వ్యవసాయం లేకుండా పరిశ్రమలు రావు. వ్యవసాయాధార పరిశ్రమలే ప్రపంచంలో మూలాధారంగా వున్నాయి. వ్యవసాయాభివృద్ధి కొరకు, ఉత్పత్తి, ఉపాధి కొరకు, గ్రామీణాభివృద్ధి కొరకు ఈయొక్క జలవనరులు చాలా ముఖ్యం.

మెనార్ యిరిగేషన్ గురించి చెప్పనక్కరలేదు. జీత భత్యాలు పోగా రు. 95 కోట్లు కేటాయించారు. ఈ రు. 95 కోట్లతో ఏమి చేస్తారు? ఒక్క జిల్లాకు కూడా సరిపోని

పరిస్థితి వుంది· ఒక్కొక్క జిల్లాలో చెరువులు, కుంటలు పదులు, ఏబదుల సంఖ్యలో గండ్లుపడి తెగిపోయి, గత ఐదు, ఆరు సంవత్సరాలుగా వున్నాయి· పూడ్చేవాడు లేడు, అడిగేవారు లేడు· ఈ పద్ధతి సరి అయినది కాదు· మీరు కాంట్రాక్టర్ల వ్యవస్థను అమూలాగ్రంగా సంస్కరించండి· దాన్ని తొలగించండి· అభివృద్ధి చెందిన దేశాలను ఉదాహరణగా తీసుకోండి· ఆగ్నేయ ఆసియా, చైనాలను తీసుకోండి· ముఖ్యంగా చెరువులు, గుంటలు, ప్రాజెక్టుల విషయంలో ప్రజల ప్రత్యక్ష పాత్ర 75 నుండి 80 శాతం వరకు వుంటుంది· అక్కడ శ్రమదానం ప్రధానంగా వుంటుంది· శ్రమ దానాన్ని ఆకర్షించే ప్రభుత్వం చాలా అవసరం· కాంట్రాక్టు విధానాన్ని అమూలాగ్రంగా సంస్కరించండి·ప్రజలు ప్రత్యక్ష పాత్ర వహించేలా చేయండి· ప్రజలకు అధికారాలు యివ్వండి· అధికారులకు ప్రోత్సాహం కల్పించే ఏర్పాటు చేయండి· డబ్బు న్యాయంగా పంపకం చేస్తే, ప్రభుత్వం రు· 95 కోట్లు యిస్తే మరొక రు· 95 కోట్ల కొరకు ప్రజలు తప్పక సహకరిస్తారు· ప్రజా సహకారంతో ప్రాజెక్టుల పునర్నిర్మాణం జరగాలని. పూర్తి కావాలని, అది లేకపోతే, ఆ దృష్టి మీకు లేకపోతే సత్వరం పూర్తి కావని చెబుతున్నాను· ఏదో రెండేళ్లో, మూడేళ్లో పరిపాలన చేసుకుంటాము· దానికి అవసరమైన చిన్న, పెద్ద రాజకీయాలు చేసుకుంటాము అనే పద్ధతిని అవలంబించడం సరి కాదు· దూరదృష్టితో, న్యాయబద్ధంగా రాష్ట్ర ప్రగతిని ప్రధానంగా పెట్టుకొని ఆలోచించాలని మనవి చేస్తున్నాను·

మన రాష్ట్ర ఆర్థిక దుస్థితిని గురించి మరలా, మరలా చెప్పనక్కరలేదు· అధ్యక్ష, తమకు బాగా తెలుసు· అధ్యక్ష, పారిశ్రామికాభివృద్ధి రేటు చెప్పుకోదగ్గ విధంగా 13·2 శాతం పెరిగింది· విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తి 44 మెగావాట్లు మాత్రమే పెరిగి మొత్తం 6155 మెగావాట్లకు చేరుకుంది· డిస్ట్రిబ్యూషన్ పెరిగింది· పంప్‌సెట్స్ 16 లక్షల 43 వేలకు పెరిగాయి· ఏమీ పెరిగింది· 20 శాతం కూడా పెరగలేదు· బయట అవసరాలు, పంప్‌సెట్స్, పరిశ్రమలు పెరిగాయి· విద్యుచ్ఛక్తి లోటువల్ల మనం వాటిని ప్రోత్సహించలేక పోతున్నాము· అందువల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి బాగా పెరగాలి· ఈనాటి సాంకేతిక ప్రపంచంలో అత్యంత కీలకమైంది, అత్యంత ప్రధానమైంది విద్యుచ్ఛక్తి· విద్యుచ్ఛక్తిని ఎంతవరకు మ్యానుఫ్యాక్చర్ చేశామనేది చర్చనీయాంశం కాదు· పబ్లిక్ సెక్టార్‌లో, ప్రైవేటు సెక్టార్‌లో, స్వంత డబ్బుతో, విదేశీ డబ్బుతో, వడ్డీ ఎక్కువయినా, తక్కువయినా తెచ్చుకోవాలి· రాజకీయాలు లేకపోతే చాలు· అభివృద్ధి నియంత్రణ చేసే పద్ధతి లేకపోతే చాలు· అవసరంగా, అనివార్యంగా డబ్బు తెచ్చుకోవాలి· ఖర్చు పెట్టాలి· ఇందులో బేధాభిప్రాయం లేదు· ప్రభుత్వం ఒక ప్లాను తయారు చేసింది· గెస్టేషన్ పీరియడ్ ఆరు మాసాలో, సంవత్సరమో పెట్టి ప్రాజెక్టులను పెడతామని అన్నారు· దీర్ఘకాలికం అన్నారు· కానీ ప్రయత్నం స్లోగా వుంది· త్వరగా ప్రయత్నం చేసి ప్రతి సంవత్సరం పెరుగుతున్న – 22 శాతం 25 శాతం పెరుగుదల – విద్యుత్ వాడకం శాతాన్ని దృష్టిలో వుంచుకొని, అందుకు అనుగుణంగా ప్రణాళిక తయారు చేయకపోతే అవసరాలు తీరవు· రోజుకు 9 గంటలు రైతులకు విద్యుచ్ఛక్తినీ యిచ్చి, వారిని అదుకున్నామని అన్నారు· చాలా సంతోషం·

రైతులు సంతోషపడ్డారు. పంటలు ఎండకుండా వున్నందున బ్రతికోస్తాని అన్నారు. మరలా ఎండాకాలం వచ్చే నాటికి అనేక యిబ్బందులు రావచ్చు. యుద్ధ ప్రాతిపదిక మీద విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తిని, జనరేషన్ శక్తిని ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ శక్తిని, 20 శాతం మేరకు ఎక్స్‌పెన్షన్ చేసుకోవడానికి అవసరమైన పనులను యిప్పటి నుండే మీరు ప్లాన్ చేసి, 9వ పంచవర్ష ప్రణాళిక నాటికి ఫరవాలేదు, బ్రేక్‌ఈవెన్ అయినాము. విద్యుచ్ఛక్తి అవసరాలకు అనుగుణ్యంగా ఉత్పత్తిని పెంచుతున్నాము. డబ్బు సంపాదించుకుంటున్నాము అనే స్వయంపోషకత్వం విద్యుచ్ఛక్తి రంగంలో సాధించాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

వ్యవసాయోత్పత్తులు చాలా దెబ్బతిన్నాయి. ప్రత్యేకించి ఆహారధాన్యాల పంటల ఉత్పత్తి విస్తరణ 66-54 లక్షల హెక్టార్లకు తగ్గింది. వ్యవసాయ సాగు విస్తీర్ణం 3-3 శాతం తగ్గింది. ఉత్పత్తి కూడా 3-9 శాతం తగ్గింది. ప్రతి సంవత్సరం, 3 శాతమో 4 శాతమో, 5 శాతమో పెరగవలసిన ఉత్పత్తి తరిగిపోవడానికి గల కారణాలను చెప్పలేదు. మహా అయితే వర్షాభావం కారణం అంటారు. ఒక్కొక్కసారి అధిక వర్షాలు పడతాయి. ఒక్కొక్కసారి కొంతకాలం వర్షాలే పడవు. ఇది సర్వసాధారణం అయిపోయింది. వ్యవసాయం దెబ్బతింటే రాష్ట్రం బ్రతికే పరిస్థితి లేదు. వ్యవసాయం దెబ్బతినడానికి గల కారణాలను పరిశీలించి, విశ్లేషించి, శాసనసభలో తెలియజేయాలని ప్రత్యేకించి మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, హోల్‌సేల్ ధరల విషయం చెప్పనవసరం లేదు. ఈనాడు మునమంతా, శాసనసభ్యులం అయినప్పటికీ, మనం కుటుంబంలో అనేక సరుకులను కొనుక్కొని బ్రతుకుతున్నాము. ఈనాడు ధరవరల పెరుగుదల రాష్ట్ర ప్రజల మూలగను పీల్చుతున్నాయి. ఆర్గనయిజ్డ్ మరియు అనార్గనయిజ్డ్ సెక్టార్‌లో వున్న 75 శాతం నుండి 80 శాతం వరకు వున్న శ్రమ జీవులు ఈ ధరల పెరుగుదలవల్ల సతమతం అవుతున్నారు. ఇన్ ఫ్లేషన్ రేటు 4 నుండి మూడు శాతానికి తగ్గడం చూశాము. కానీ మరలా పెరుగుతున్నది. హోల్‌సేల్ ప్రైస్ యిండెక్స్ చూస్తేఅది ఎప్పుడూ పెద్దగా తగ్గడం లేదు. అది 8 నుండి 10 శాతం వరకూ వుంటున్నది. హోల్‌సేల్ ప్రైస్ యిండెక్స్ 8 శాతం వుంటే రిటెయిల్ ప్రైస్ యిండెక్స్ రెట్టింపు వుంటుందని ఆర్థికశాస్త్రవేత్తలు చెబుతున్నారు. రిటెయిల్ యిండెక్స్ పెరుగుదల సందర్భంలో ఏ విధంగా ప్రజలయొక్క కనీస అవసరాలు తీర్చాలో, ఏరకంగా మినిమం వేజెస్ ఏర్పాటు చేయాలో, ఏ విధంగా జీతభత్యాలు పెంచాలో, ఏవిధంగా బడ్జెట్ పైన భారం పడుతుందో, వీటన్నింటికి అనుగుణంగా ఉత్పత్తిని పెంచవలసి వుంటుంది. రాష్ట్రాభివృద్ధికి ఉత్పత్తిని పెంచడం తప్ప మరొక మార్గం లేదు. డిఏ. పెంచకుండా ఉద్యోగులను, యస్.యం.ఆర్.లను వుంచలేము. వర్క్ ఛార్జ్డ్ ఎంప్లాయీస్‌ను తీసివేయలేము. ఐదేళ్ళు పని చేస్తే వారు పర్మనెంట్ కావాలి. జీతభత్యాలు, డిఏ. పెంచవలసిందే. అటువంటప్పుడు ప్రభుత్వానికి ఆదాయం కావాలి. ఆదాయం ట్యాక్సెస్ ద్వారా వస్తుంది. పన్నులు వేయకుండా ఆదాయం రాదు. రాష్ట్రంలో ఉత్పత్తులను పెంచాలి. అందుకొరకు అత్యంత తీవ్ర ప్రయత్నం చేయాలి. యుద్ధ ప్రాతిపదిక మీద వ్యవసాయోత్పత్తులు, యితరత్రా ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేయండని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్లో తలసరి ఆదాయం 4.33 శాతం మాత్రమే పెరిగింది. గత రెండు, మూడు సంవత్సరాలతో పోల్చితే యిందులో కొంత తగ్గింది కూడా. ధరవరల పెరుగుదల వల్ల అధోగతిపాలు అవుతున్నామనేది మనవి చేస్తున్నాను. ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు, సేకరించిన పన్నులో 88.9 శాతం అని అంటున్నారు. విధిలేదు, గత్యంతరం లేదు. ఇది వాస్తవం. దీన్ని తగ్గించాలంటే ఉత్పత్తి, ఆదాయం పెరుగుతే ఈ శాతం సేమరల్గా తగ్గుతుంది. వారి ఆదాయం తగ్గించడానికి వీలులేదు. డిఏ తగ్గించలేము. వారి సౌకర్యాలు తగ్గించలేము. అనివార్యమైన ఉద్యోగాలు యివ్వకతప్పదు. అట్లాంటప్పుడు రాష్ట్రం యొక్క మొత్తం ఆదాయం పెరుగుతే, పన్నులు పెరుగుతే, ఆశాతం తగ్గుతుంది తప్ప, వారి తలకాయలు తేస్తే ఆదాయం వస్తుందనే వాదన సరి అయినది కాదు. ఇది దయనీయమైన పరిస్థితి, గత్యంతరం లేదు. దారిద్ర్య నిర్మూలన గురించి నిన్న నేను ఒక మాట అన్నాను. దారిద్ర్యాన్ని పారద్రోలాలి. అందుకు ఉత్పత్తినీ పెంచాలి. పెరిగిన ఉత్పత్తి కూడా కొంతమంది దుర్మార్గులైన ధనవంతుల చేతుల్లో కేంద్రీకృతమై వుంది. భూస్వాములు అనే మాట నేను అనను. భూస్వాములు అనే మాట వినగానే కొంతమందికి ఎలర్జీ వస్తుంది. ఎక్కడున్నారు భూస్వాములు అంటారు. భూములు లేవు, సీలింగ్ చట్టాలు వచ్చాయి. నామకార్థం చట్టాలు వచ్చాయి. భూస్వాములు అనే పదాన్ని ఉపయోగించాలనే ఉత్సుకత నాకు లేదు. రాజులు, నవాబులు, జాగీర్దార్లు, జమీందారులు యిప్పుడు లేరు. అంతకంటే తీవ్రమైన, అంతకంటే ఘనులైన, అంతకంటే ఎక్కువ దుర్మార్గమైన శక్తి కేంద్రీకృతమైన ధనస్వాములు 12.40 వచ్చారు. భయంకరమైన ధనస్వాములు – వారు ధనాన్ని బ్రహ్మాండంగా ఖర్చు మ. పెడుతున్నారు. విదేశాల బ్యాంకుల నుంచీ స్వదేశీ బ్యాంకుల నుంచి ఎక్కడ నుంచో తెచ్చిపెట్టుకుని చట్ట బద్ధమైన అధికారాన్ని సంపాదించి, అధికారాన్ని కొల్లగొట్టి ఏదైనా చేయగలుగుతారు ధనస్వాములు, వారి వర్గము భారతదేశంలో రాజ్యం చేస్తున్నది. ఆంధ్రదేశంలో మినహాయింపు లేదు. ఆంధ్రదేశంలో బాగా పాతుకుని పోతావున్నది. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. అలాంటప్పుడు ఎలా చేయాలి దీన్ని? దీనికి ఒక విరుగుడు మార్గము వుంది. ఆ విరుగుడు మార్గము – అదృష్టవశాత్తూ మన అశోకగజపతిరాజుగారి చేతిలో ఆ దండము వున్నది. ఆ ఆయుధం వున్నది. వీరు ఎక్కడ వున్నారో, వీరి ఆస్థులు ఎక్కడ ఉన్నాయో, వీరు ఏ ఏ ప్లాట్లు కొంటున్నారో, ఏ ప్లాట్స్ కడుతున్నారో, ఏ విధంగా డబ్బు ఉపయోగిస్తున్నారో, అందరి దగ్గర డబ్బు మీద పన్ను వేయకపోయినా, డబ్బు వెచ్చించేదాని మీద వేయండి? విపరీతంగా వేయండి? అనేక పద్ధతులతో వేయండి? స్వార్థమైన లంచగొండి తనానికి అస్కారం లేకుండా వేయండి? అప్పుడు మంచి పరిపాలన వస్తుంది. డబ్బు లేదని అంటే మేము ఒప్పుకోము. బాధపడే రోజుల్లో యీ విధంగా మనం డబ్బును పెంచుకునే అవకాశం వున్నది. వెయ్యి కోట్లు – రెండు, మూడు వేలకోట్ల రూపాయలు భవిష్యత్తులో – రెండు, మూడు ఏళ్లలో అదనపు ఆదాయాన్ని పెంచుకునేటటు వంటి మంచి అవకాశాలు వున్నాయి. దానిపై ఎక్కువరు కమిటీ వేయండి? పరిశీలన చేయండి? తప్పకుండా డబ్బు వస్తుంది. సేల్స్ టాక్సు అనేక మార్గాలను ఉపయోగించి

పేదలపై పన్నులు వేసే పద్ధతి సరైంది కాదు· మీకు తెలియనిది కాదు· ప్రపంచ వ్యాప్తంగా అంగీకరించారు· భారతదేశంలో శాస్త్రవేత్తలు రిపీటెడ్‌గా చెపుతున్నారు· ఇండైరెక్ట్ టాక్సెస్ – పరోక్షపన్నులు ఇప్పటికే సాచురేషన్ పాయింటుకు వచ్చాయి· 'Direct Taxes system is the only progressive Taxation system" ఎంతో మంది శాస్త్రజ్ఞులు చెపుతున్నారు· డైరెక్ట్ టాక్సెస్ ఎందుకు వేయడం లేదు, ఇవాళ వేయవద్దు ఫలానా, ఫలానా అని చెప్పారు, ఎన్నెన్నో చెప్పారు· ఏ విధంగా డబ్బులు వున్నాయి – ఎక్కడ నించి వస్తున్నాయి· ఎవరినో విమర్శించడం కాదు· బిల్డింగ్సు, ప్లాట్సు కొననేయండి? ఎకనమిక్ యక్టివిటిని పెట్టండి కాని, ప్రభుత్వానికి రావలసిన సరైన వాటా తీసుకోండి· రాష్ట్ర ప్రజలకు రావలసిన ధనాన్ని, వీధి నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంపాదించి తీరాలి· అవసరమైతే కఠినమైన చర్యలు తీసుకోవాలని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను· సబ్సిడీల మీద బ్రతకమంటారా? సిన్న మా సోదరులు అన్నారు· మేరు మాకు చేస్తే భూసంస్కరణలు చేస్తే కనీసవేతనాలుయిస్తే, మా అవసరాలు తీర్చగలిగే శక్తి వుంటె, మేము ప్రభుత్వానికి పన్ను ఇస్తే, శ్రామిక వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం దగ్గర డబ్బువుంటె, రెండు రూపాయల కిలో బియ్యం మూడున్నరకు పెట్టి అడుక్కుతినే బ్రతకాలని అత్మగౌరవం వున్నవారు ఎవరు అయినా ఒప్పుకోరు· ఇవాళ నీటంగా కొండామంటె, ఆ మూడున్నర కెజీ బియ్యం కొరకు ఇంతకుముందు రెండున్నర కెజీ బియ్యం కోరకు ప్రజలు క్యూలో వున్నారు· అనేక మంది స్త్రీలు, కార్మికులు పేదవారు తీడుతున్నారు· 10 గంటలు కిరోసిన్ కొరకు వేచి వుండాలి, ఇంత ట్రెమ్ పాడు అయిపోయింది, ఇదే ట్రెమ్‌లో 10 రూపాయలు, 50 రూపాయలు సంపాదించుకునే వాన్ని అనుకుంటున్నారు· ప్రభుత్వంపైన ఈసడించుకుని, పిసిగిపోయి, విధిలేక నీలబడి సంపాదించుకుంటున్నారు· కాని అత్మగౌరవం వున్నవారు యిటువంటి సబ్సిడీలకు తలవొగ్గేవారు కారు· మాకు కూడా సబ్సిడీలను యివ్వాలనే ఉద్దేశ్యం లేదు; అన్ని పార్టీలకు లేదు· కాని గత్యంతరం లేదు; విధి లేదు; పస్తులుపడుతున్నారు· ఇబ్బందిలో ఉన్నవారిని అదుకోకపోతే మరో మార్గంలేదు· కాని, అధ్యక్షా, ఇంకొకటి మనవిచేస్తున్నాను· ధనార్జనా వర్గానికి యీరోజు 12 తలకాయలు, 24 చేతులు వున్నాయి· ఎక్కడ చూసినా కనిపిస్తారు· ఇవాళ, గ్రామ సీమల్లో సబ్సిడీలు యిస్తుంటె – యీ రెండు రూపాయలకు కెజీ బియ్యాన్ని సబ్సిడీపై కాజేస్తున్నారు· మళ్లీ మళ్లీ మనవి చేస్తున్నాను· దానిని మూడున్నరకు సవరించారు· ఇవాళ సబ్సిడీలు ఖచ్చితంగా 50 పర్సెంటు సద్వినియోగం కావడం లేదు· అవసరంలేని వారు దానిని తీసుకుని భోంచేస్తున్నారు· ఇది అవసరం లేనివారికి ఇస్తున్నారు అని ఎం·ఆర్·వొకు కూడా తెలుసు· అధికారులకు తెలుసు· దీనిని అరికట్టడానికి ఏమి చేస్తున్నారు? ఎవరు అరికట్టాలి? అందరూ పంచుకుంటున్నారు; భాగాలు ఉన్నాయి· అనధికారులకు, అధికారులకు భాగాలున్నాయి· దీనిని కూడా ఖర్చు చేయకపోతే ఎలా? ప్రభుత్వానికి కోపం వస్తుంది· పార్టీ కార్యకర్తలకు కోపం వస్తుంది· ఇ విధంగా అనుకోండి· ఇవాళ మీరు రెండు రూపాయలకు కెజీ బియ్యంను మూడున్నరచేసినా, నాలుగున్నరచేసినా, దీనిలో 50 పర్సెంటు, 60 పర్సెంటు అనర్హులు అయినవారికి అనవసరంగా పోతున్నాయి· డబ్బులన్ని వృధా చేస్తున్నాము· యీవిధంగా సబ్సిడీలు పెంచేసి

పన్నులు వేస్తున్నారు· సబ్సిడీలను భోంచేసే వర్గము వున్నది, భోంచేస్తున్నారు· ఎక్కడ పచ్చగా వుంటె అక్కడ మేస్తారు· ఈ ధనార్జనా వర్గం ఎక్కడ పచ్చగడ్డి కనిపిస్తే అక్కడ అందులో చొరబడతారు; అవసరానికి పెట్టుబడి పెడతారు· భోంచేస్తారు· అలాగే, ఒక సబ్సిడీ బియ్యానికి మీరు ఎన్ని రూపాయలు యిస్తున్నారు· రూరల్ డెవలప్‌మెంటు కింద, డి·ఆర్·డి·ఎ· లాంటి అనేక పథకలు వున్నాయి· వాటిని పరిశీలన, విశ్లేషణ చేయండి, రెవ్యూ చేయండి? కే·శే· రాజీవ్ గాంధిగారు చెప్పినట్లు 17 పర్సెంటు మాత్రమే పేదవారికి చేరుతుంది, అన్యాయం అన్నారు· 20 – 25 పర్సెంటు చేరవచ్చు· ఇంకా 75 పర్సెంటు మధ్యదళారీవారు అనవసరంగా అర్హత లేనివారు వృధా చేస్తున్నారు· దానిని అరికట్టండి? మీ ప్రభుత్వం, మా పార్టీ మీపార్టీ అంతా కలిసి పనిచేస్తే ఇక్కడ రాజకీయాలకు అతీతంగా అందరూ ప్రజా సంక్షేమాన్ని ఏర్పాటు చేయాలి· తప్పనిసరిగా వారికి మంచి పేరు వస్తుంది· విశ్వాసం కలుగుతుంది ప్రజల్లో – అందుకే నేను మనవిచేస్తున్నాను· కొదిపాటి కార్యవరణ చేస్తున్నా, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా, పన్నులు సద్వినియోగం కావాలని, దుర్మార్గుల చేతుల్లోకి పోకూడదని కోరుచున్నాను· వారిపై శాశ్వతంగా కఠిన చర్యలు తీసుకుని సంస్కరిస్తే, తప్పకుండా బాగుపడతాము అని మనవి చేస్తున్నాను· ఇక సబ్సిడీ భాగాన్ని వదిలి పెడుతున్నాను·

శ్రీ ఎం· శేషగిరి రావు:– చాలా సంతోషం – మీరు చాలా సీనియర్‌మోస్ట్ లెజిస్లేటర్· తప్పకుండా సజెషన్స్ ఇవ్వాల్సిందే, నడవాల్సిందే· ఒక డౌటుకూడా మాకు ఉన్నది, దానిని కూడా క్లారిఫై చేయండి? 5 వేలు, 6 వేల కొట్ల రూపాయలు పన్ను వేస్తున్నా అందులో రు· 5,400 కోట్లు దాకా ఎస్టాబ్లిష్‌మెంటుకు పోతుంది అనే మాటగా వదిలేస్తున్నారు· వెనుకకు వెళ్తున్నారు· మంచి సజెషన్ – ఇవ్వండి? ఎలాగైతే కిలో రెండు రూపాయల బియ్యం స్కీము మిస్‌యూజ్ అవుతుందో అలాగే ఎంప్లాయీస్‌పై పెట్టే ఖర్చు, జీతాలు విషయంలో సజెషన్స్ ఏమిటో కొద్దిగా చెపితే బాగుంటుంది·

శ్రీ సివాచ్· రాజేశ్వరరావు:– నేను వారితో అంగీకరిస్తాను· అధ్యక్షా, నేను గౌరవసభ్యుల అభిప్రాయంతో స్థూలంగా ఏకీభవిస్తున్నాను· అభ్యంతరం లేదు· కాని, మనమే కదా చేసింది; ఉద్యోగాలు ఏర్పాటు చేయడంలో మంత్రులు, ఎం·ఎల్·ఏలు, ఎవరికి తోచింది వారు వాగ్దానాలు చేసి ఉద్యోగాలు యిచ్చి, కార్పొరేషన్లు పెట్టారు· కార్పొరేషన్లపై కార్పొరేషన్లు, కోడిగుడ్లకు ఒక కార్పొరేషన్, కోడి మాంసానికి ఒక కార్పొరేషన్ పెట్టి విపరీతమైన ఉద్యోగాలు యిచ్చి రాజ్యాంగ బద్ధంగా, ఇవాళ వారికి సంక్రమించిన చట్టబద్ధమైన అధికారాలను, హక్కులను తీసివేసే అధికారం మీకు లేదు· విధి లేదు· అయితే ఏమీ చేయాలి· మరి, బాధ్యతగల ప్రభుత్వం ఇవాళ చంద్రబాబునాయుడుగారు అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ తీసుకువస్తామంటున్నారు· చాలా సంతోషం· అదృష్టవశాత్తూ ఆయన చురుకుగా, శ్రద్ధతో రాష్ట్రాభివృద్ధికి పరిపాలనా సంస్కరణలను అలోచిస్తున్నారు· అంటే, అందరికంటె ఎక్కువ సంతోషపడుతున్నాను· ఆయనకు సహకరించాలి· అధికారులు, అనధికారులు సహకరిస్తే సంస్కరణలు చేసినచో

పరోక్షంగా తమ విద్యుద్ధర్మాన్ని నిర్వహించగలుగుతారు. కాలయాపన చేయకుండా పనిచేస్తే బాగుంటుంది. యీపని మంచిది, ఆ పని చెడ్డది అని కాదు. కొంత మంది ఉద్యోగులు నేను యీపనిని మ్యాతమే చేస్తాను అనకూడదు. ఇరిగేషన్ అందులోనే తప్ప వేరే చోట పనిచేయను అంటున్నారు. ఉద్యోగ సంఘాలు అన్ని కలిసి పనిచేయాలి. వారిని సక్రమంగా ఉపయోగించుకోవాలి తప్ప వారిని వ్యతిరేకించరాదు. తీసివేసే అధికారంలేదు. న్యాయం కూడా కాదు. కార్పొరేషన్స్ గురించి ఒకటి మనవి చేస్తాను. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ పెట్టుకున్నాము. 1985-86లో పెట్టుకుంటే, ఇవాళ, 1983 కోట్ల పెట్టుబడి వుంది? ఇప్పుడు వారి ఆస్థులు మూడు వేల కోట్లు రూపాయలు పెట్టుబడి 12.50 మ. వున్నాయి. వాటి వల్ల ప్రభుత్వానికి ఎంత అదాయం వస్తోందంటే రు. 5 లక్షల అదాయం వస్తోంది. అంటే 0.55 శాతం మాత్రమే అదాయం వస్తోంది. శ్వేతపత్రంలో చర్చించాము. ఇటువంటి కార్పొరేషన్లను ఏ 15 కో, 16 కో తగ్గించినా, లేక పెంచినా వాటిని సంస్కరించవలసిన అవసరం వుంది. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తున్నాను. కార్పొరేషన్లు నష్టదాయకంగా అయినాయి కాబట్టి, నష్టాలపాలు అయినాయి కాబట్టి రద్దుచేయడం, లేదా అమ్మివేయడం, ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసి కోట్లు సంపాదించే ఆలోచన ఈ జాతికి సరి అయినదీ కాదు. పబ్లిక్ సెక్టార్ అయితేనేమి, ప్రైవేటు సెక్టార్ అయితేనేమి? పబ్లిక్ సెక్టార్ అంటే ఎవరిదో సొమ్ము, మన సొమ్ము కాదనే దృష్టి పనికిరాదు. తలా కాస్త తిందామనే విధానం మంచిది కాదు. ఆర్.టి.సి బాగా పని చేస్తోంది పబ్లిక్ సెక్టార్‌లో ఉన్నప్పటికీ, అటువంటి సంస్థలు వుంటే అనందిస్తాము; వాటి కెపాసిటీ యింప్రూవ్ చేయాలి. కొన్ని కార్పొరేషన్లు ప్రభుత్వ జాగీర్లుగా పెట్టుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంకో 304 వుంది. త్వరగా కానీయండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్ష, దీనికి సంబంధించి ఒకటి మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి ఎలావుందనేది తీసుకుందాము. సింగపూర్ తీసుకోండి, మలేసియా తీసుకోండి. సౌత్ కొరియా తీసుకోండి. ఇక్కడ రెండు, మూడు రెట్ల అభివృద్ధిని సాధించడానికి ప్రధానకారణం పబ్లిక్ సెక్టార్‌ను సక్రమంగా నిర్వహించి, తద్వారా ప్రభుత్వానికి డైరెక్టు అదాయం సంపాదించడమే. కానీ పన్నుల ద్వారా మాత్రం కాదు. అది ప్రభుత్వ సంపాదన. పబ్లిక్ సెక్టార్‌లో వున్న పరిశ్రమలను అధునికీకరణం చేసి, టెక్నోక్యాట్స్‌ను పెట్టి, టెక్నాలజీని డెవలప్ చేసి, వారికి స్వాతంత్ర్యం యిచ్చి, వారు లాభాలు సంపాదించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తే తప్పకుండా మనగలుగుతాయి. లాభాలు వస్తాయి. కానీ వాటిని రాజకీయాల కొరకు, అధ్యక్ష పదవుల కొరకు, కార్మికొరకు, టీడ్డింగుల కొరకు దుర్వినియోగం చేశారు. అందువల్ల నష్టాలు వస్తున్నాయి. పబ్లిక్ రంగ సంస్థలనుండి కేవలం రు. 5 లక్షలు మాత్రమే ప్రభుత్వానికి అదాయం వస్తోంది. దేశ వ్యాప్తంగా కూడా పరిస్థితి అదే విధంగావుంది. మన రాష్ట్రంలో వీటిని సంస్కరించాలని మనవి చేస్తున్నాను. త్వరితగతిన అటువంటి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వ రుణాల విషయానికి వచ్చినప్పుడు 1985 – 86 సంవత్సరంలో 1156 కోట్ల రుణం కాగా 1995 – 96 సంవత్సరం నాటికి రు. 1520.87 లక్షలు వచ్చింది పబ్లిక్ డెట్. మొత్తం లెక్కల ప్రకారం చూస్తే 19,679 కోట్ల రూపాయలు మార్చి, 1997 నాటికి మన రుణం వుంటుందని మంత్రిగారు పెచ్చరిక చేశారు. సుమారు రూ.20 వేల కోట్ల రుణంలో మనం పడబోతున్నాము. మన ఆదాయం మొత్తం అమ్ముకున్నా, ఈ రాష్ట్రాన్ని మొత్తంగా అమ్ముకున్నా సరిపోని పరిస్థితిలో రుణగ్రస్థులం అయినాము. అధ్యక్షా, యింటరెస్టు రేటు 11.3 శాతం వుండేది. ఈయొక్క రుణం మొత్తం పెరిగిన పరిస్థితిలో 96 నాటికి 28 శాతానికి పెరిగింది. ట్యాక్స్ రెవిన్యూలో రుణాల పాత్ర ఈ రకంగా వుంది. అందువల్ల దీన్ని ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత త్వరగా ఆర్థికాభివృద్ధి జరుగుతుంది తప్ప మరొక మార్గం లేదు. రుణం సుమారు రు. 20 వేల కోట్లు అయింది. అందులో రు. 14 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించవలసి వున్నది. అది గమనించండి. కేంద్రప్రభుత్వం కూడా మన ప్రభుత్వమే. కానీ కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో ఇంతవరకు న్యాయమైన ఫెడరల్ వ్యవస్థ లేకపోవడం వల్ల, సర్వాధికారాలు కేంద్రంలో కేంద్రీకరించబడడంవల్ల, మనం అప్పులు కేంద్రం నుండి ప్రధానంగా తీసుకోవడం వల్ల, ప్రతి సంవత్సరం రెండున్నర కోట్ల రూపాయల నుండి మూడు కోట్ల రూపాయలవరకు వడ్డీకడుతున్నాము. కేంద్రాన్ని మనం, అన్ని రాష్ట్రాలవారు కేంద్రం యిచ్చే అప్పులను చెల్లించలేకపోతున్నాము. అందువల్ల మారిటోరియం ప్రకటించండి' అని అడగవలసి వుంది. కేంద్రానికి రు. 14 వేల కోట్లు రుణపడివున్నాము. గత 40 సంవత్సరాలుగా కేంద్రం రాష్ట్రాలకు యివ్వవలసిన వాటా యివ్వకపోవడం వల్ల, అనివార్యంగా పెరిగిన అప్పులు భారంగా పెరగడంవల్ల మారిటోరియం యివ్వండి. సర్కారియా కమిషన్ రికమండేషన్స్ పరిశీలించండి. ఆ కమిషన్ వేసి పది సంవత్సరాలు అయింది. అందువల్ల మరలా నిపుణుల సంఘాన్ని వేయండి. సర్కారియా కమిషన్ నివేదిక ఆధారంగా, నిపుణుల సమావేశాన్ని ఏర్పాటు చేసి, దాన్ని పునరాలోచన చేయండి, దాని ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య ఎకనమిక్ ఫెడరలిజం చాలా అవసరం. ఎకనమిక్ ఫెడరలిజం లేకపోతే, మనం కష్టపడి సృష్టించి, డెవలప్ చేస్తే, పన్నులు మనకు కాకుండా కేంద్రానికి పోతాయి. ఆ పద్ధతి యికముందు చెల్లదు. ఈ రకంగా కేంద్రంతో చెప్పవలసి వుంటుంది. తెలుగుదేశం పార్టీ వంటి ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాలలో వచ్చాయి. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ వచ్చింది. నేషనల్ ఫ్రంట్ కార్యక్రమంలో యిది ఒక భాగం. తప్పకుండా ఎకనమిక్ ఫెడరలిజం చేయాలని, కేంద్రం నుండి రాష్ట్రాలకు వనరులు మళ్లించాలని చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– త్వరగా ముగించండి. 304 తీసుకోవలసి వుంది.

శ్రీ సివాచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, కొంచెం సమయం కేటాయించండి. చాలా ముఖ్యమైన పాయింట్స్ చెప్పవలసినవి వున్నాయి. అధ్యక్షా, కొన్ని ఉదాహరణలు చెప్పకతప్పదు. భారతదేశంతోబాటుగా స్వాతంత్ర్యం వచ్చిన థాయిలాండ్ వుంది. సౌత్ కొరియా, సింగపూర్, చైనాలు వున్నాయి. భారతదేశంలో ప్రతి పౌరుని తలసరి ఆదాయం

సంవత్సరానికి రు. 9,900. సౌత్ కొరియా వారి తలసరి అదాయం రు. 70 వేలు సంవత్సరానికి. సింగపూర్ వారి తలసరి అదాయం రు. 6 లక్షల 90 వేలు సంవత్సరానికి. చెన్నాలో తలసరి అదాయం మనకంటే మూడుంట్లు వుంది. అంటే 30 వేలు. వీరి తలసరి అదాయాలు ఎందుకు పెరిగినట్లు? నేను యిందాకే మనవి చేశాను. మన దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో తలసరి అదాయం పెరగాలంటే ముఖ్యంగా ఉత్పత్తులను పెంచాలి. వ్యవసాయాధార పరిశ్రమలు, ఉత్పత్తులు పెరగాలి. అందుకు సంస్కరణలు చేయాలి. అది ప్రధానమని మనవి చేస్తున్నాను. ఈ దీనావస్థ నుండి బయట పడాలంటే ఏమి చేయాలి? నేను యిందాక మనవి చేసినట్లు ధనాడ్య వర్గాలు, మన రాష్ట్రంలో మనం సంపాదించిన సంపాదనను కొల్లకొడుతున్నాయి. బ్లాక్ మార్కెట్ తయారయింది. ఢిల్లీలో గతంలో హోమ్ మినిష్టర్‌గా వున్న వోరా గారి రిపోర్టు చూస్తే పార్లల్ ఎకానమీ వున్నట్లుగా తెలుస్తోంది. ఇదివరకు పార్లల్ ఎకానమీ అన్నారు. ఇప్పుడు పార్లల్ గవర్నమెంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరెవరు? రాజకీయనాయకులు, అధికార బ్యూరోక్యాట్లు, క్రిమినల్స్. ఈ ముగ్గురు సియోక్రిమినల్స్, సియో పొలిటీషియన్స్, బ్యూరోక్యాట్స్, ముగ్గురు కలిసి ఒక వర్గంగా తయారై ఈ దేశాన్ని పరిపాలిస్తున్నారు. ఈ దేశాన్ని పరిపాలించేది పి.వి. నరసింహారావుగారో, దేవేగౌడ గారో కాదు. వేరే కూటమి, వేరే వర్గాలవారు వున్నారు. దేశంలోనే కాదు, రాష్ట్రంలో కూడా వున్నారు. గమనించండి. వారి అధారం ఏమిటి? డబ్బు. డబ్బు సంపాదించడం ఎలా? ప్రభుత్వానికి పన్ను ఎగ్గొట్టడం చట్టాలను ధిక్కరించడం. అందుకు మార్గాలు, లంచాలు యివ్వడం, పుచ్చుకోవడం. ఇది వారి వ్యాపారం. ఇది బాగా సాగుతోంది ఇది సాగుతున్నప్పుడు మీరు అభివృద్ధి చేయలేరు. అభివృద్ధి కష్టసాధ్యం. కొంతమంది వెనుకటి స్థాయి గవర్నమెంట్ కావాలని, కొంతమంది మిలటరీ గవర్నమెంట్ వస్తే సరిపోతుందని అంటున్నారు. కానీ ప్రజాస్వామ్యంలోనే చేయాలి. ప్రజాస్వామ్యంలోనే చేయాలంటే రాజకీయాలు చేయకుండా అభివృద్ధి కార్యక్రమాలను అందరము కాన్సెన్సస్‌తో, ఏకాభిప్రాయంతో సమస్య పరిష్కారానికి 100 పట్టుదలతో కృషి చేయాలి. ఇవాళ మన రాష్ట్రంలో బ్లాక్ మనీ మన బడ్జెట్ కన్నా మ. 40 శాతం ఎక్కువ ఉంది. అనధికార పూర్వకంగా అర్థశాస్త్రవేత్తలు లెక్కలు చెపుతున్నారు. ఇవాళ, అరు ఏడు వేల కోట్ల రూ.లు నల్లధనం చెలామణి అవుతున్నది. లెక్కలు చెపుతున్నారు. దానిస్థాన మీ కన్ను లేకుండా, వాడు మా పార్టీ వాడు, వీడు మా పార్టీ వాడు అంటూ, అది ముట్టుకోకూడదు, ఇది పట్టుకోకూడదు అని అంటూ ఉంటే, వాళ్ల అయిదు సంవత్సరాల పాలన మీద కోపం తెచ్చుకొని, వీళ్లను గెలిపించడం, వీళ్ల 5 ఏళ్ల పరిపాలన మీద ప్రజలు కోపం తెచ్చుకొని, వాళ్లను గెలిపించడం అనే దయనీయమైన ప్రజాస్వామ్యం ఈ దేశానికి పనికిరాదు. ఈ దేశానికి నిజమైన ప్రజాస్వామ్యం కావాలి. అభివృద్ధితో కూడిన సాంఘిక న్యాయం కావాలంటే మనమందరం కూడ ప్రజాస్వామ్యానికి నీతిబద్ధమైన రాజ్యానికి నీతిబద్ధమైన పరిపాలనకు అంకితం కావాలంటే అమూలాగ్రమైన సంస్కరణలు చేయాలని చెపుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాజేశ్వరరావుగారు, కంప్లీట్ చేయండి.

శ్రీ సివాచ్· రాజేశ్వరరావు:– అవినీతికి గల మార్గాలను చూసినపుడు లంచగొండితనం విశ్వరూపం ఎత్తింది· ఇంతవరకు ఈ విషయంపై ఎన్నో సార్లు చెప్పుకున్నాం· "ఇందుగలడని సందేహం లేదు ఎందెందు వెతికినా అందందు గలడు చక్రి సర్వోపగతుండు దానవాగ్రణి వింటే" అని· నవ్వులాటకు చెప్పడం కాదు· మన జీవితాల్ని, మన ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రజా జీవితాన్ని కలుషితం చేసి, రాజకీయ పార్టీలను భ్రష్టుపట్టించి, అనేకనేక రాజకీయ నాయకుల్ని నడి బజారులో నిలదీసిన పరిస్థితిలో ఈనాడు ఈ రాజ్యం ఏలుతున్నది· నేను మీకు ఇవన్నీ చెప్పనక్కరల్లేదు· మీకు తెలుసు· ఈ స్కాంలు అన్నీ ఈ అయిదేళ్లలోనే జరగలేదు· సుఖ్‌రాం కాదు దు:ఖ్‌రామ్· పబ్లిక్ సెక్టార్‌లో ఎక్కువ పరిశ్రమలు అభివృద్ధి చేస్తామని చెప్పి, డిస్‌ఇన్‌వెస్ట్‌మెంట్ చేసి, ప్రభుత్వానికి డబ్బు సంపాదించి, అభివృద్ధి చేస్తామనే నెపంతో, పనికి రాని పరిశ్రమలు పెట్టి, మంచి లాభాలు వస్తే, వాటిని దండుకొనే దుర్మార్గులు ఇటీవలే ఎన్నో బయట పడుతున్నాయి· హవాలా విషయం చెప్పనక్కర్లేదు· ఇప్పటికే ఆ కేసు నడుస్తున్నది· ఏ నోట విన్నా హవాలా కేసే· అదే విధంగా ఢిల్లీలో హౌకింగ్ స్కాం జరిగింది· ఈ కేసులో మంచి, మంచి గవర్నర్లు ఇరుక్కొన్నారు· యూరియా స్కాం గురించి చెప్పనక్కరే లేదు· అందులో మన రాష్ట్రి పేరు కూడ వచ్చింది· టెలడిల్లా స్కాం ఈ విధంగా అనేక స్కాంలు బయటపడుతున్నాయి· నేను ఇంతకు ముందే చెప్పినట్లు, వోరా కమిటీలో చెప్పినట్లు, రాజకీయ వేత్తలు తమ రాజకీయ అధికారాన్ని, దుర్వినియోగం చేసి, డబ్బు గల వారికి లొంగిపోయి, క్రిమినల్స్ చేయి పుచ్చుకొని, ఆస్తులను సంపాదించుకోవడానికి వారితో చేతులు కలిపిచేస్తున్న దుర్మార్గాల కారణంగానే ఈ రోజు భారతదేశానికి ఈ గతి పట్టింది· రైతులు పనిచేయక, కార్మికుల పనిచేయక కాదు, అందరూ పనిచేస్తూన్నారు, అందరూ శ్రమ పడుతున్నారు, కాని దుర్మార్గులైన ఈ మూడు శక్తులతో కలిసిపోయి, ఈ దేశాన్ని పూర్తిగా మూలుగ పీల్చినట్లు పీల్చివేస్తున్నారు· అది మన రాష్ట్రంలో కూడ ఉంది· దానిని కూడ మీరు కనిపెట్టండి· రాజకీయవేత్తలతోబాటు, అధికారులను, ప్రజలను ఈ సందర్భంగా హెచ్చరిక చేసి, ఇక ముందు ఈ రాష్ట్రంలో ఇటువంటివి ఏవి జరగకుండా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలసిందిగా మనవి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాజేశ్వరరావుగారు, కంప్లీట్ చేయండి·

శ్రీ సివాచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, వైనా గురించి ఒక విషయం చెప్పకతప్పదు· మన ముఖ్యమంత్రిగారు వైనా గురించి ఇంతకుముందు చెప్పారు· వైనా వరకు అక్కర్లేదు· మన దేశంలోనే వెస్ట్ బెంగాల్ గురించి చెపుతాను· వెస్ట్ బెంగాల్‌లో మార్క్సిస్ట్ పార్టీ ఇంకా బ్రతికి ఉందంటే, 20 సంవత్సరాల పాటు అయన (శ్రీ జ్యోతిబసు) అయిదుసార్లు గెలిచాడంటే అది ఒక వ్యక్తి యొక్క ప్రాముఖ్యత కాదు· ముఖ్యమంత్రి చాల పెద్ద మనిషి· అయితే కారణం ఏమిటంటే, ఆ రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడమే మూల కారణం· అది ఫిరస్థాయిగా ఉండిపోయింది· కౌలుదార్ల సమస్యను పరిష్కరించి, కౌలుదార్లను యాజమానులుగా చేసి, వారికి

సర్టిఫికేట్‌లు ఇచ్చి, బేతకల్ కాకుండా చూసి, వారికి శాశ్వతమైన హక్కులు ఇవ్వడం వల్లనే ఈనాడు బెంగాల్ రాష్ట్రం అభివృద్ధి చెందింది· రెండవది, వెస్ట్ బెంగాల్‌లో ప్రభుత్వోద్యోగులకు ఇక్కడలాగ స్వేచ్ఛ లేదు· స్వేచ్ఛ అంటే దుర్మార్గులు చేయడానికి స్వేచ్ఛ లేదు· ప్రభుత్వం అంటే భయపడతారు· మంత్రులంటే భయపడతారు· మంత్రులు తనిఖీ చేసినా, చేయకపోయినా, అక్కడ పార్టీ కార్యకర్తలు తనిఖీలు చేస్తున్నారు· పార్టీ కార్యదర్శి నుండి, గ్రామ కార్యదర్శి వరకు అక్కడి మండల ఆఫీసర్లను, తాసీల్దార్లను పట్టుకొని, సిలబీస్తున్నారు· ఇది అంతా వారు ప్రజల దగ్గరగా ఉండటం వల్లనే, ప్రజల విశ్వాసం చూరగొనడం వల్లనే ఆ విధంగా అభివృద్ధి చెందింది· అయితే మన రాష్ట్రంలో పెద్ద గ్యాప్ ఉంది· ముఖ్యమంత్రి అంటేనే కొద్దిగా భయపడుతున్నారుగాని, మంత్రులంటే భయం లేదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మన దగ్గర కూడ జరుగుతున్నది· కాకపోతే ఇక్కడి కార్యకర్తలు ఏమి చేస్తున్నారంటే, బాగా తినే ఆఫీసర్ల దగ్గరకు వెళ్ళి, వారికి కొంత పెట్టి, వీరు కొంత తింటున్నారు· కార్యకర్తలు ఆఫీసర్లను మేపుతున్నారు· అదీ అక్కడికి ఇక్కడికి ఉన్న తేడా·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:- బాగా చెప్పారు రాఘవరెడ్డిగారు, నేను కూడ 50వ దశకం నుండి·····

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:- మనకు వివాదాలు వద్దు· అసలు విషయం ఏమిటంటే నా అనుభవాన్ని చెపుతాను· రాఘవరెడ్డిగారు చాల చక్కగా గుర్తు చేశారు· వారినీ తప్పు పట్టవలసిన అవసరం లేదు· నేను శాసనసభ్యుడిగా 50వ దశకం నుండి 90వ దశకం వరకు ఉన్నాను· గతంలో భూముల గురించి, బంజరు భూముల గురించి పోలీసుల చేతుల్లో దెబ్బలు తింటే, తట్టుకోలేక, ఎం·ఎల్·ఏ·ల దగ్గరకు వస్తే, మేము మంత్రుల దగ్గరకి వెళ్లడం వారికి ఉత్తరాలు వ్రాయడం జరిగేది·

అయితే ఈనాడు నా దగ్గరకు వచ్చే వాళ్లలో 95 శాతం ట్రాన్స్‌ఫర్స్ గురించి, ప్రమోషన్ల గురించి, లేక తదితరమైన చెప్పలేని, చేప్పకూడని, కార్యక్రమాలకు సిగ్నల్ ఇవ్వాలని, పలానా మంత్రిగారికి చెప్పాలని అంటున్నారు· దానితోబాటు, అవతలి వ్యక్తుల దేనికయితే లొంగివోతారో తెలుసుకొని, అవి చేసి, ఉత్తరాల ద్వారా ఒత్తిడి తెచ్చి, రెండు ఉత్తరాలు కాకపోతే, నాలుగైదు ఉత్తరాలు వ్రాయించి చేకట్లో చెప్పించి చేయించుకొంటున్నారు· ఈ పద్ధతులకు ఎం·ఎల్·ఏ·లు దిగజారితే ఇక మనం శాసనసభ్యులుగా

కనీసం ఒక క్షణం కూడ ఇక్కడ ఉండటానికి వీల్లేదు. ప్రజాస్వామ్యం మనల్ని క్షమించదు. ఇందుకు అందరం బాధపడుతున్నాం. వారిని అదుపులో ఉంచలేదు. 1.10 మ. డబ్బుతో వారు కుబేరులైపోతున్నారు. ఒక ఉదాహరణ చెబుతాను. నీన్ను నక్సల్స్‌ట్లు చంపేస్తారు, నువ్వు చెడ్డ పనులకు అలవాటు పడ్డావని ఒక భూస్వామిని ఒక గ్రామంలో వారు హెచ్చరిస్తే, ఆయన హైదరాబాదు వచ్చి పదేళ్లలో 25 కోట్ల రూపాయలకు యజమాని అయ్యాడు. భూస్వామిగా అక్కడ మీ మాట లేదు. గానీ, యిక్కడ చాలా బాగుందండీ అన్నాడు. డబ్బు ఉపయోగిస్తే చాలు. 10 లక్షలు ఉపయోగించి వంద లక్షలు సంపాదించవచ్చునని అన్నాడు. మరి అర్బన్ ప్రాపర్టీస్, అర్బన్ బిల్డింగ్స్ను మీ దృష్టికి రావా? ఈ రాష్ట్రానికి ఒక యువకుడు ముఖ్యమంత్రిగా వచ్చాడు. పట్టుదలతో, కంకణం కట్టుకుని, సమస్యలు పరిష్కారం చేస్తానని, ఈ విషయంలో అధికారం పోయినా ఫరవాలేదని అన్నాడు. చాలా సంతోషిస్తున్నాం. మరి ఆచరణ కావాలి. పరిస్థితి చాలా భయానకంగా వుంది. ధనస్వాముల పద్మవ్యూహం ఛేదించి, శాశ్వతమైన స్వతంత్ర రాజ్యం కోరకు, పవిత్రమైన ప్రజా సేవ కొరకు, నిష్కర్షగా, నిర్భీతితో అమలు చేస్తే వచ్చే మూడేళ్లలో యిది స్వర్గసీమ అవుతుంది. డబ్బు వల్ల అది కాదు. వంద్రబాబునాయుడు, మంచివాడు, మా ఎం.ఎల్.ఎ మంచివాడు అని, మంచి పనిచేసే ప్రభుత్వం వచ్చిందని, దుర్మార్గాన్ని ఎదిరించే ప్రభుత్వం వచ్చిందని అనుకుంటారు. ఆసుపత్రులు, కాలేజీలు మాద్దాం. ఆసుపత్రులలో డాక్టర్లు లేరు. కాలేజీల విషయానికొస్తే, ఎవరినీ విమర్శించడం లేదు, ఒక లెక్చరరుకు ఒక ప్రైవేటు కాలేజీ, ఒక టీచరుకు ఒక ప్రైవేటు స్కూలు వుంది. ప్రతిరంగంలో ప్రభుత్వం అంటే నిర్లక్ష్యంగా వున్నారు. నిర్భయంగా వున్నారు. ఆస్తులు సంపాదించుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల నుంచి అమాంతం చెన్నా, సిట్టర్గాండు మాదిరి చేయాలని అనుకోవడం లేదు. మంచితనం పెంచండి. లంచగొండి తన్నాన్ని నివారించండి. మంచి పేరు తెచ్చుకోండి. జ్యోతిబసులాగా 20 ఏళ్లు వర్ధిల్లండి. మీత్రపక్షంగా వుండటానికి సంతోషిస్తాము. మా కొలమానం యిది. ఈ పరీక్ష నెగ్గితే మీరన్నట్లు మీత్రులం. లేకపోతే మా దారి, రైట్ రాయల్ దారి మాకు వుండనే వుంది. ఒంటరిగా పోరాడతాం. భయం లేదు.

శ్రీ టి. భర్తయ్య (పాలకొండ):- అప్పట్లో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు నిషేధించారు. దానికి ఎవరూ సపోర్టు చేయలేదు. అనాడు సపోర్టు చేసి వుంటే, ఈ రోజు యిలా వుండెదికాదు పరిస్థితి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమిటంటే, సంస్కరణల గురించి, ముఖ్యంగా భూసంస్కరణల గురించి, అగ్రికల్చర్ ల్యాండు సీలింగు యాక్టు గురించి, యింకా 4 లేక 5 లక్షల మిగుల భూముల గురించి, 30 లేక 35 లక్షల అటవీ భూముల పంపిణీ గురించి రెండు మూడు ల్యాండు కమీషన్సును వేయండి. చట్టబద్ధమైన అధికారాలు వాటికి యివ్వండి. అవసరమైన లబ్ధిదారులను వారు ఎన్నుకుంటారు. భూములను

నిర్ణయిస్తారు· పట్టాలు యిస్తారు· సమస్య పరిష్కారం అవుతుంది· అర్బన్ సీలింగు యాక్టు అమలులేదు· కేంద్రప్రభుత్వ చట్టం అది· అమలుపరిచే నాధుడు లేడు· అధికారులతో బాటు అనధికారులను కూడా వేసి యు·ఎల్·సి· గురించి వివరణలు యిచ్చి, అధికారాలు యివ్వండి· సమస్యలను ఎదుర్కొకుండా మేము పరిష్కారం చేస్తామని అనుకుంటే అది మీ వల్ల కాదు· ప్రజాస్వామ్య విధానాలకు ఒప్పుకోండి· అమలుపరచండి·

తిరిగి ఈ శాసనసభలో వచ్చే సంవత్సరం బడ్జెటు సమయం వరకూ వర్షించేటంత వరకూ గౌరవ ఆర్థిక శాఖామాత్యులకు మనవి చేస్తున్నాను· మీరు పెట్టే క్యాపిటల్ ఇన్‌వెస్టుమెంటు రూ· 3 వేల కోట్లు సరిపోదు· దీనిని ఎట్టి పరిస్థితులలో రెట్టింపు చేసి, ప్రాజెక్టుల నిర్వహణ కోసం ప్రాజెక్టు కమిటీలు వేస్తే, డబ్బు సంపాదించే ఏర్పాటు చేస్తే బ్రేక్‌త్రూ వస్తుంది· ఇదీ యుద్ధ ప్రాతిపదికపై చేయాలి· క్రమంగా వస్తుందంటే కాదు· 49 ఏళ్ల క్రమం మూశాం· రాడికల్‌గా పోవాలి· పట్టణ ఆస్తులు, వ్యవసాయ భూముల గురించి ఆలోచించి, ప్రభుత్వరంగ సంస్థల్ని బాగు చేయడానికి, మంచి అధికారులతో కూడిన, స్వతంత్ర అధికారపూర్వక సంఘాలను వేయండి· తప్పకుండా రెండు మూడేళ్లలో రాష్ట్రం నేను ఆశించిన విధంగా బయటపడుతుందని చెబుతున్నాను·

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొని వచ్చిన విషయము: రాష్ట్రంలో వచ్చిన తుఫాను వలన కలిగిన నష్టం గురించి·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ఉదయం అన్ని ప్రతిపక్షాలు, మేము కోరిన అంశం గత రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షం, కుంభవృష్టి అనండి, అతివృష్టి అనండి, చాలా ప్రాంతాలు ఆ వర్షం వల్ల నష్టానికి గురి అయినాయన్న విషయం తమ దృష్టికి తెస్తున్నాను· రాష్ట్రంలో కోస్టల్ బెల్టు ఎక్కువగా వుంది· కోస్టల్ బెల్టు ఎప్పుడూ కూడా సైక్లోన్‌షోన్ ఏరియా నే· దాదాపు ప్రతి సంవత్సరం ఈ డిప్రెషను రావడం, సైక్లోను రావడం, ప్రాణనష్టం, పంటల నష్టం, ఆస్తుల నష్టం జరుగుతోంది· కాని ఈ సంవత్సరం నార్త్ మాన్‌సూన్ బాగా వుంది· దీనికి సంబంధించి, మినిస్టరుగారు వర్షపాతం వివరాలు చెప్పారు· దురదృష్టం ఏమిటంటే, రాష్ట్రంలో వాగులు పొంగిపొర్లుతున్నాయి· అతివృష్టి ఎక్కువ అయింది· అందువల్ల గత రెండు రోజులుగా వచ్చే వార్తలు కూడా రకరకాలుగా వస్తున్నాయి· 19 మంది చనిపోయారని, మరొక పేపరులో 13 మంది అని, యింకో దాంట్లో 12 మంది అని ఈ విధంగా పేపర్లలో వస్తున్న వార్తలను మీ దృష్టికి తెస్తున్నాను· కానీ మీరిచ్చిన పత్రంలో టోటల్ చూస్తే 1·20 గుంటూరు జిల్లాలో 6 మంది, కర్నూలు జిల్లాలో 5 మంది చనిపోయారని మ· మాట్లాడుతున్నారు· నల్గొండ జిల్లాలో కూడా చనిపోయారనే విషయం పేపర్లో వచ్చింది· అందువలన పూర్తి వివరాలు మీరిచ్చిన పేపర్లో లేవనే విషయం మీదృష్టికి తెస్తున్నాను· మనుషులు చనిపోవడమే కాకుండా పంటలు కూడా తీవ్రంగా నష్టపోతున్నాము· ప్రకాశం గుంటూరు జిల్లాలలో మిర్చి, కాటన్ వేస్తే ఈ తుపాను వలన

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయము: రాష్ట్రంలో వచ్చిన తుఫాను వలన కలిగిన నష్టం గురించి.

నష్టం సంభవించిందనే విషయం మీదృష్టికి తెస్తున్నాను. వీటికి నష్టపరిహారంగా, చనిపోయిన కుటుంబాలకు గానీ, స్మెక్స్‌గ్రేషియాను పెంచవలసిన అవసరం ఉంది. ఆర్.టి.సి. బస్సుప్రమాదంలో చనిపోతే 50 వేలు ఇస్తున్నాము. అలాగే హెవీర్నెన్స్ వలన చనిపోతే 1 లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. వరదల వలన దెబ్బతిన్న కుంటుంబాలకు కూడా హౌసింగ్ బోర్డ్‌గ్రాం క్రింద ఇండ్లు కట్టించే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. హరిజనులపై జరిగిన అత్యాచారాల విషయంలో గానీ, నక్సల్స్‌ట్ల దాడివలన చనిపోయిన కుటుంబాలకు గానీ ఏవిధంగా వారి కుటుంబసభ్యులకు ఉద్యోగావకాశాలు ఇస్తున్నామో అదేవిధంగా వీలుంటే వీరికి కూడా సహాయం చేయాలని కోరుతున్నాను. ఇంకొక విషయం మనవి చేసేది ఏమిటంటే, కమర్షియల్ క్రాప్స్ దెబ్బతిన్నప్పుడు కూడా నష్టపరిహారంగా ఫెర్టిలైజర్స్ గానీ, సీడ్స్ గానీ ఫ్రీగా ఇవ్వాలని కోరుతున్నాను. ఇంకొక సూచన చేస్తున్నాను. ప్రతిసంవత్సరం భారీవర్షాల వలన కోస్తాప్రాంతాలు దెబ్బతింటున్నాయి. అందుకని కోస్టల్ బెల్ట్‌గా సముద్రతీరం నుండి 20 కిలోమీటర్ల వరకు పెట్టుకొని అక్కడ వుండే ఫిషర్‌మెన్, ఎస్.సిలు, ఇ.బి.సిలకు దీర్ఘప్రణాళిక ద్వారా గృహసౌకర్యం కలుగజేసినట్లయితే దీనికి శాశ్వత పరిష్కారం లభించినట్లవుతుందని మనవి చేస్తున్నాను. ఇంకా స్మెక్స్‌గ్రేషియా కూడా ఎక్కువ చేయవలసి ఉంది. కోస్తా ప్రాంతంలో ఎక్కువ స్కూలు బిల్డింగులు లేవు. వెంటనే కావలసినవాటి వీటిని నిర్మించినట్లయితే తుఫాను వచ్చినరోజున సురక్షిత ప్రాంతంగా ఇది ఉపయోగ పడుతుంది. ఇది దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు ఫ్రీ సరఫరా, చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, స్మెక్స్‌గ్రేషియా ఏరియాలకు గృహవసతి కలిగించాలని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- స్పీకర్ సర్, గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు సాధ్యమయినంత సమాచారం తెప్పించారు. ఇంకా వర్షం కంటిన్యూ అవుతోంది. పత్రికలు వెబుతున్నాయి, వాతావరణ శాఖ వెబుతోంది, 48 గంటలలో చాలా ప్రమాదం ఉందని అంటున్నారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలి కాబట్టి ఇంకా సమాచారం రావాలి. ఊకున్న సమాచారం ప్రకారం ఇంకా అదనంగా తెలంగాణా, రాయలసీమ, కోస్తాఆంధ్రలో విపరీతంగా వర్షాలు పడుతున్నాయి. కాబట్టి దీనిని రేపటికి పోస్ట్‌పోన్ చేసి కంటిన్యూ చేయండి. చాలా ఇబ్బందికరమయిన పరిస్థితి. ప్రభుత్వం దగ్గర వుండి సహాయ కార్యక్రమాలు మాడాలి కాబట్టి రేపు కంటిన్యూ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గౌరవనీయులైన కోదండరెడ్డి చెప్పినట్లు ఇంకా ఇన్ఫర్మేషన్ వస్తుంది. 15 నిముషాల ముందే కలక్టరు, మెదక్‌తో మాట్లాడినప్పుడు ఇంకో ముగ్గురు చనిపోయారని సమాచారం ఇచ్చారు. కాబట్టి ఈ డిస్కషన్ రేపటికి పోస్ట్‌పోన్ చేస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పటికి 12 మంది చనిపోయినట్లు సమాచారం వచ్చింది. కొన్ని వందల చెరువులు కూడా మునిగినట్లు తెలుస్తోంది. కొన్ని ఇండ్లు కూడా కూలినట్లు సమాచారం వచ్చింది. ఇంకా రెండు రోజుల భారీవర్షం అంటున్నారు. ఆ వివరాలు ఇంకా రాలేదు. కాబట్టి రేపటిలోగా ఆ వివరాలు సేకరించి సభముందు పెడితే ఉపయోగకరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ (తాడికొండ):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో 6 మంది చనిపోయినట్లు ప్రభుత్వానికి లెక్కలు ఇచ్చారు. 6 కాదు, నాలుగుమంది నా కాన్సిస్టుయెన్సీలోనే చనిపోయారు. చనిపోయిన తరువాత లెక్కలు చూసుకోకుండా, చనిపోకముందే తగు ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. కారణం ఏమిటంటే నేను సిన్న వస్తూ కలక్టరులో మాట్లాడాను. కలక్టరుగారికి సర్కిన సమాచారం రాలేదు. నేను గోరంట్లలో మనుషులు చనిపోయారని కలక్టరుగారి దృష్టికి తీసుకువెళ్లదాకా ఆ విషయం వారికి తెలియదు. ఈ మధ్య మాకు ఒక ఇరిగేషన్ కాలువ త్రవ్వారు. ప్రభుత్వం చాలా మంచి పనిచేశారని సంతోషపడ్డారు. అక్కడ ఆర్ అండ్ బి రోడ్డు ... కారణం వినకుండా మనుషులు చనిపోయిన తరువాత ... పోస్ట్‌పోన్ చేస్తే, అందరూ చనిపోయిన తరువాత మనం ఏమిచేస్తాము?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేయమని అందరూ అంటున్నారు.

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్:- రేపు అవకాశం ఇస్తాను అంటే కూర్చుంటాను. రేపు ఈ చర్చ నాతోనే ప్రారంభం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలాగే ఈ సభ తిరిగి రేపు ఉదయం 8.30 లకు సమావేశమయేందుకు గాను వాయిదా వేస్తున్నాను.

(శాసనసభ తిరిగి 29వ తేదీ ఉదయం 8.30లకు సమావేశమయేందుకు గాను మధ్యాన్నం 1.28 నిముషములకు వాయిదా పడినది)

పేజీ నెం.

7. 1996 – 97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ (మూడవరోజు) .. 565

8. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చిన విషయము:– రాష్ట్రంలో వచ్చిన తుఫానువలన కలిగిన నష్టం గురించి. .. 583

"blished under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public ' ns, Hyderabad."